WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, ఫిబ్రవరి 21, 2024 | సంపుటి - 20 | సంచిక 161 | వెల - 6 | పేజీలు - 12
Mahabubnagar, Rangareddy, Medak, Adilabad, Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal

## మేడారంలో సందడే సందడి



### నేటి నుంచి నాలుగురోజుల జాతర

**భారీగా తరలివస్తున్న భక్తులు**

**భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం**

ములుగు :

సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో.. వన దేవరుడు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును, ఆయన తనయుడు జంపన్నను మంగళ వారం మేడారం తీసుకెళ్లేం దుకు పూజారులు ఏర్పాట్లు చేశారు. గిరిజన సంప్రదా యాలు, శివసత్తుల పూనకాల మధ్య మహబూబా బాద్ జిల్లా గంగారం మండలం పూను గొండ్లలోని 2లో..

# ఖరీదు కట్టేదెవరు ?

## హాట్‌గా మారిన పెద్దపల్లి ఎంపీ సీట్







తండ్రి త్యాగం తప్పదా.. తరువాతి సంచికలో...

### కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ.. ఢిల్లీ స్థాయిలో చర్చలు.

### త(పె)ట్టుకోగలరా అంటూ ఆశావహులకు ప్రశ్నలు.

**ఆ పార్లమెంటు నియోజకవర్గం పేరు చెప్పగానే కాంగ్రెస్ పార్టీ గుర్తుకు వస్తుంది. ఆ లోకసభ నియోజకవర్గం ఏర్పడ్డ నాటి నుండి కూడా రెండు మూడు సార్లు మినహా హస్తం పార్టీయే విజయ బావుటా ఎగురవేసింది. పదేళ్ల క్రితం తెలంగాణ ఉద్యమ ఊపులో అది కాస్తా కారు పరమైంది. 'కాక'లు తీరిన యోధుని కుటుంబానికి ఆ సీటు అంకితం అన్న చందాన ఆ లోక్ సభ నియోజకవర్గం గుర్తింపు పొందింది. తెలంగాణలోని మూడు నియోజకవర్గాల్లో అత్యంత హాట్ గా మారిన పెద్దపల్లి నియోజకవర్గం నుండి లోకసభలో అడుగు పెట్టేది ఎవరు...? ఆ సీటుకు ఖరీదు కట్టేది ఎవరు..?**

దుస్స శివప్రసాద్, (ప్రత్యేక ప్రతినిధి), ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్) :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ముఖ్యమైన ఎంపీ సీట్లలో ఒకటిగా పేరుగాంచిన పెద్దపల్లి లోకసభ నియోజకవర్గం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. తెలంగాణలోని మూడు ఎస్సీ కాన్స్ టెన్సీలలో అత్యంత ప్రధానమైన నియోజకవర్గంగా పెద్దపెల్లి గుర్తింపు పొందింది. 1962 వ సంవత్సరంలో నియోజకవర్గంగా ఏర్పడ్డ పెద్దపల్లి ఎస్సీలకు కేటాయించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు ఒక్కసారి మాత్రమే తెలంగాణ ప్రజా సమితి అభ్యర్థి గెలిచారు. తర్వాత మూడు సార్లు తెలుగుదేశం అభ్యర్థులు గెలిచారు.

**కాకా కాంగ్రెస్ కంచుకోట.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కూడా పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం కాక వెంకటస్వామి కి పెట్టని కోటగా ఉండేది. పెద్దపల్లి పార్లమెంటు ఏర్పడిన తర్వాత 1962 నుండి 15 సార్లు పార్లమెంట్ ఎన్నికలు జరగగా నాలుగుసార్లు కాకా వెంకట్ స్వామి విగయం సాధించారు. ఒకసారి ఆయన తనయుడు వివేక్ వెంకటస్వామి గెలిచారు. 1989 నుండి 1996 వరకు మూడు పర్యాయాలు, 2004లో ఒక పర్యాయం వెంకటస్వామి గెలుపొందారు. 2009లో వెంకటస్వామి తనయుడు వివేక్ వెంకటస్వామి గెలుపొందారు. ఆ తర్వాత 2014లో వివేక్ వెంకటస్వామి పై టిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ విజయం సాధించారు. ప్రస్తుతం టిఆర్ఎస్ నుంచి గెలిచిన బొర్లకుంట వెంకటేష్ నేత ఎంపీగా కొనసాగుతున్నారు. కానీ ఆయన ఇటీవలే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దాంతో ప్రస్తుతం పెద్దపెల్లి ఎంపీ కాంగ్రెస్ ఖాతాలోనే ఉన్నది.

**ఈసారి ఎవరికి ...**

పెద్దపల్లి ఎంపీ సీట్ అనగానే దశాబ్దాల కాలం గా కాకా కుటుంబానికే అనే నానుడి ఉంది. ఈసారి కూడా ఆ కుటుంబ వారసుడు గడ్డం వంశీకృష్ణ కే ఆ సీటు అని నియోజక వర్గంలో ప్రచారం కూడా జరుగుతున్నది. 2లో..

## వారసత్వ రాజకీయాల్లో మగ్గిన కాశ్మీర్

**ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నవ్యపథం**

**అడ్డుగోడ తొలగడంతో పురోగామి దిశగా పయనం**

**దేశాభివృద్ధి అంటే..కాశ్మీర్ అభివృద్ధి కూడా**



**దశాబ్దాల తరబడి వంశపారంపర్య రాజకీయాల భారాన్ని జమ్మూకశ్మీర్ భరించాల్సి వచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. ఆ రాజకీయ నేతలు వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించేవారని, అయితే ..ఇప్పుడు అలాంటి పరిస్థితుల నుంచి విముక్తి లభిస్తున్నందుకు సంతోషంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. కొన్నేళ్లుగా జమ్ము కశ్మీర్‌ను ఎవరూ పట్టించుకోలేదని.. ఇవాళ ఇక్కడి నుంచి అభివృద్ధి పనుల్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.**

జమ్మూ, ఫిబ్రవరి20 (నినాదం న్యూస్):

మంగళవారం జమ్మూ నుంచి ఐఐటీ, ఐఐఎం, నవోదయ లాంటి విద్యాసంస్థలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. జమ్ముకశ్మీర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. త్వరలో వికసిత్ కశ్మీర్‌కల సాకారం అవుతుంది. మోదీ గ్యారెంటీ అంటే ఇలా ఉంటుంది అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే అభివృద్ధి చెందిన జమ్మూకశ్మీర్ కూడా అని తెలిపారు. గత పదేళ్లలో ఈ ప్రాంతంలో కొత్తగా 50 డిగ్రీ కళాశాలలు ఏర్పాటయ్యాయని వెల్లడించారు. అప్పట్లో పాఠశాలలకు నిప్పంటించేవారని, ఇప్పుడు అలంకరిస్తున్నారని అన్నారు. బాలీవుడ్ నటి యామీ గౌతమ్ నటించిన ఆర్టికల్ 370 గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. మంగళవారం జమ్మూ పర్యటనకు వెళ్లిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో సంభాషించారు. అలాగే మౌలానా ఆజాద్ స్టేడియంలో నిర్వహించిన సభలోనూ ప్రసంగించారు. ఆర్టికల్ 370పై ఈ వారంలో ఒక సినిమా విడుదల కానుందని విన్నాను. అది మంచి విషయం. ప్రజలు వాస్తవాలు తెలుసు కునేందుకు ఆ చిత్రం ఉపకరించనుంది. జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 ప్రధానమైన అవరోధంగా ఉండేది. 2లో..

## రాజ్యసభకు నడ్డా, సోనియాల ఎన్నిక

**పెద్దల సభలో అడుగు పెట్టనున్న సోనియా**

**పలు రాష్ట్రాల్లో అభ్యర్థుల ఏకగ్రీవ ఎన్నికలు**

న్యూఢిల్లీ ఫిబ్రవరి20 (నినాదం న్యూస్):

రాజ్యసభఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహ సోనియాగాంధీ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నడ్డా గుజరాత్ నుంచి రాజ్యసభకు మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2లో..

## తెలంగాణలో మూడు రాజ్యసభ సీట్లు ఏకగ్రీవం

**రేణుకాచౌదరి,అనిల్, వద్దిరాజుల ఎన్నిక**

హైదరాబాద్ (నినాదం న్యూస్) :

రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారం సాయంత్రం ముగియడంతో తెలంగాణ నుంచి పోటీలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో 3 స్థానాలకు కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఒకరు బరిలో నిలవగా.. ఎన్నిక ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర నామినేషన్లు దాఖలు చేశారు. 2లో..

## మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్

**సర్వసన్నద్ధంగా కేంద్ర ఎన్నికల సంఘం**




**సార్వత్రిక ఎన్నికల తేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రకటించారు. ఈ క్రమంలో త్వరలోనే నోటిఫికేషన్ వెలువడుతుందని ప్రచారం సాగుతోంది.**

న్యూఢిల్లీ :

గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కంపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు 2లో..

## బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం

**కృష్ణానది ఒడ్డున కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**ఉమ్మడి వరంగల్ మినహా అన్ని జిల్లాల్లో యాత్రలు**

**ఎవరితోనూ పొత్తు ఉండదని మరోమారు స్పష్టీకరణ**



**పార్లమెంటు ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎన్నికల రణభేరి మోగిస్తోంది. మరోవైపు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలో 14 శాతం ఓట్లు, 8 అసెంబ్లీ సీట్లు సాధించి జోష్ మీదున్న బీజేపీ కూడా ఎన్నికల సమర సన్నాహాలు చేస్తోంది.**

నారాయణపేట :

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేపట్టిన భాజపా విజయ సంకల్పయాత్రలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలోని అత్యధిక లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నారాయణపేట జిల్లా కృష్ణాలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ యాత్రను ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మక్తల్‌లో కృష్ణా నది వద్ద కృష్ణమ్మ విగ్రహానికి పూజలు చేసి బీజేపీ విజయ సంకల్ప 2లో..



నినాదం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం ఆంధ్రప్రదేశ్
21 ఫిబ్రవరి 2024
www.ninadam.co.in

# ఖరీదు కట్టేదెవరు ?

ఇదంతా ఒక ఎత్తైతే దశాబ్దాల కాలంగా పార్టీ ని అంటిపెట్టుకొని పార్టీకి సేవలు అందించి హస్తాన్ని ఈ ప్రాంతంలో నిలబెట్టిన కార్యకర్తలు, నాయకులు ఎందరో ఉన్నారు. ఢిల్లీ స్థాయిలో మాట్లాడగలిగే వారూ ఉన్నారు. కానీ వారికి పెద్దగా ప్రయారిటీ లభించడం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాయకుల వాదన మాత్రం మరోలా ఉంది. అనుభవజ్ఞులు కావాలి లేదా మాట్లాడే వారు కావాలి అనే వెర్షన్ తో పాటు, ఖర్చు తట్టుకోగలరా, ఖర్చు పెట్టుకోగలరా అనే ప్రశ్నలు వేస్తూ ఆశవహులను అయోమయానికి గురి చేస్తున్నారని సమాచారం. దేశస్థాయిలో నాయకులను, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలను సమయమనం చేయాలి కాబట్టి ఆ స్థాయి అవగాహన ఉండాలనేది వాస్తవమే. కానీ పార్టీకి ఏళ్ల తరబడి సేవలందించిన వారి పరిస్థితి ఏమిటనేది వారు అడుగుతున్న ప్రశ్న. గతంలో పరిస్థితులను పోలిస్తే మొన్నటి ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ ను ఎదిరించి, ఈసారి కార్యకర్తలంతా గట్టి ధైర్యమే చేసి జిల్లాల స్థాయిలో, నియోజకవర్గాల స్థాయిలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేశారు. ఎవరు ఒప్పుకున్నా ఒప్పు కుపోయినా ఇది కచ్చితంగా చెప్పుకోవలసిన నిజం. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నాయకులు చెమటోడ్చారు. ఒకరకంగా టిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యాలను ఎదిరించి, కష్టాలను ఎదిరించి కాంగ్రెస్ కు అధికారం వచ్చేలా కృషి చేశారు. అలాంటి వాళ్ళలో అర్హులైన వారిని పార్లమెంట్ కు తీసుకురావాల్సిన అవసరం ఉంది. కానీ ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా... పార్టీ ఆర్థిక అవసరాలు దృష్ట్యా... 'ఖరీదు పెట్టే వారెవరు.. ఖర్చు పెట్టే వారెవరు..' అని మాత్రమే కాంగ్రెస్ పెద్దలు ఆలోచిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

# రాజ్యసభకు నడ్డా, సోనియాల ఎన్నిక

ఆయనతో పాటు గుజరాత్ రాష్ట్రం నుంచి బీజేపీ అభ్యర్థులుగా రాజ్యసభ రేసులో ఉన్న గోవింద్ ధోలకియా, డాక్టర్ జస్వంత్‌సిన్హ్ సలామ్‌సిన్హ్ పార్మార్, మయాంక్ నాయక్ సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నడ్డాతో సహా గెలుచిన నలుగురు బీజేపీ అభ్యర్థులల్లో ధోలకియా అత్యంత సంపన్నుడు. వజ్రాల వ్యాపారి అయిన ధోలకియా తన ఆస్తి విలువ రూ.279 కోట్లుగా డిక్లేర్ చేశారు. జేపీ నడ్డా రూ.9.36 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారు. ఈ అభ్యర్థులు ఎవరిపైనా ఎఫ్ఐఆర్‌లు కానీ, క్రిమినల్ విచారణలకు కానీ లేవని అఫిడవిట్‌లో డిక్లేర్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు మంగళవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోనియా గాంధీతో పాటు భారతీయ జనతా పార్టీ నేతలు చున్నీలాల్ గారసియా, మదన్ రాథోడ్‌లు రాజస్థాన్ నుంచి ఎగువ సభకు ఎన్నికైనట్టు అసెంబ్లీ సెక్రటరీ మహావీర్ ప్రసాద్ శర్మ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు మంగళవారంతో ముగిసింది. పోటీలో ఇతర అభ్యర్థులు ఎవరూ లేకపోవడంతో ఈ ముగ్గురు నేతలు పోటీలేకుండానే ఏకగ్రీవంగా పెద్దలసభకు ఎన్నికయ్యారు. షెడ్యూల్ ప్రకారం 56 రాజ్యసభ స్థానాలకు ఈనెల 27న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల పక్రియ ఫిబ్రవరి 8న నోటిఫికేషన్ విడుదలతో ప్రారంభమైంది. 27వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ ఓటింగ్ జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల్లో 50 మంది సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనుండగా, ఆరుగురి పదవీకాలం ఏప్రిల్ 3న ముగుస్తుంది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికల బరిలో ఉన్న కేంద్ర మంత్రి ఎల్.మురుగున్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భారతీయ జనతా పార్టీ నుంచి నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి ఒక అభ్యర్థి పోటీకి దిగారు. రాష్ట్రం నుంచి మొత్తం ఐదు రాజ్యసభ స్థానాలకు ఐదుగురే పోటీ చేయడంతో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మధ్యప్రదేశ్ విజేతల్లో కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ (బీజేపీ), -మధ్యప్రదేశ్ బీజేపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మాయా నరోలియా (బీజేపీ), వాల్మీకి థామ్ ఆశ్రమం అధిపతి ఉమేష్ నాథ్ మహరాజ్ (బీజేపీ), కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు బన్సీలాల్ గుర్జర్ (బీజేపీ), -మధ్యప్రదేశ్ కాంగ్రెస్ విభాగం కోశాధికారి అశోక్ సింగ్ (కాంగ్రెస్) ఉన్నారు.

# తెలంగాణలో మూడు రాజ్యసభ సీట్లు ఏకగ్రీవం

అలాగే శ్రమజీవి పార్టీ తరఫున జాజుల భాస్కర్, భోజరాజు కోయల్కర్, స్వతంత్ర అభ్యర్థిగా కిరణ్ రాథోడ్ లు నామినేషన్లు వేశారు. అయితే, రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేయాలనుకునే ఒక్కో అభ్యర్థికి కనీసం 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేయాల్సి ఉంటుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు మినహా మిగిలిన ముగ్గురికీ మద్దతుగా ఎమ్మెల్యేలెవరూ సంతకాలు చేయలేదు. ఈ క్రమంలో ఆ ముగ్గురి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించనున్నారు. రేణుకాచౌదరి రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా పేరు పొందారు. 1984లో టీడీపీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. 1986లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో బంజారాహిల్స్ నుంచి కార్పొరేటర్ గా గెలిచారు. 1986 నుంచి 98 వరకూ రెండుసార్లు రాజ్యసభ సభ్యురాలి గా పని చేశారు. 1999, 2004లో ఖమ్మం లోక్ సభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. హెచ్ డీ దేవెగౌడ ప్రభుత్వంలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2004లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా, 2006 నుంచి కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నుంచి పోటీచేసి నామా నాగేశ్వరరావు చేతిలో ఓటమి పాలయ్యారు. సికింద్రాబాద్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2023లోనూ అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు యత్నించారు. అయితే, పార్టీలో వన్ ఫ్యామిలీ.. వన్ టికెట్ ఫార్ములా అమలుతో ఆ సీటును తండ్రి కోసం త్యాగం చేశారు. యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పని చేసి మంచి గుర్తింపు పొందడంతో రాజ్యసభ ఛాన్స్ దక్కింది. గతంలో బండ ప్రకాష్ రాజీనామా వల్ల ఖాళీ అయిన రాజ్యసభ సీటును వద్దిరాజుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చారు. 2022, మే 24న ఈ పదవికి ఎన్నికైన వద్దిరాజు కేవలం రెండేళ్లే ఎంపీగా కొనసాగడంతో ఆయనకు మరోసారి గులాబీ బాస్ అవకాశం కల్పించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ ఈస్ట్ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం బీఆర్ఎస్ లో చేరారు. మొత్తంగా ఇద్దరు కాంగ్రెస్, ఒక బీఆర్ఎస్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించనున్నారు.

# పరువు నష్టం కేసులో రాహుల్‌కు ఊరట

## అమిత్‌షా వ్యాఖ్యల కేసులో బెయిల్

## సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత

లక్నో : కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆరేళ్ల క్రితం నాటి ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ జిల్లా కోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేసింది. భారత్ జోడో న్యాయ యాత్రలో భాగంగా యూపీలోనే ఉన్న రాహుల్ కేసు విచారణ నిమిత్తం మంగళవారం కోర్టు ఎదుట హాజరయ్యారు. 2018 మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాహుల్.. కేంద్రమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. నాడు బెంగళూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయాల్లో స్వచ్ఛంగా, నిజాయతీగా ఉంటామని చెప్పే భాజపా. ఓ హత్య కేసులో నిందితుడిని పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకుందని ఆరోపించారు. ఆ సమయంలో అమిత్ షా.. భాజపా జాతీయాధ్యక్షుడిగా ఉన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ క్రమంలోనే యూపీకి చెందిన భాజపా నేత విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టులో రాహుల్‌పై ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టులో ఫిర్యాదు చేశారు. దీనిపై గతంలో పలుమార్లు న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేయగా రాహుల్ స్పందించలేదు. తాజాగా విచారణకు హాజరవ్వగా.. కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కర్ణాటక ఎన్నికల సందర్భంగా బెంగళూరులో హోంమంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో విజయ్ మిశ్రా అనే వ్యక్తి సుల్తాన్‌పూర్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో సుల్తాన్ పూర్ లోని జిల్లా సివిల్ కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. మంగళవారం ఈకేసు విచారణకు రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం భారత్ జోడ్ న్యాయ్ యాత్రలో పాల్గొనేందుకు అమేథికి వెళ్లారు రాహుల్ గాంధీ. భారత్ జోడో న్యాయ్ యాత్ర మంగళవారంలో 38 వా రోజుకు చేరుకుంది. అమేధీ జిల్లాలో పురంత్ గంజ్ లతిరిగి ప్రారంభం అవుతుంది. ఈ యాత్ర రాయ్ మంగళవారం రాయ్ బరేలీ, లక్నో మీదుగా సాగనుంది. ఫిబ్రవరి 24 ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఉత్తరప్రదేశ్ లోని మొరదాబాద్ నుంచి ఈ యాత్రలో చేరనున్నారు. 2024 ఏప్రిల్ మే లో లోక్ సభ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపట్టింది. ఉత్తరప్రదేశ్ లోని అమేథీ ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోట. 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ దాదాపు 55 వేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ కంచుకోట అమేథీని తిరిగి వశం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. అంతేకాదు భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా పార్టీలో వచ్చే లోక్ సభ ఎన్నికల వరకు బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది.

# వారసత్వ రాజకీయాల్లో మగ్గిన కాశ్మీర్

దానిని భాజపా తొలగించడంతో ఇప్పుడు ఈ ప్రాంతం సమతుల్యత దిశగా కదులుతోంది. దాని రద్దు తర్వాతే ఇక్కడి ప్రజలు రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక న్యాయాన్ని పొందుతున్నారని మోదీ అన్నారు. అలాగే వారసత్వ రాజకీయాలపైనా విమర్శలు చేశారు. ఈ క్రమంలో జమ్మూ కశ్మీర్‌లో ఈరోజు 32 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కుటుంబ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్ అనేక దశాబ్దాలుగా రాజవంశ రాజకీయాల బాధితురాలిగా ఉందన్నారు. వంశపారంపర్య రాజకీయాలు చేస్తున్న వారు తమ ప్రయోజనాల కోసం మాత్రమే చూసుకున్నారు తప్ప మీ ప్రయోజనాలను పట్టించుకోలేదని పేర్కొన్నారు. వంశపారంపర్య రాజకీయాల వల్ల ఎక్కువగా నష్టపోయింది యువతేనని వెల్లడించారు. తమ కుటుంబం గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తులు మీ కుటుంబం గురించి చింతించరని చెప్పారు. ఆర్టికల్ 370ని ప్రధాని మోదీ గోడతో పోల్చారు. ఆ గోడను బీజేపీ ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ సమతుల్య అభివృద్ధి దిశగా కొనసాగుతోందన్నారు. ఈరోజు వందలాది మంది యువతకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశామని మోదీ గుర్తు చేశారు. ఈ క్రమంలోనే జమ్మూకశ్మీర్ ఈ వంశపారంపర్య రాజకీయాల నుంచి విముక్తి లభిస్తుందన్న సంతృప్తి ఉందన్నారు. జమ్మూకశ్మీర్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మంగళవారం భారీ కానుకలు అందించారు. సంగల్దాన్ స్టేషన్- బారాముల్లా స్టేషన్ మధ్య మొదటి ఎలక్ట్రిక్ రైలును ప్రధాని ప్రారంభించారు. బారాముల్లా-శ్రీనగర్-బనిహాల్-సంగల్దాన్ సెక్షన్ (185.66 కి.మీ) మధ్య కొత్త రైలు మార్గంతో సహా జమ్మూ, కాశ్మీర్‌లో వివిధ రైల్వే ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. ఎంఏ స్టేడియంలో పదేళ్ల క్రితం డిసెంబర్ 2013లో జమ్మూలోని ఇదే స్థలంలో లాల్కర్ ర్యాలీని ఉద్దేశించి ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. జమ్మూలో కూడా ఐఐటీ, ఐఐఎం వంటి విద్యాసంస్థలు ఎందుకు నిర్మించలేరని అప్పుడు ప్రశ్నించామని...ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చామని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్మించామని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్రానికి చెందిన రెండు ఎయిమ్స్, ఐఐటి, ఐఐఎంలు వచ్చాయి. జమ్మూ కాశ్మీర్‌లో సామాజిక న్యాయం కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గుజ్జర్లు, పహారీలు, ఎస్టీలు, ఎస్సీలు, కాశ్మీరీ పండిట్లు, పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులు రాష్ట్రంలో తమ హక్కులను పొందారని గుర్తు చేశారు. ఆర్టికల్ 370' సినిమా విషయానికొస్తే.. ఆదిత్య సుహాస్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆర్టికల్ 370 నేపథ్యంలో కశ్మీర్‌లో జరిగిన పరిస్థితుల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఇందులో ఓ పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్‌గా యాక్షన్ అవతారంలో కనిపిస్తూ ఆకట్టుకోనుంది యామి. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియమణి కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈనెల 23న ఈ చిత్రం విడుదల కానుంది.

# బిజెపి విజయ సంకల్పయాత్ర ప్రారంభం



యాత్రను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు డీకే అరుణ, ఏపీ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి సమ్మక్క, సారక్క గిరిజన యూనివర్సిటీకి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. పదేళ్ళలో కేంద్రం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను యాత్రల్లో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు. కాంగ్రెస్ చేయబోయేది ఏమీ లేదు. బీజేపీపై ప్రజలకు విశ్వాసం ఉంది. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి మెజార్టీ ఎంపీ సీట్లు గెలుస్తాం. కంటి వైద్యం కోసమో కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవడం కోసమో కేసీఆర్ ఢిల్లీ వెళ్తున్నట్లు ఉంది. బీఆర్ఎస్‌తో మాకు పొత్తు ప్రసక్తే లేదు' అని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఒక్క వరంగల్ తప్ప రాష్ట్రంలోని 17 ఎంపీ నియోజకవర్గాల్లో బీజేపీ విజయసంకల్ప యాత్రలు క్లస్టర్ల వారిగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆయన శంఖారావం పూరించారు. ఆ పార్టీ రాష్ట్రాన్ని ఐదు క్లస్టర్లుగా విభజించి యాత్రలను కొనసాగించనుంది. 17 పార్లమెంటు నియోజకవర్గాలు, 114 అసెంబ్లీ సెగ్మెంట్లలో 5,500 కి.మీ మేర యాత్రలు నిర్వహించనున్నారు. 106 సమావేశాలు, 102 రోడ్ షోలు ఇతర కార్యక్రమాలు ఉంటాయి. మార్చి 2న ఇవి ముగియనున్నాయి. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు కాంగ్రెస్ కుంభకోణాలు, భారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామని భాజపా నేతలు తెలిపారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. మోడీ నినాదాలు కూడా మిన్నంటాయి. ఇదిలావుంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు ఉండదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. ఈ కీలక సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తాయంటూ కొద్ది రోజులుగా ఓ ప్రచారం జోరుగా జరుగుతోంది. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఈ పొత్తు ప్రచారానికి ఎంత గట్టిగా బ్రేకులు వేయాలని చూస్తున్నా అది ఆగడం లేదు. రెండు పార్టీలు ఈ వార్తలను కొట్టి పారేస్తున్నప్పటికీ అది ఇప్పటికే జనంలోకి బలంగా వెళ్లిపోయింది. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న ప్రచారం, నినాదం ఆ రెండు పార్టీలను బాగా దెబ్బ తీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు ప్రచారం వెళ్లిపోవడంతో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో డ్యామేజ్ మరింత ఎక్కువగా ఉంటుందని బీఆర్ఎస్, బీజేపీ భయపడుతున్నాయి. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. ఈ పొత్తుల ప్రచారానికి ఎలాగైనా ఫుల్‌స్టాప్ పెట్టాలని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తు వార్తలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇదంతా కుట్రపూరిత ప్రచారం అంటూ ఆయన ఆరోపించారు.

# నేడు యధావిధిగా రైతుల నిరసనలు

## శాంతియుత నిరసనకు మాత్రమే దిగుతామని వెల్లడి

న్యూఢిల్లీ : తమ డిమాండ్లను పరిష్కరించలేదనే కారణంతో ఢిల్లీ సరిహద్దులో రైతుల పోరాటాలు ఉధృతం అయ్యే అవకాశం ఉంది. మూడు రకాల పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తిని పాత ఎంఎస్‌పీకి కొనుగోలు చేయాలన్న ప్రభుత్వం ఐదేళ్ల ప్రతిపాదనను తిరస్కరించిన రైతులు బుధవారం తమ నిరసనలను పునఃప్రారంభించనున్నారు. ఈ తరుణంలో పోలీసులు మోహరించిన టియర్ గ్యాస్ షెల్స్‌ను ఎదుర్కొనేందుకు ఇనుప కవచాలు, జనపనార బస్తాలతో శంభు సరిహద్దులో – పంజాబ్, హరియాణా రైతులు మోహరించారు. పోలీసులు తమ పోరాటానికి అడ్డుతగులుతారని భావించిన రైతులు ఈ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దేశ రాజధానిలో జర్నలిస్టులకు అధికారులు ఐడీ కార్డులు జారీ చేశారు. శాంతియుతంగా ఢిల్లీ వైపు పాదయాత్ర కొనసాగిస్తామని రైతులు చెబుతున్నారు. మాపై బల ప్రయోగం చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. మేము శాంతియుతంగా నిరసన తెలియజేయాలను కుంటున్నాం' అని రైతులు చెప్పారు. ప్రభుత్వం రెండు లేదా మూడు పంటలకు మాత్రమే కనీస మద్దతు ధరను వర్తింపజేయడం, మిగతా పంటలు పండిస్తున్న రైతులను పట్టించుకోక పోవడం సరైనది కాదు అని రైతు సంఘాల నేత సర్వన్ సింగ్ పందేర్ అన్నారు. 200 సంఘాల మద్దతుతో రైతులు ఫిబ్రవరి 13న ఢిల్లీలో పాదయాత్ర ప్రారంభించారు. శంభు సరిహద్దు వద్ద గుమిగూడిన నిరసనకారులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. మార్కెట్‌లోని అస్థిరతల నుంచి రైతులను రక్షించేందుకు ఉద్దేశించిన ఎంఎస్‌పీపై చట్టం చేయాలనే ప్రధాన డిమాండ్‌తో రైతులు నిరసనలు తెలుపుతున్నారు. రుణమాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, గతంలో జరిగిన నిరసనలో తమపై పెట్టిన పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని, ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో మృతి చెందిన రైతులకు న్యాయం చేయాలని కర్షకులు కోరుతున్నారు.

# మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్

నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత ఈసీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటితో పాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఇందుకోసం మార్చి 8-9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఈ బృందం సమావేశం కానున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, బలగాలపై అందులో చర్చించనున్నారు. ఆ తర్వాత మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించనుంది. లోక్‌సభతో పాటే స్థానిక అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మార్చి రెండోవారంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# ఇక రెండు సార్లు బోర్డు పరీక్షలు

**2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు**

**టెన్త్, ఇంటర్ పరీక్షలపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

న్యూఢిల్లీ : పదో తరగతి, ఇంటర్ బోర్డు పరీక్షలకు విద్యార్థులు రెండుసార్లు హాజరయ్యేందుకు అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో పీఎం శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బోర్డు పరీక్షలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2020లో తీసుకొచ్చిన కొత్త జాతీయ విద్యా విధానంలో విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడం ఒకటని, ఈ క్రమంలో విద్యార్థులు రెండుసార్లు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరం నుంచి రెండుసార్లు 10, ఇంటర్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. గత ఏడాది ఆగస్టులో విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన కొత్త కరికులం ఫ్రేమ్‌వర్క్ ప్రకారం.. విద్యార్థులు మంచి పనితీరు కనబరిచేందుకు తగినంత సమయం ఇవ్వడానికి బోర్డు పరీక్షలు సంవత్సరానికి కనీసం రెండుసార్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా ఉంచడం, నాణ్యమైన విద్యతో వారిని సంపన్నం చేయడం, విద్యార్థులను సంస్కృతితో అనుసంధానం చేయడం, భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడం జాతీయ విద్యా విధానం ఉద్దేశమన్నారు. ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా విద్యార్థులు తమ మాతృభాషలో చదుకునేందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించిన కేంద్రం రాబోయే మూడేళ్లలో అన్ని తరగతుల పాఠ్య పుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. ఈ మేరకు ట్రాన్స్‌లేషన్ చేయాలని ఎన్‌సీఈఆర్‌టీ, యూజీసీ, ఏఐసీటీఈ, ఇగ్నో, జాతీయ సార్వత్రిక విద్యా పీఠం (ఔఎక్షా)తోపాటు కేంద్రీయ విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీలు, సెంట్రల్ వర్సిటీలను విద్యాశాఖ ఆదేశించింది. మధ్యప్రదేశ్‌లో ఎంబీబీఎస్ కోర్సు హిందీ మాధ్యమంలో ఇప్పటికే ప్రారంభమైంది. పీఎంశ్రీ పథకంపై కేంద్రమంత్రి మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లోని 211 పాఠశాలలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అప్‌గ్రేడ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కోదానికి రూ.2కోట్లు వెచ్చించనున్నట్లు పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇస్తుందని, నాలుగేళ్లలో జరిగే ఈ ఈవెంట్‌లో దేశానికి 10శాతం పతకాలు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రావాలని ఆకాంక్షించారు. ఇందుకోసం రాష్ట్రంలోని క్రీడాకారులు ఈ ఏడాది నుంచే సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# మేడారంలో సందడే సందడి

దేవాలయం నుంచి పగిడిద్దరాజును, ములుగు జిల్లా కన్నెపల్లి నుంచి జంపన్నను మేడారం తీసుకెళ్లనున్నారు. బుధవారం నాడు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దె పైకి తీసుకురానున్న నేపథ్యంలో... అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లకు తులాభరంతో బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా వడిబియ్యం, చీర, సారెతో పూజలు చేశారు. భక్తులు పూనకాలతో పరవశిస్తు అమ్మవార్ల దీవెనల కోసం గద్దెల వద్దకు చేరుకుంటున్నారు మేడారం జనసందోహంతో ఆధ్యాత్మిక భక్తి భావనతోపులకించి పోతోంది. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం పూనుగొండ్లలో పగిడిద్దరాజు గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పగిడిద్దరాజు మేడారం బయలుదేరారు. పగిడిద్దరాజును తీసుకుని కోయ పూజారులు అటవీ మార్గంలో కాలినడకన మేడారంకు బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రికి పగిడిద్దరాజు మేడారంకు రానున్నారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క - సారలమ్మ మేడారం జాతర ఈనెల 21 నుంచి నాలుగు రోజుల పాటు ఘనంగా జరుగనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకోసారి జరుగుతుంది. జాతరకు ఒకరోజు ముందే పగిడిద్దరాజును మేడారంకు తీసుకువస్తారు. అనంతరం సారలమ్మ, గోవిందరాజును గ్దదెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 22న సమ్మక్క దేవతను గద్దెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 23న భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఫిబ్రవరి 24న దేవతల వనప్రవేశం ఉండగా... ఫిబ్రవరి 28వ జాతర పూజలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. మంగళవారం ఉదయం పూనుగొండ్ల సమీపంలోని దేవుడి గుట్ట నుంచి పగిడిద్దరాజును తీసుకొచ్చి దేవాలయంలో ప్రతిష్ఠిస్తారు. శాంతి పూజా కార్యక్రమాల అనంతరం పెన్క వంశీయులు పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా సిద్ధం చేసారు. ఆ పడగ రూపాన్ని గ్రామంలో ఊరేగించిన అనంతరం పూనుగొండ్ల అడవుల నుంచి మేడారానికి కాలినడకన తీసుకెళ్లే కార్యక్రమం మొదలు పెట్టారు. పూజారి జగ్గారావుతోపాటు మరో పదిమంది పూజారులు, పలువురు భక్తులు పగడిద్దరాజు వెంట బయలు దేరుతారు. మధ్యలో గోవిందరావుపేట మండలం కర్లపల్లి లక్ష్మీపురం లోని పెన్క వంశీయుల వద్ద మంగళవారం రాత్రి విడిది కల్పిస్తారు. బుధవారం ఉదయాన్నే బయలుదేరి రాత్రి సారలమ్మ చేరుకునే సమయానికి పగిడిద్దరాజును మేడారం గద్దెకు చేరుస్తామని ప్రధాన పూజారులు చెప్పారు. సమ్మక్క తనయుడు, సారలమ్మ సోదరుడైన జంపన్నను కన్నెపల్లి నుంచి పోలెబోయిన వంశస్థులు మేడారం తీసుకు రానున్నారు. పూజారి పోలెబోయిన సత్యం ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మంగళవారం సాయంత్రం 5 గంటలకు కన్నెపల్లి నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు మేడారానికి చేరుకుంటారు. ఆ వెంటనే లక్షల మంది భక్తుల మధ్య జంపన్నను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. మహాజాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలనుంచి లక్షలాదిగా వచ్చే భక్తులతో మేడారం కుంభమేలాను తలపిస్తుంది. నాలుగు రోజులపాటు గిరిజన సంప్రదాయాల ప్రకారం దీనిని నిర్వహిస్తారు. ఈనెల 21న కన్నెపల్లి నుంచి సారలమ్మను, ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజులను పూజారులు తీసుకొచ్చి గ్దదెలపై ప్రతిష్ఠిస్తారు. దీంతో తొలిరోజు ఘట్టం పూర్తవుతుంది. 22న కీలక ఘట్టమైన సమ్మక్కను చిలుకలగుట్ట మీద నుంచి తీసుకొచ్చి గ్దదెపై ప్రతిష్ఠిస్తారు. కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క ఆగమనాన్ని చూసి భక్తులు పులకించిపోతారు. పోలీసులు, జిల్లా అధికారుల సమక్షంలో గాల్లోకి కాల్పులు జరిపి ఘన స్వాగతం పలుకుతారు. 23న సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గ్దదెలపై కొలువై భక్తులకు దర్శనమిస్తారు. 24న దేవతల వనప్రవేశం ఉంటుంది.

# హుజురాబాద్ నియోజకవర్గంపై సిపి స్పెషల్ ఫోకస్



- రెచ్చిపోతున్న రియల్ మాఫియా
- అక్రమ వెంచర్లు భూ కబ్జాలతో కోట్లకు పడగలెత్తుతున్న వ్యాపారులు
- ఇదెక్కడి న్యాయం అని అడిగితే అమాయకులపై దాడులు
- పచ్చని పంట పొలాలను ప్లాట్లగా మారుస్తున్న వైనం
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి
- రియల్ మాఫియాకు సహకరిస్తున్న అధికారులు ఎవరు.?
- అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లో రియల్ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుస్తుంది. నియోజకవర్గంలో జరుగుతున్న రియల్ మాఫియా గురించి కరీంనగర్ సీపీ ఒక ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. ప్రతి సోమవారం కరీంనగర్ కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున ఫిర్యాదులు జమ్మికుంట మున్సిపల్ ఏరియా నుండి వస్తున్న నేపథ్యంలో అసలు ఇక్కడ ఏం జరుగుతుంది అనే విషయంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో ఉన్న భూములకు ఉన్నఫలంగా రెక్కలు రావడంతో రెచ్చిపోయిన రియల్ మాఫియా అంతా తామై ఒకవైపు ప్రభుత్వ భూములను మరొకవైపు వ్యవసాయ భూములను తీసుకొని వెంచర్లుగా ఏర్పాటు చేసి ప్లాట్ల రూపంలో అమాయక ప్రజలకు అంటగడుతూ కోట్ల రూపాయలకు పరిగెత్తుతున్నారు. అధికారుల అండదండలు నాయకుల ఆశీస్సులతో ఈ ప్రాంతంలోని కొంతమంది అప్పటి రాజకీయ నేతలు తమ పలుకుబడితో అధికారులను లోపరుచుకొని ఇష్టారాజ్యంగా కబ్జాలు చేసి కోట్లకు పడగలెత్తిన నేతలు ఉన్నారు. వీరి అండదండలతో వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే కొంతమంది సిబ్బంది ఇదే అదునుగా కనబడిన ప్రతి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తమ బినామీల పేరిట రిజిస్ట్రేషన్ చేసుకుని అమ్ముకున్న సందర్భాలు ఉన్నవి. ఒక సామాన్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి 60 గజాల స్థలం కావాలంటే సవా లక్ష కుర్రీలు పెట్టే అధికారులు గుంటలకు గుంటలు డబ్బులకు అమ్ముడుపోయి భూకబ్జాకోరులకు సహకరించి అంటగట్టిన అధికారులు ఉన్నారు.

ఇదేమిటి అని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసిన సందర్భాలు ఉన్నవి. కరీంనగర్ జిల్లాలో భూ మాఫియాపై కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఫిర్యాదు చేసిన బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టడంతో జమ్మికుంట మున్సిపాలిటీ నుండి కూడా చాలామంది సిపికి తమ సమస్యలను చెప్పుకుంటూ దరఖాస్తు చేసుకుంటు న్నారు. మున్సిపల్ పరిధిలో భూ కబ్జాలకు పాల్పడిన ఒక ప్రజా ప్రతినిధి ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి పైన కూడా పట్టణానికి చెందిన కొంతమంది సిపికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. త్వరలోనే వారి బండారం బయటకు వస్తుందని దీనితో మరికొంతమంది బాధితులు కరీంనగర్ సిపి కార్యాలయానికి తరలి వెళ్తున్నారు. అక్రమంగా భూకబ్జాలకు పాల్పడి తెల్ల బట్టలు వేసుకుని తిరుగుతున్న రియల్ మాఫియాను పోలీసులు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**(పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఈస్ట్), ముంబయి-400051, మహారాష్ట్ర.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఘ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం.165, పూనమల్లి హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095, తమిళనాడు

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") లోని నిబంధనల క్రింద.

ఎస్ఎంఎఫ్జి ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇంతకుముందు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకపై ఎస్ఎంహెచ్ఎఫ్సిగా పిలువబడుతుంది) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు అందువలన నోటీసును రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని సారాంశం దిగువ తెలుపబడినది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత పేరు | దరఖాస్తుదారు చిరునామా | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | సెక్యూర్డ్ ఆస్తులు |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నం. 606107210418824 1. భీమిరెడ్డి శ్రావణ భాస్కర్ రెడ్డి (దరఖాస్తుదారు), తండ్రి: గోపి రెడ్డి 2. భీమిరెడ్డి అశ్విని (సహ-దరఖాస్తుదారు), తండ్రి: రఘు రాముడు గాజుల 3. స్కై మీడియా | 8-3-998/10/3, ఫ్లాట్ నెం. 202, కోజి హోమ్ అపార్ట్మెంట్స్, ఎస్బిహెచ్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ, ఖైరతాబాద్, శ్రీనగర్ కాలనీ, ఉష ఎన్క్లేవ్ దగ్గర, హైదరాబాద్-500073, తెలంగాణ. | తేది: 07.02.2024 తేది: **07.02.2024** నాటికి రూ. **29,00,045/-** ఎన్పిఏ తేది: 05.02.2024 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మం॥, మణికొండ జాగీర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 33/ఎలో 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 20/భాగములో గల 800 చ॥మీ॥ల ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ మరియు 1వ అంతస్తుతో నిర్మించబడిన ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 20లోని భాగము, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: పొరుగువారి భూమి, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు. |
| 2 | రుణ ఖాతా నం. 606107210549613 1. సక్కర శ్రీనివాస్ సాగర్, తండ్రి: భీమయ్య సాగర్, 2. సక్కర కృష్ణ వేణి, భర్త: తండ్రి: చీర్ల వెంకటయ్య 3. శ్రీనివాస్ టెంట్ హౌస్ | ఇ.నెం. 13-6-421/ఎ/62/ఎ, కనకదుర్గ కాలనీ, కార్వాన్, ఆసీఫ్నగర్, గ్రాండ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర, హైదరాబాద్-500067, తెలంగాణ. | తేది: 06.02.2024 తేది: **05.02.2024** నాటికి రూ. **31,79,854/-** ఎన్పిఏ తేది: 05.02.2024 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట్ మం॥, పీరన్చెరువు గ్రా॥ పంచాయతీ క్రింద, బైరాగిగూడ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 2/అ1, 2/అ2, 2/అ3, 2/అ4, 2/అ5, 2/ఇ2, 3/అ, 2/ఇ1 మరియు 3/అలో 142 చ॥గ॥లు లేదా 118.71 చ॥మీ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 48 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 49/భాగము, పడమర: ప్లాట్ నెం. 47, **ఉత్తరం:** 30'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** బైరాగిగూడ గ్రామము రోడ్డు. |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) తమ యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **SMHFC** కంపెనీ వద్ద తనఖా పెట్టి రుణము పొందియున్నారని గమనించగలరు. రుణగ్రహీత(లు) నిర్ణీత సమయములో బకాయి మొత్తం తిరిగి చెల్లించడములో విఫలమైనచో **SMHFC** తమకు రావలసిన రుణ బకాయి మొత్తమును వసూలు చేసుకొనటానికి చట్టములోని సెక్షన్ 13(4) క్రింద గల అధికారాలను ఉపయోగించుకొని తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ స్థిరాస్తులను స్వాధీనము చేసుకొనడానికే పరిమితం కాకుండా అట్టి ఆస్తులను అమ్మడం ద్వారా బదిలీ చేయడానికి లేదా చట్టములోని ఏ ఇతర మార్గాన్నైన అనుసరించడానికి అధికారం కలిగి ఉంటుంది. అంతేకాకుండా సదరు ఆస్తి అమ్మడానికి లేదా బదిలీకి ముందే సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/లేదా సీలు చేయుటకు **SMHFC** అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ **SMHFC** వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు **SMHFCకు** హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద **SMHFCకి** లభించు అన్ని ఇతర రెమిడీలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద **SMHFCవారి** ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.

సం/-
ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ, — అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
**తేది: 07.02.2024/06.02.2024** — (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

- మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- గుడెపల్లిలో రైతులకు అసైన్డ్ పట్టాలు పంపిణీ





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** రేగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు రేపాకపల్లిలో రూ 20 లక్షలు, రేపాకలో రూ 30 లక్షలు, నాగూర్లపల్లిలో రూ. 10 లక్షల,రాయపల్లిలో రూ10 లక్షలు, రంగయ్యపల్లిలో రూ 20లక్షల, లింగాలలో రూ.40 లక్షల, కొడవటంచలో రూ 20 లక్షలు, గూడపల్లిలో రూ. 10 లక్షలు, బాగిర్తి పేటలో రూ.10 లక్షలు, రేగొండలో రూ 50 లక్షల, జగ్గయ్య పేటలో రూ.40 లక్షలు, తిరుమలగిరిలో రూ.10 లక్షలు, నారాయణపురంలో రూ.10 లక్షల, వెంకటేశ్వర్ల పల్లిలో రూ.30 లక్షలు, చిన్న కోడే పాకలో రూ.30 లక్షలు, రూపురెడి పల్లి రూ.20 లక్షలు గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ నిర్వహించి కుట్టుమిషన్లను అందజేశారు. మండలంలోని గూడపల్లిలో 40మంది రైతు లకు 29 ఎకరాల 28 గుంటల గాను అసైన్డ్ పట్టాలను అందజేశారు. గోరుకొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. కొడవటంచ ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు మాట్లా డుతూ మండలంలో సిసి రోడ్లతోపాటు ప్రతిగ్రామాన్ని అభివృద్ధి చేస్తా నని హామీ ఇచ్చారు.

బాగిర్థి పేట క్రాస్ రోడ్డు నుండి కొడవటంచ వరకు డబుల్ రోడ్డు నిర్మించేందుకు వారం పది రోజుల్లో శంకు స్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి అయ్యే నిధుల కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఈప్రాంత ఇలవేల్పుదైవమైన కోడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అందేలా కృషి చేస్తానన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వేసవికాలంలో తాగు నీటి సమస్య రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. శంకుస్థాపన చేసిన సిసి రోడ్లు 10 రోజుల్లో పూర్తి చేయాలని గుత్తిందార్లకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహ సిల్దార్ సత్యనారాయణస్వామి, నాయకులు నాయినేని సంపత్‌రావు,గాజర్ల అశోక్, పుల్లూరి బాబు రావు, బండి మహేందర్‌గౌడ్, సూరం వీరేందర్,గుటోజు కిష్టయ్య, ఇప్పకా యల నర్సయ్య, దుగ్యాల రాజేశ్వరరావు, చిగురు మామిడి కుమారస్వామి, ముల్క నూరు బిక్షపతి, మేకల బిక్షపతి, పట్టెం శంకర్, గండి తిరుపతి, బొజ్జం రవి, మొర్రి అశోక్, ఆకుల మల్లయ్య, యల హంస రెడ్డి, వళ్లకొండ శ్రీనివాస్ రెడ్డి, ధాట్ల నగేష్, కటకం శంకర్, పోనుగోటి వీరబ్రహ్మం, నాంసనీ రాంబాబు, క్యాతం సదయ్య, బోగ్రి రాజేష్, మంద బోయిన రాజయ్య, వీర చంద్రం, కొలే పాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ స్థలంలో అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలి

**సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి శ్రీనివాస్**



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** తమ సొసైటీకి చెందిన స్థలంలో రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠినచర్యలు చర్యలు తీసుకోవాలని మౌలాలి డివిజన్ పరిధిలోని పిల్లి నర్సింగ్‌రావు నగర్ కాలనీ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆనంద్‌బాగ్‌లో మంగళవారం సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్‌లు విలేకరుల సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలాలి డివిజన్ పరిధిలోని యూసఫ్ బేగం కు చెందిన తాము 3 ఎకరాల 28 గుంటలు స్థలాన్ని స్థలాన్ని 2010 మార్చిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఆ స్థలాన్ని 42 గజాల వంతున 316 మందికి సొసైటీ తరఫున నోట్ రియల్ చేసి ఇవ్వటం జరిగిందన్నారు. కాగా ఆ స్థలం పై కోర్టు జడ్జిమెంట్ ఉన్న తప్పుడు డాక్యుమెంట్లు, తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలు కేసులు నమోదు అయ్యాయని, అన్ని కేసులలోను తమకు అనుకూలంగా తీర్పు ఉన్న ట్లు, జడ్జిమెంట్ ఉన్నప్పటికీ కొందరు ఆ స్థలాలలో నిర్మాణాలు చేపడుతున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మంగ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేపట్టాలి

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఇంటర్ పరీక్షలను జిల్లాలో సజావుగా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మంగళవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ నెల 28వ తేదీ నుండి మార్చి, 14వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు 19 థియరీ, 46 ప్రాక్టికల్ కేంద్రాలను ఏర్పాటు చేసామని, పరీక్షలకు 9546మంది జనరల్ కాగా, 8541 ప్రాక్టికల్స్ కు హాజరవుతున్నట్లు చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్న పరీక్షలకు ఒక గంట ముందుగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్ లను నడపాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, విద్యాశాఖ అధికారి రామారావు, విద్యుత్ శాఖ అధికారి డిఈ సునితదేవి, ఆర్టీసీ డిఎం శివప్రసాద్, వైద్యశాఖ డాక్టర్ శ్రావణ్ కుమార్, పోస్టల్ శాఖ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల మృతి ఆందోళన కలిగిస్తుంది

- కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో గురుకులాలపై రివ్యూ నిర్వహించాలి: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత...
- ఆత్మహత్య చేసుకున్న ఇరుగు అస్మితా కుటుంబాన్ని బురకచర్ల గ్రామంలో పరామర్శ...



**కోదాడ(మోతే), అక్టోబర్ 10 (నినాదం న్యూస్):** విద్యార్థినిల మృతి ఆందోళన కలిగిస్తుందని, పరీక్ష సమయంలో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అస్మిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. మంగళవారం సూర్యపేట జిల్లా మోతె మండలంలోని బుర్కచెర్ల గ్రామంలో ఆస్మిత తల్లిని, కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ లతో కలిసి ఎమ్మెల్సీ కవితలి పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రకటిం చారు. ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ గురు కుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అస్మిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. అదే పాఠశాలలో కొద్దికాలం క్రితం మరొక విద్యార్థిని కూడా ఆత్మహత్య చేసుకున్న విష యాన్ని ప్రస్తావించారు.2వారాల క్రితం భువనగిరి గురుకుల పాఠశాలలోనూ ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నా రన్నారు. ఇలా ఆడపిల్లల వరుస ఆత్మహత్యలు తనను కలచి వేశాయని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో ఏం జరుగుతోం దో సమీక్ష చేయాలని చేతులు జోడించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరీ ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల ఒత్తిడితో ఉన్నారా అన్నది కూడా ప్రభుత్వం ఆలోచించన చేయాలని సూచించారు. గురుకులాలను ఏర్పాటు చేసి లక్షలాది మంది పిల్లలను చదివిపిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వరుస సంఘటనల జరుగుతుంటే ఆందోళన కలిగిస్తుందని స్పష్టం చేశారు. ఆడపిల్లలు సున్నితంగా ఉంటారు కాబట్టి ఆత్మహత్య చేసుకునేంత స్థాయికి ఎందుకు ఒత్తిడి చేస్తున్నారు ? సిలబస్ బాగలేదా ? కౌన్సిలర్ల సంఖ్య తక్కువగా ఉందా ? మరే సౌకర్యాల కొరత ఉందా ? సమయానికి నాణ్యమైన ఆహారం అందుతుందా ? వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యా శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేరు కాబట్టి సమీక్ష చేయడానికి స్వయంగా ముఖ్యమంత్రియే చొరువ తీసుకోవాలని సూచిం చారు. పరీక్షల సమయం విద్యార్థుల మానసిక ఒత్తిడిని తొల గించే విధంగా కౌన్సిలర్ల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మార్కులు, ర్యాంకులు అంటూ ఒత్తిడి చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పీయును అగ్ర స్థానంలో నిలబెడతాం: ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్)** పాలమూరు విశ్వవిద్యాలయం మా బిడ్డ లాంటిదని , దానిని అన్నీవిధాల అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలబెడతా మని అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలమూరు యూనివర్సిటీలో మంగళవారం ప్రధాన మంత్రి శిక్ష ఉచ్చతర్ అభియాన్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు చాలా ఘనమైన రోజు అని, ప్రతిఒక్కరూ సంతోషించాల్సిన సందర్భం అని ఆయన చెప్పారు.నాడు ఉద్యమ సమయంలో పాలమూరు విశ్వవిద్యా లయం పురుడు పోసుకున్నదని ఆయన చెప్పారు.నాడు తెలం గాణలో తక్కువ విశ్వవిద్యాలయాలు ఉన్నందుకు మన తెలం గాణ విద్యార్థులకు భారీగా నష్టం జరుగుతుంది అని పోరాటం చేసి మాకు కూడా విశ్వవిద్యాలయాలు కావాలని నాడు ఉద్య మం చేస్తే, ఆ సమయంలో శాతవాహన,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంతోపాటుగా పాలమూరు విశ్వవిద్యాలయం ఏర్పాటు జరిగిందని ఆయన గుర్తు చేశారు. నాటి తెలంగాణ ఉద్యమ సమయంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డిని ఒప్పించి పాలమూరు విశ్వవిద్యాలయానికి తీసుకొచ్చి భారీగా నిధులు మంజూరు చేయించడం జరిగిందని, ఆ సమయంలో నాటి విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి కిరణ్ కుమార్‌రెడ్డితో పాలమూరు విశ్వవిద్యా లయంలో సభను ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో నాటి ముఖ్యమంత్రిని విశ్వ విద్యాలయం కోసం 14 కోట్ల రూపాయలు అడిగితే, వారు 18 కోట్లను ఈ పాలమూరు విశ్వవిద్యాలయానికి మంజూరు చేశారని ఈ నిధులు మంజూరు విషయంలో నాటి మంత్రి డికె అరుణ సహకారం కూడా ఉన్నారు.

ఈనాడు "ప్రధాన మంత్రి శిక్ష ఉచ్చతర్ అభియాన్" పథకానికి ఎంపిక కావడం శుభ పరిణామం అని ఆయన చెప్పారు. వెనుకబడిన మన మహబూబ్ నగర్ జిల్లా ఈ రోజు రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా మన పాలమూరు విశ్వ విద్యాలయం పేరు నిలవడం విశేషం అని ఆయన చెప్పారు. ఇందుకు ప్రధాన కారణం అయిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా అభినందనలు తెలియజేస్తున్నాను అని ఆయన చెప్పారు. దేశ వ్యాప్తంగా 1114 విశ్వవిద్యాలయాలు ఈ పథకానికి అప్లై చేసుకుంటే అందులో కేవలం 25 విశ్వవిద్యాలయాలు 100 కోట్లు నిధులకు ఎంపిక కావడం అందులో మన పాలమూరు విశ్వవిద్యాలయం ఉండడం సంతోషదాయకం అని ఆయన చెప్పారు. ఈ ప్రధానమంత్రి శిక్ష ఉచ్చతర్ అభియాన్ పథకం" మన పాలమూరు విశ్వవిద్యాలయానికి రావడం అంటే మహబూబ్‌నగర్ విద్యకు స్వర్ణయుగం లాంటిదని ఆయన చెప్పారు. ఈ పథకానికి పాలమూరు విశ్వవిద్యాలయం ఎంపిక కావడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి ఎంతో ఉంది అని, అలాగే కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, కిషన్ రెడ్డి కృషి ఉందని, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వివిధ శాఖల అధికారులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు కృషి ఫలితం అని వారందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం తరుపున 10 కోట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంజూరు చేశారని, తప్పకుండా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందే విధంగా నేను కృషి చేస్తానని ఆయన చెప్పారు. బెంగళూరు హైదరాబాద్ నేషనల్ హైవేస్ ఉండడం, ఐటి హబ్ కూడా మనకు అందు బాటులో ఉండడం మనకు కలిసి వచ్చే అంశం అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ శ్రీ రవి గుగులోత్ , పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**రిజిస్ట్రేషన్ కాగితాలు పోయినవి**
నేను అనగా వల్లూరి వెంకటలక్ష్మి w/o. వెంకట్రావు మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాయొక్క ప్లాట్ రిజిస్ట్రేషన్ కాగితాలు నా ఇంటి నుండి మిర్యాలగూడ బస్ స్టాండ్‌కు బైక్‌పై వెళ్లుచుండగా తేదీ. 22-01-2024 నాడు పోయినవి .దస్తావేజు నంబర్ 397/1982 గలవి. దొరికినవారు cell. 9848885671 కు తెలియజేయగలరు.

**IN THE COURT OF THE HON'BLE IV SENIOR ADDL. CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B. NAGAR**

O.S.NO. 623 OF 2022

Between:

**Mohd. Akbar,** S/o. Mohammed Ali
... Plaintiff

**A N D**

**Mr. Mohd Ali** S/o. Late Maqdoom Ali
**...Defendant**

**To,**

**Mr. Mohd Ali,** S/o. Late Maqdoom Ali
Aged about: 43 years, Occ: Business, R/o. Qayam Nagar, M.M. Pahadi, Attapur Village, Rajender Nagar, R.R. Dist, T.S.

**NOTICE**

Please take notice that the above-named Plaintiffs have filed the above said Petition in the above said Suit and you were arrayed as Defendantsin the above said Suit and that the said Suit is posted on 08.04.2024. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on08-04-2024 at 10.30 A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

**/ / BY ORDER OF THE HON'BLE COURT //**

**M/s.Suresh Shiv Sagar,**
Advocate,
Off: 5-9-58,
Gupta Estates,
Ground Floor,
Basheer Bagh 'X' Roads,
Hyderabad

# సంపాదకీయం

## ప్రజల డబ్బుతో రాజకీయ నాయకుల సోకులు!

పార్లమెంట్ ఎన్నికలు ఎంతో దూరంలో లేవు. మరోమారు అధికారం కోసం బిజెపి...అధికారం ఇవ్వాలంటూ కాంగ్రెస్ కూటమి ప్రజలవద్దకు వస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో ప్రజలు రాజకీయ నాయకులను నిలదీయాల్సి ఉంది. అనేక అంవాలపై ప్రజలు సమాచార సేకరణ చేసి రాజకీయ నాయకుల మోసాలను గుర్తించాలి. ప్రదానంగా సేవచేయాల్సిన నేతలు ప్రజల సొమ్ము ను అప్పనంగా బొక్కేస్తున్నారు. వాటిని గుర్తించి నిలదీయాలి. ప్రధానంగా ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో సౌకల సౌకర్యాలు పొందుతూ పెన్షన్లు కూడా పొందుతున్నారు. దీనిని ప్రధానంగా నిలదీయా ల్సిన సమయం ఇదే. గెలిస్తే వీటిని రద్దు చేసుకోగలరా అని అడగాలి. ఎలాంటి బాధ్యత లేకున్నా ఎమ్మెల్యేలు, ఎంపిలు అయిన వారికి సకల సౌకర్యాలతో పాటు..జీతాలు, భత్యాలు,పెన్షన్లు ఉన్నాయి. కానీ గొడ్డు చాకిరీ చేస్తున్న ఉద్యోగలకు పెన్షన్ మాత్రం ఎత్తేశారు. ఇదేమిటంటే.. ఖజానాపై భారం పడుతుందని రద్దు చేశామని చెప్పుకొచ్చారు. పెన్షన్ పునరుద్దరణ కోసం ఉద్యోగులు ఆందోళనలు చేస్తున్నా పట్టించు కోవడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు సౌకర్యాలు రాజకీయ పదవులు వెలగబెడుతున్న వారికి మాత్రం ఎందుకన్న దానికి సమాధానం లేదు. రాజకీయంగా వెనకేసుకుంటున్న వారు అన్ని రకాల విలాసాలు పొందుతున్నారు. ముందుగా వీరి భోగాలు, సౌకర్యాలు,జీతాలు, పెన్షన్లపై ప్రజలు యుద్ధం చేయాలి. వీరికి రాజకీయాల్లో ఇలాంటి సౌకర్యాలు లేకుండా చేయాలి. వీరు ప్రజాసేవ చేస్తామని చెప్పి పదవుల్లోకి వచ్చిన వారికి ఇలాంటి సౌకర్యాలు ఇవ్వాల్సిన అసవరం లేదు. ఇది కేవలం ఉద్యోగుల హక్కుగా చూడాలి. వారికి మాత్రమే పెన్షన్ హక్కుగా రావాలి. చేతిలో అధికారం ఉందికదా అని రాజకీయ నేతలు ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేస్తున్నారు. తమకు అనుకూలంగా చట్టాలు చేయడంలో సిద్ధహస్తులుగా పేరు తెచ్చుకుంటున్నారు. ఇందుకు అన్ని పార్టీలదీ ఒకే దారి. ప్రజలకు పనికివచ్చే పనుల్లో మాత్రం నిర్లక్ష్యం నిరంతరాయంగా ఉంటూనే ఉంది. ప్రభుత్వ సేవలో నిమగ్నమైన ఉద్యోగికి వయసు మళ్ళిన తర్వాత ఆసరాగా ఉండేందుకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఎత్తి వేయడం ద్వారా మరణశాసనం విధించారు. ఉద్యోగ విరమణ తరవాత మీ చావు మీరు చావండన్న రీతిలో ప్రభుత్వ నిర్ణయం ఉంది. బ్రిటిష్ కాలం నుండి 1950 వరకు పెన్షన్ ఇవ్వటం అనేది ప్రభుత్వాలు బాధ్యతగా చేస్తూ వున్నాయి. 1951లో పోరాటాల ఫలితంగా పెన్షన్ గ్యారెంటీ స్కీం ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వాలు నిర్ధారించిన కొంత మొత్తంలో పెన్షన్ ఇచ్చేవారు. 1982లో సుప్రీంకోర్టు 'పెన్షన్ భిక్ష కాదు. హక్కు. ఇది ఉద్యోగి సామాజిక భద్రత' అని తీర్పు ఇచ్చిన తర్వాత ట్రిబుల్ బెనిఫిట్ స్కీమ్ అమలులోకి వచ్చింది. అప్పటినుంచి నిరాఘటంగా పెన్షన్ అమలవుతోంది. ఉద్యోగి చరమాంకంలో అత్యంత గౌరవప్రదమైన భృతిగా పెన్షన్ ఉపయోగపడుతుంది. జనవరి 2004 తర్వాత అపాయింట్ అయిన ఉద్యోగికి దీనిని తొలగించారు. పాలకుల దుర్బుద్ధికి ఇది పరాకాష్టగా చూడాలి. పెరుగుతున్న ధరలు, అవసరాల సమయం లో పెన్షన్ల లేకుండా చేయడం దొంగ దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. న్యూ పెన్షన్ స్కీం పేరుతో, గ్యారెంటీ లేని పెన్షన్, మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి తీసుకునే పెన్షన్‌గా మార్చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగి సామాజిక భద్రత కోసం ప్రభుత్వమే ఇవ్వాల్సిన పెన్షన్‌ని మార్కెట్ శక్తుల దయా దాక్షిణ్యాల మీదికి వదిలి పెట్టడం ద్వారా కేంద్రం నిరంకుశ విధానాలను అమలు చేస్తోంది. దీనిపై కనీసం చర్చ కూడా చేయడంలేదు. చట్టసభల్లో దీనిపై ఎలాంటి ప్రస్తావనా తీసుకుని రావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బాధ్యత నుండి ఎందుకు తప్పుకుంటున్నాయన్నదానికి ఖచ్చితమైన సమాధానం లేదు. ఇది ఓ రకంగా సుప్రీం తీర్పును కాలరాయడం తప్ప మరోటి కాదు. ఉద్యోగులకు తొలగించిన పెన్షన్ రాజకీయ నాయకులకు మాత్రం ఎందుకు ఇవ్వాలి. వారేమైనా పరీక్షలు పాసయ్యారా..? వారేమైనా ప్రభుత్వ ఉద్యోగులా అన్నది ఇప్పుడు చర్చించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హక్కులన్నిటిని ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకోవడంలో కార్పోరేట్ కుట్ర ఉంది. ఆర్థిక సంస్కరణల సమయంలో ప్రపంచ బ్యాంక్ విధించిన షరతలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. దానిలో భాగంగానే హక్కుగా ఉన్న పెన్షన్ని కాంట్రిబ్యూషన్ పెన్షన్‌గా మార్చింది. ప్రభుత్వం కార్పొరేట్లకు కావాల్సిన నిధులు సేకరించేందుకు చూపే శ్రద్ధ ఉద్యోగులపై మాత్రం చూపడం లేదు. అలాంటప్పుడు ముందుగా రాజకీయ నాయకుల పెన్షన్లను, జీతభత్యాలను రద్దు చేయాలి. ఇప్పటికే ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ నినాదంతో సైనికులు పెన్షన్ కోసం పోరాడుతూనే ఉన్నారు. 2004 తర్వాత అపాయింట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానం వద్దు, పాత పెన్షన్ విధానమే కావాలనే డిమాండ్‌తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, పోరాటాలు చేస్తున్నారు. అయినా పాలకుల్లో చలనం కానరావడం లేదు. ఎల్ఐసి, పోస్టల్, రైల్వే...ఇలా అన్ని రంగాల వారు పెన్షన్ భిక్ష కాదు హక్కు అని పెద్ద ఎత్తున పెన్షన్ కోసం పోరాడుతున్నారు. ప్రతిదీ సరుకు చేస్తున్న ప్రభుత్వం పెన్షన్‌ని కూడా సరుకుగా మారుస్తున్నది. వ్యాపారధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పుడు రాజకీయ నాయకులకు ఇచ్చే జీతభత్యాలను కూడా మార్కెట్ వస్తువుగానే చూడాలి. వారికి కూడా పెన్షన్,భత్యాలు కట్ చేయాలి. 10శాతం కంట్రిబ్యూషన్‌తో పెన్షన్‌ని కొనుక్కోమని చెబుతున్నది. ప్రభుత్వం కడుతున్న 10శాతం కాంట్రిబ్యూషన్‌ని కట్టకుండా ఎగనామం పెడుతున్నది. ఇలా సమీకరించిన 20 శాతం ఫండ్లు ప్రభుత్వం తన ఖాతాలో ఏమైనా ఉంచుతుందా అంటే అదీ లేదు. షేర్ మార్కెట్లో కార్పొరేట్ శక్తులకు అందుబాటులో ఉంచుతుంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకి ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తే ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న తీరు రాజకీయనాయకుల దుర్నీతికి నిదర్శనంగా చూడాలి. అయితే 2100 సంవత్సరానికి పెన్షన్లు అత్యంత భారమైపోతాయని, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం లో ఎక్కువశాతం పెన్షన్‌కి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ప్రజల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని వాదిస్తోంది. ప్రజలను ఓటుబ్యాంకుగా మార్చి వారికి పందేరాలు చేస్తున్న పథకాలతోనే ఖజానా గుల్లవుతోంది. పెన్షన్ వల్లే ఆర్థిక లోటు ఏర్పడుతుందని చెప్పేది నిజమా లేక 14 శాతం నిధులే ఖర్చు అని చెప్పేది నిజమా అన్నది కూడా చెప్పాలి. పెన్షన్ ప్రభుత్వానికి భారం కాదు. ఎందుకంటే వారు చేస్తున్న ఒక్కో ఖర్చుపై చర్చ చేయాలి. అధికారంలో ఉన్న పార్టీల నేతలు ఎంతగా ఖర్చు పెడుతున్నాయో ప్రజలకు వివరించాలి. నిజంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులలో ఉంటే గడచిన ఐదు సంవత్సరాలలో రూ.13 లక్షల కోట్లు కార్పొరేట్లకు ఎలా రాయితీలు ఇచ్చారో కూడా ప్రజలకు తెలియచేయాలి. అదానీ, అంబానీల వందల రెట్లు పెరుగుతున్న తీరు వెనక ప్రభుత్వ ప్రోత్సాహం ఉంది. నీరవ్ మోడీ లాంటి వారి అప్పులు ఎందుకు తిరిగి రాబట్టలేక పోయారు? ఈ డబ్బులన్నీ ప్రజల సంక్షేమం కోసం, ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ కోసం కేటాయిస్తే పెన్షన్ భారం కాదని గుర్తించాలి. ఈ క్రమంలో ముందుగా రాజకీయ నేతల జీతభత్యాలు,పెన్షన్లను రద్దు చేసేందుకు ప్రజలు పోరాడాలి. అందుకు ఈ ఎన్నికలే సరైన సమయంగా గుర్తించాలి.

# వీర వనితలు సమ్మక్క-సారలమ్మలు

**ఇసుక వేస్తే రాలనంత జనం, మేడారం ఒక కుగ్రామం.కాని నేడు కోటి నుండి రెండు కోట్ల మంది ప్రజలను ఒక దగ్గరకు రప్పించే జన జాతర. సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు అమ్మవార్లకు పూజ కార్యక్రమాలు నిర్వహణ చేస్తారు. మండమేలిగే పండుగ సందర్భంగా పూజారులు అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహన చేశారు. సమ్మక్క సారక్క జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది.భారత దేశంలో కుంభమేళా తరువాత అత్యధికులు హాజరయ్యే పండుగ ఇదే.**

**ఫిబ్రవరి 21 నుండి 24 వరకు మేడారం జాతర సందర్భంగా..**



ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో ఉన్న మారుమూల అటవీ ప్రాంతమైన మేడారంలో దట్టమైన అడవులు, కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన ఈ జాతర జరుగుతుంది. సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆపద్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక భారత దేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారు సమ్మక్క-సారక్క. "దేశంలోనే అతి పెద్ద గిరిజనజాతర"గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది.మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార?ండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది.

ఎవరీ సమ్మక్క-సారక్కలు?

13వ శతాబ్దంలో నేటి జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండల ప్రాంతములోని పొలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను అతని మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకిచ్చి వివాహం జరిగింది. ఈ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు, మేడారం పారిపోయి అజ్ఞాతవాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే కోయరాజు "పగిడిద్దరాజు" కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటక పరిస్థితుల కారణంగా కప్పం కట్టలేకపోతాడు. కప్పం కట్టకపోవడం, మేదరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనులలో సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే



కారణంతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారం పై దండెత్తుతాడు.సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్దరాజు,సమ్మక్క, సారక్క, నాగమ్మ, జంపన్న, గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం చేస్తారు. కాని సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు, పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుండి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది, వీరోచితంగా పోరాటం సాగించింది. గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్లిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు, కానీ ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల భరిణె లభించింది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.జాతర మొదటి రోజున కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకువస్తారు. రెండవ రోజున చిలుకల గుట్టలో భరిణె రూపంలో ఉన్న సమ్మక్కను గద్దెపై ప్రతిష్ఠిస్తారు.దేవతలు గద్దెలపై ప్రతిష్ఠించే సమయంలో భక్తులు పూనకంతో ఊగి పోతారు.మూడవ రోజున అమ్మవార్లు ఇద్దరు గద్దెలపై కొలువు తీరుతారు. నాలుగవ రోజు సాయంత్రము ఆవాహన పలికి దేవతలను ఇద్దరినీ తిరిగి యదా స్థానానికి తరలిస్తారు. వంశ పారంపర్యంగా వస్తున్న గిరిజనులే పూజార్లు కావడం ఈ జాతర ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) నైవేద్యంగా సమర్పించుకుంటారు.తెలంగాణాలో జరిగే అతిపెద్ద, విశిష్ట గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర, ఈ జాతర రెండు ఏండ్లకు ఒక సారి జరుగుతుంది, సుమారు 900 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ జాతరను 1940 వ సంవత్సరం వరకు చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరుపుకునే వారు, కాని 1940 తర్వాత తెలంగాణా ప్రజలంతా కలిసి జరుపుకుంటున్నారు,ఏటేట జనం పెరుగుతుండడంతో జాతరను కొండ కింద జరపడం ప్రారంభించారు. అమ్మవార్ల చిహ్నంగా గద్దెలు ఏర్పాటుచేయబడి ఉంటాయి. ఈ గద్దేలపైకి జాతర రోజు అమ్మవార్ల ప్రతిరూపాలుగా ఉన్న కుంకుమ భరిణేలను తీసుకు వస్తారు.పూర్తిగా గిరిజన సాంప్రదాయంలో జరిగే ఈ జాతరకు తెలంగాణా నుండే కాకుండా మధ్య ప్రదేశ్, చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా రాష్ట్రాలనుండి భక్త జనం వచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారు.జాతర నిర్వహణ కోసంరూ 105 కోట్లను కేటాయించింది..తెలంగాణా ఏర్పాటు తర్వాత ఇప్పటి వరకు492 కోట్లు ఖర్చు చేసింది.జాతరకి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం,జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి, ఐ టి.డి.యే ప్రాజెక్ట్ అధికారి ఐ . యే.స్ అధికారి అంకిత్,,యస్.పి శబరీష్ మరియు అన్ని శాఖల అధికారులు అందరికి సులభంగా దర్శనం అయ్యేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి జాతర విజయవంతం కి ములుగు జిల్లా కి చెందిన మంత్రి సీతక్క గత నెల రోజులుగా ఇక్కడే మకాం వేసి అధికారులతో వరుస సమీక్షలు చేస్తూ జాతర విజయవంతం కి కృషి చేస్తున్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి,రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే మేడారం వచ్చి వెళ్లారు.రాష్ట్ర ముఖ్య మంత్రి కూడా మేడారం రానున్నారు..జాతర విజయవంతం కోసం కృషి చేస్తున్నారు.గత రెండు నెలల ముందు నుండె వేలాది మంది భక్తులు మేడారం జాతరకి వచ్చి సమ్మక్క సారలమ్మ తల్లులను సుమారు కోటి మంది దర్శించుకున్నారు.పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీసారు.జాతరని విజయవంతం చేసి జాతర గొప్పతనం ని ప్రపంచానికి చాటి చెప్పుదాం .జై సమ్మక్క..జై సారలమ్మ.



**కామిడి సతీష్ రెడ్డీ.,**
**జయశంకర భూపాలపల్లి జిల్లా..**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు**
**9848445134.**

## మేడారం రాష్ట్ర పండుగ గుర్తింపు

# సాధారణ సెలవుతోనే...

ప్రత్యేక సంస్కృతి, ఆచార వ్యవహారాలు , ప్రత్యేక కొలుపు కలిగి ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైన జాతరగా పాలకులు "ఆదివాసీ కుంభ మేళా" గా చెప్పుకునే" సమ్మక్క సారక్క మేడారం " జాతరను జాతీయ పండుగగా గుర్తించి జాతీయ హోదా కల్పించాలని చాలా ఏళ్లుగా డిమాండ్ ఉన్నది. ప్రస్తుత పాలకులు కూడా ఆ డిమాండ్ నీ చేస్తు న్నారు. గత ప్రభుత్వం సరిగా పట్టించుకోలేదు అని మాట్లాడిన ప్రస్తుత పాలకులు కూడా దానికి రెవెన్యూకి సంబంధించిన ఏర్పాట్లు వగైరా వగైరా వారి వారి అంచనాలతో చేస్తున్నారు. కానీ ఈ ఆదివాసీ ఆరాధ్య దైవమైన మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తింపు కలిగేలా చర్యలు తీసుకోవటంలేదు. 1998 లోనే రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన మేడారం జాతరకు ఏ ప్రభుత్వాలు కూడా అధికారికంగా అది రాష్ట్ర పండుగ అనీ గుర్తింపు కలిగేలా చర్యలు తీసుకోలేదు. సుమా రుగా రెండు కోట్ల మంది ప్రజలు కేవలం 3 రోజుల్లోనే ఒక చోట కేంద్రీకృతం అయ్యేటువంటి పండుగా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా లేదు. అటువంటి పండుగని దేశం అంతా గుర్తించాలి అన్నా, రాష్ట్ర ప్రజలు దీనిని అధికారిక పండుగా అనుకున్న జాతర జరిగే మూడు రోజులు లేదా కనీసం సమ్మక సారక్కలు గద్దమీద ఉన్న రోజు అయినా ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర వ్యాపి తంగా సాధారణ సెలవుగా ప్రకటించినప్పుడు మాత్రమే దానికి రాష్ట్ర పండుగగా సరియైన గుర్తింపు దక్కుతుంది. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకంగా ఒక్కో కాలంలో చేసుకునేటువంటి బోనాలకు సాధారణ సెలవు మరియు ఇతర ఏవేవో పండుగలను గుర్తించి సాధారణ సెలవులు ఇచ్చి గుర్తింపు కలిగిస్తున్న ప్రభుత్వాలు రెండేళ్లకు ఒకసారి జరిగే అతిపెద్ద ఆదివాసీ పండుగకు సాధారణ సెలవు ప్రకటించకపోవడం అంటే ఆదివా సీలకు, ఆదివాసీ సంస్కృతులకు సరియైన గుర్తింపును కల్పించకపోవడం మాత్రమే కాదు వారి పండుగలను ఈ పాలకుల దృష్టిలో అంత ప్రాధాన్యత కలిగిన వారిగా గుర్తించడం లేదు అని అనుకోవాల్సి వస్తుంది. రాష్ట్రంలో విశిష్ఠత కలిగిన ఏ ఆదివాసీ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ సెలవు ఇవ్వకుండా కేవలం స్థానిక సెలవును మాత్రమే ఇస్తూ దానికి



ప్రత్యామ్నాయంగా ఇంకొక సెలవు రోజును పని రోజుగా మారుస్తూ సెలవు ఇవ్వడాన్ని బట్టి చూస్తే ఆదివాసీ సంస్కృతిని వారి పండుగలను కేవలం స్థానిక ప్రాంతానికి మాత్రమే పరిమితం చేస్తున్నట్టుగా అర్థం చేసుకోవాల్సి వస్తున్నది. కొత్తగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అయినా ప్రత్యేక సంస్కృతులు కలిగిన ప్రత్యేక పండుగలకు సాధారణ సెలవు కల్పించి వాటికి రాష్ట్ర తగిన గుర్తింపుని ఇవ్వాలి. రెండు కోట్ల మంది హాజరయ్యే మేడారం జాతరను కూడా స్థానిక పండుగా అన్నంతగా గుర్తించి కేవలం ఆ ప్రాంతంలోని ప్రజలకు మాత్రమే స్థానిక సెలవు ఇవ్వడం అంటే ఆ ఆదివాసీ సంస్కృతిని ఆ జాతర విశిష్టతను అవమానించడమే అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేడారం మహా జాతరకు సాధారణ సెలవు కల్పించి ఆదివాసీ సంస్కృతిని వారి చారిత్రక విశిష్టతను కాపాడటానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అట్లా చేస్తే మాత్రమే గత ప్రభుత్వాలకు ప్రస్తుత ప్రభుత్వాలకు స్పష్టమైన తేడా ఉంటుందని ప్రజలు బావిస్తున్నారు. ఈ రాష్ట్రంలోని ప్రత్యేక ఆదివాసీ చరిత్రను కూడా పూర్తిగా వెలికి తీసికి భద్రపరిచి భావితరాలకు అందించాలని ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు గారు చాలా కాలంగా కృషి చేస్తున్నారు. ప్రభుత్వమే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ ప్రత్యేక తెగల చరిత్ర పరిశోధనకు ప్రత్యేక నిధులు కేటాయించి అందుకు ఒక ప్రత్యేక శాఖను నెలకొల్పడం కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత. ఇందుకు ప్రభుత్వం మరియు ప్రభుత్వంలో భాగమైన ఆదివాసీ నాయకులు మేధావులు కృషి చేయాల్సి ఉన్నది. ఇందుకు ఈ జాతర జరిగే సమయంలోనే నిర్ణయం తీసుకోవడం సముచితంగా ఉంటుందని కూడా ప్రజలు భావిస్తున్నారు. అందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశిద్దాం.

**దిలీప్.వి**
**జిల్లా ఉపాధ్యక్షులు**
**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్( టి.పి.టి.ఎఫ్)**
**ములుగు జిల్లా**
**సెల్: 8464030808**



# చిత్తశుద్ధితోనే తెలుగు భాషకు వెలుగులు..

ఆంగ్ల భాష అనే రోడ్డు రోలర్ కింద పడి నలిగిపోతున్న మాతృభాషలెన్నో...

మాతృభాషలోనే సృజన, వినూత్నత విచ్చుకుంటుంది.. మాతృభాషను ప్రేమించు – అన్య భాషలను గౌరవించు అనే రాజ్యాంగ స్ఫూర్తికి కట్టుబడాలి. తెలుగు భాష పరిరక్షణ ఆ జాతి స్ఫూర్తి, పాలకుల చిత్తశుద్ధి పైనే మనుగడ సాగుతుంది.. ప్రపంచంలో నేడు సృజనకు, వినూత్నతకు పట్టం కట్టుచున్న వేళ.. ఈ సృజన, వినూత్నత ఎక్కడి నుంచి వస్తుంది?మాతృభాష బతికితేనే సృజన పుడుతుంది, వినూత్నత విచ్చుకుంటుంది. విద్యా విజ్ఞానం వాటి నుండి విరాజిల్లుతుంది. ఇది పరిశోధనలో తేలిన శాస్త్రీయతే కదా!. దీనిని కాదనగలరా? మాతృభాష అంటే వట్టి అక్షరాల పోగు కాదు. తల్లి పేగు నుంచి గర్భస్థ శిశువుకు ప్రాణధార ఎలా ప్రవహిస్తుందో, తల్లి భాష నుంచి మనిషికి జ్ఞాన ధార అలానే సంక్రమిస్తుందనేది శాస్త్రీయంగా రూఢీ అయింది. అలాంటి మాతృభాష పరిరక్షణ కోసం కొందరు యువకులు ప్రాణాల ర్పించిన "ఫిబ్రవరి 21ని" ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక విభాగమైన యునెస్కో" అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా" ప్రకటించింది. ప్రపంచంలో ఆంగ్ల భాష అనే రోడ్డు రోలర్ కింద పడి నలిగి పోతున్న మాతృ భాషలెన్నో..! భాష అనేది ఆ జాతికి తల్లి వేరు అని యునెస్కో గుర్తించింది. ఏ మాతృభాష అంతరిం చినా మానవ మేధలో కొంత భాగం అంతరించినట్లే. అంతేకాదు ఆ జాతి సాంస్కృతిక వారసత్వానికి సంబంధించి అనేక వెలకట్టలేని రూపాలైన ఆచార వ్యవహారాలు, సామెతలు, నానుడులు, చమత్కారాలు, జాతీయాలు, మౌఖిక, లిఖిత ఆ ప్రాంత సమాచార సంగతులు సర్వం అంతరించిపోతాయి. "మాతృభాష కన్నయితే ఆంగ్ల భాష కళ్ళజోడు" లాంటిది. అసలు కళ్ళంటే? కదా కళ్ళజోడుతో పని పడేది. నేడు ఆధునిక వైద్యశాస్త్రం నవజాత శిశువుకు తల్లిపాలు తప్పనిసరి తాగించాలి, బొడ్డు( పేగు)తాడు మూల కణాల్ని భద్రపరిస్తే భవిష్యత్తు ఆపత్కాలంలో ఎనలేని మేలు జరుగుతుందని చెబుతుంది. అలాగే ఆయా జాతులకు జీవనాడి, సంస్కృతికి, మూల కణాలకు, సహజ వికాసానికి మారుపేరైన మాతృభాషను ఇంతగా నిర్లక్ష్యం చేయడాన్ని భావితరాలు క్షమించవు. భారత్ లో 1961 నాటికి 1652 భాషలు వినియోగంలో ఉండేవి. 2011 నాటికి అందులో 280 పైగా అంతరించిపో యాయి. మాట్లాడే వారి సంఖ్య నానాటికి తగ్గడం వల్ల తెలుగు కనుమరుగయ్యే ముప్పు పొంచి ఉందని భాషా పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. మన దేశ జనాభాలో తెలుగు మాట్లాడేవారు 1971 నాటికి 8.16% ఉండేవారు. నాలుగు దశాబ్దాలలో 6.7 శాతానికి పడిపోయారు. బతుకు దెరువుకు భరోసా ఇవ్వని మాతృభాషకు బ్రహ్మ రథం పట్టేదెవరు?. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు, తెలుగుజాతి మూకుమ్మడిగా కనురెప్పే కాటేసినట్లు.. కంచే చేను మేస్తున్నట్లు వ్యవహరిస్తున్నాయి. అందువల్ల పతన వేగం ఇంకా కొనసాగుతూనే ఉందన్న ఆందోళన మాతృభాష అభిమానులలో పెరిగిపోతుంది. ఆంగ్లంలో చదివితేనే తమ పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కుతాయన్న తల్లిదండ్రుల భావన చాలామందిని ఆంగ్ల భాష వైపు మళ్ళిస్తుంది. అన్నింట మాతృభాష వినియోగం పెరిగితేనే కాపాడు కోగలం. దీనికి ప్రభుత్వాలే విశేష కృషి, ప్రాధాన్యత కల్పించాల్సి ఉంది. ప్రభుత్వ నియామకాల్లో అమ్మ భాషకు, తెలుగు మాధ్యమానికి పెద్దపీట వేయాలి. మన తెలంగాణ ప్రభుత్వం శాసన, కార్యనిర్వాహక, న్యాయ విభాగాల్లో తెలుగు వినియోగాన్ని పెంపొందించడానికి గట్టి కృషి చేయాలి. తెలుగు గడ్డపై అమ్మ భాషకు ప్రాణప్రతిష్ట చేయడానికి ఆధునిక సాంకేతిక ఉపకరణాల్లో తెలుగును వాడటానికి ఉపయోగపడేలా ఆధునికరించే కృషి తక్షణమే చేపట్టాలి. తెలుగును ప్రపంచ భాషగా గుర్తించేలా ఆధునీకరించాలి. సాంకేతిక నిపుణులు, భాషావేత్తలు, పాలకులు, తెలుగుజాతి చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఏ భాషైనా వినడం, మాట్లా డడం, చదవడం, రాయడం ద్వారానే అభివృద్ధి చెందుతుంది. ప్రతి ప్రభుత్వ శాఖ లో, పాలన, న్యాయ, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలన్నీ తెలుగులోనే జరగాలి. తెలుగు మాధ్యమాలు చదివేవారికి సరియైన భవిష్యత్తు, ప్రత్యేక అవకాశాలు కల్పించబడాలి. అప్పుడే తెలుగు భాష వెలుగొందుతుంది..



**మేకిరి దామోదర్, వరంగల్, ఫోన్: 95736 66650**

# ప్రభుత్వ భూమి కబ్జాపై విచారణ జరపాలి

● నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చెందిన బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ ఉద్యోగ విరమణ చేసిన ఆర్మీ జవాన్ కు ప్రభుత్వము అందించిన భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని దాంతోపాటు ప్రభుత్వ భూమిని సైతం కబ్జా చేసిన నేతపై విచారణ జరపాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్సీ చేసిన అక్రమ రిజిస్ట్రేషన్ ప్రభుత్వ స్థలాల కబ్జాపై ప్రగతి నగర్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆకుల సతీష్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఆకలి సతీష్ వెల్లడించిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండలం, బౌరంపేట్ సర్వే నెంబర్ 166 /23 నందు ఎక్స్ సర్వీస్మెన్ హెనా చక్రవర్తి పేరున 3.05 ఎకరాలు మంజూరు చేయబడినది. ఎక్స్ సర్వీస్మెన్ కోటాలో కేటాయించిన ప్రభుత్వ భూమి కలెక్టర్ ఎన్ఓసి (ఎన్ ఓ సి) లేకుండా రిజిస్ట్రేషన్ చేయరాదని జీవో నెంబర్ 307/2013 లో గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ చట్టంలో స్పష్టంగా ఆదేశాలున్నాయి.టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కలెక్టర్ నుండి ఎలాంటి ఎన్ఓసి పొందకుండనే టిఆర్ఎస్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తన తండ్రి సుంకరి ఆంజనేయులు, తన పిఏ భరత్ గౌడ్ పేరున రంగారెడ్డి జిల్లాలో రిజిస్ట్రేషన్(10574/2014) చేయడం చట్ట విరుద్ధం అని పేర్కొన్నారు. ఈ అమ్మకం కొనుగోలు చట్ట విరుద్ధమని, రిజిస్ట్రేషన్ కావడానికి ఎలాంటి ఆస్కారం లేకున్నా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తన అధికారాన్ని వినియోగించి ఎక్స్ సర్వీస్ మెన్ భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవడం చూస్తేనే అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని ఆయన వాపోయారు. జీవో నెంబర్ 307 సెక్షన్ 8 (iii)(IV)(V) ప్రకారం ఎమ్మెల్సీ గెస్ట్ హౌస్ రిజిస్ట్రేషన్ చెల్లదు అని, అదేవిధంగా ఈ భూమికి కలెక్టర్ ఎన్ఓసి ఇచ్చేటప్పుడు స్థానికంగా ఉన్న మార్కెట్ విలువను ఆర్డిఓ/ జాయింట్ కలెక్టర్ /ఎమ్మార్వో ఓపెన్ మార్కెట్ రేట్ నిర్ధారించాలి కానీ సెక్షన్ 8(3) అదేవిధంగా సెక్షన్ (4)(5) ప్రకారం 50 లక్షల లోపు విలువగల భూమికి కలెక్టర్ రెండు కోట్ల విలువలోపు భూమికి సీసీఎల్ సెక్రెటరీ, రెండు కోట్లు దాటితే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని పరిశీలించి ఎన్వోసీ మంజూరు చేయవచ్చన్నారు. అప్పుడు మాత్రమే అమ్మకాలు కొనుగోలు రిజిస్ట్రేషన్ జరగాలని స్పష్టంగా చెప్తున్నా, 2014లో కలెక్టర్/ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఎన్ఓసి పొందకుండానే 1౯-2014 రంగారెడ్డి జిల్లా ఎస్ ఆర్ ఓ (1510)ఏ విధంగా రిజిస్ట్రేషన్ (10574/2014) ఏ విధంగా చేశారని ప్రశ్నించారు. ఎక్స్ సర్వీస్ మెన్ భూమిని నిబంధనల విరుద్ధంగా ఎమ్మెల్సీ తండ్రి& పిఏ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్న ఎమ్మెల్సీ సుంకరి రాజు మళ్లీ ఏవిధంగా 2021 అప్పటి కలెక్టర్ శ్వేతా మహంతి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సీసీఎల్ఏ గెస్ట్ హౌస్ భూమికి ఎన్ఓసి కోసం లెటర్ రాయడం (Lr.no:E5/ MDL/E1/3113/ 2014,Dt17.6.2021) హాస్యాస్పదం అన్నారు. సర్వే నెంబరు 166 /23 ఎమ్మెల్సీ గెస్ట్ హౌస్ భూమి నందు కాంపౌండ్ వాల్, గెస్ట్ హౌస్ నిర్మాణానికి ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేవని (79/ఆర్.టి.ఐ/ఎం సి /డి ఎం/2021)మున్సిపల్ అధికారులు స్పష్టం చేసిన చర్యలు శూన్యం అని అధికారుల తీరును తప్పుపట్టారు. అదేవిధంగా ఈ గెస్ట్ హౌస్ పూర్తి విస్తీర్ణం 3.05 ఎకరాలు ఉండాలి కానీ పక్కనే ప్రభుత్వ స్థలాన్ని దాదాపు 30 గుంటలు ఆక్రమించుకొని (3.75 ఎకరాలు) దర్జాగా అనుభవిస్తున్న రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు అంతేకాకుండా 2014 అక్రమ రిజిస్ట్రేషన్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తన అధికారాన్ని వినియోగించుకొని చేసుకోవడం కాకుండా 2023 వరకు పలుసార్లు ఎన్వోసీ కోసం ప్రయత్నించిన కానీ రెవెన్యూ అధికారులు చట్టవిరుద్ధంగా ఎక్స్ సర్వీస్మెన్ భూమి అమ్ముకున్నందుకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు ఎక్స్ సర్వీస్మెన్ హెన చక్రవర్తి నుంచి ప్రభుత్వ ఉద్యోగి అయిన సుబ్బరాజుకి ఏ విధంగా జిపిఏ ద్వారా రంగారెడ్డి జిల్లా ఎస్ఆర్వో రిజిస్ట్రేషన్ (10277/2012)చేశారని ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రజా ఆస్తులు కాపాడుతామని, గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు కబ్జాలపై చర్యలు తీసుకుంటామని ప్రకటించిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తండ్రి సుంకరి ఆంజనేయులు గెస్ట్ హౌస్ అక్రమ రిజిస్ట్రేషన్, ఎన్వోసీ లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన ఎస్ఆర్ఓ(1510) పైన విచారణ జరిపి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎన్వోసీ సాంక్షన్ చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసిఎల్ఏ, మేడ్చల్ కలెక్టర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎలాంటి అనుమతులు లేకుండా కాంపౌండ్ వాల్ ,గెస్ట్ హౌస్ నిర్మించుకొని దర్జాగా అనుభవిస్తున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గెస్ట్ హౌస్ లో 30 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సి రాజు తండ్రి సుంకరి ఆంజనేయులు వారి పీఏ భరత్ గౌడ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని %a% ప్రభుత్వ భూమిని అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ కబ్జాపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాల వినియోగించాలని, బిఆర్ఎస్ నాయకులకు కబ్జాల బాగోతం, అధికార దుర్వినియోగానికి ఎమ్మెల్సీ సుంకరి రాజు గెస్ట్ హౌస్ నిదర్శమని, దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా మహిళ ప్రముఖ అమలేశ్వరి, జిల్లా కోశాధికారి కృష్ణారెడ్డి, జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు కాశి, ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, సెక్రెటరీ అరుణ్ రావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ముఖేష్ గౌడ్, బాబన్న, శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు.

## కొలను హనుమంత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న పార్లమెంటరీ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే దిశలో అవలంబించాల్సిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, 131 డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో శ్రీ ఓంకారేశ్వర శివ వీరాంజనేయ స్వామి గణపతి సహిత నవగ్రహ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో డివిజన్ కార్పొరేటర రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవాబ్, సుంకరి చందు, ఆలయ కమిటీ అడ్వైజర్ పెద్ద బాల అంజన్న గౌడ్, చైర్మన్ దొంతి శ్రీనివాస్ గౌడ్, డి. చంద్రశేఖర్ గౌడ్, పుల్లారెడ్డి, రాజలింగం గౌడ్, శ్రీనివాస్ గుప్తా, వీరేష్, సత్యనారాయణ గుప్తా, కథలప్ప, విజయ్ తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సొంటిరెడ్డి పునారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలకు టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సొంటి రెడ్డి పున్నారెడ్డి అమ్మవారిని ప్రార్థించుకున్నట్లు వివరించారు.

## అనాధ శవానికి దహన సంస్కారాలు



**అల్వాల్, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిర్మాణంలో ఉన్న భవనంలో ఉండే అనాధ ఇందర్ కుమార్ గుంగాలే (50) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత 25 సంవత్సరాల నుండి అల్వాల్లో నివసిస్తున్న అనారోగ్యంతో మరణించడంతో అనాధ శవాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు పి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దహన సంస్కారాలు చేశారు. అల్వాల్ లోని స్వర్గధాంలో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బాలసుధన్, అంజయ్య, తాజిందర్ కౌర్, మరియు సంజయ్ పండిట్, భరత్ శర్మ, తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**అల్వాల్, ఫిబ్రవరి 20( నినాదం న్యూస్):** అల్వాల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో అల్వాల్ వెంకటేశ్వర పార్క్ పోలీస్ స్టేషన్ ఎదురుగా వృద్ధులకు 55 సంవత్సరాల పైబడిన వారికి ఉచిత వైద్య చికిత్స కార్యక్రమం నిర్వహించారు. జనరల్ బిపి షుగర్ వాటికి చికిత్స లు జరిపి ఉచితంగా మందులు అందజేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ సౌందర్య షన్ జి సుదర్శన్ రావు, కేశవరావు ,శ్రీనివాస్ ,రామచంద్ర, పాల్గొన్నారు.

## మల్కాజిగిరి సర్కిల్‌లో శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాలి

● కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని సిబ్బందిని పెంచి శానిటేషన్ వ్యవస్థను మెరుగుపరచాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాల్గొని పలు సమస్యలపై గల మెత్తారు. గౌతమ్ నగర్ డివిజన్ తో పాటు సర్కిల్లో ఉన్న ఆరు డివిజన్లలో శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. సిబ్బందిని పెంచి శానిటేషన్ సమస్యను మెరుగుపరచాలని మేయర్‌ను కోరారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



● కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)** : దేవాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్న అన్నదాన కార్యక్రమం భక్తులు ఆకలితో ఉన్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించాలని గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ పరిసరాలలో వెలిసిన షణ్ముఖపురంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నం వడ్డించారు.

## ఘనంగా యాదయ్య వర్ధంతి



**మహేశ్వరం, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)** మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు సర్దార్ సిరిపురం యాదయ్య 14 వ వర్ధంతి సందర్భంగా వారి త్యాగాన్ని స్మరించుకుంటూ మహేశ్వరం నియోజకవర్గం కంటేస్టేడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి కొత్తపెట్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని సిరిపురం యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిలివేరు వెంకట్ కుమార్, ప్రకాష్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్, దుసకంటి రవి, చమకూర రాజు, శ్యామ్ సుందర్ గౌడ్, కె వి గౌడ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఎల్లమ్మ, కొండ పోచమ్మ, మైసమ్మ, చిత్తారమ్మ, నాగదేవత విగ్రహ ప్రతిష్ట వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** గాజులరామారం డివిజన్ మెట్ కాని గూడా రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ, కొండపోచమ్మ, మైసమ్మ, చిత్తారమ్మ, నాగదేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఫిబ్రవరి 19 సోమవారం నుండి భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండవ రోజు మంగళవారం ఆవాహిత కలశ మండప పునః పూజ, నూతన యంత్ర విగ్రహాలకు పంచగవ్య పంచామృత అభిషేకం, ఆవాహిత మండప దేవత హెూమం, దేవీ హెూమం, జలాధివాస హెూమం, దాన్యాది వాస హెూమం, జీవచైతన్య సిద్ధి కొరకు ధన్యాదివాసం హారతి వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ నిర్వహించారు. సాయంకాలం మండపారాధన, యంత్ర విగ్రహాలకు మహాస్నపనం, రుద్ర హెూమం, గృహతాధి వసం, పుష్య ఫలాది వసం, న్యాస విధానం, రాజోపచ్చరములు, షయానివాసం, హారతి తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్ పి యాదగిరి యాదవ్ పి అంజి యాదవ్ పర్స శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

● డిసికి వినతిపత్రం అందజేసిన కాలనీ సంక్షేమ సంఘం



**అల్వాల్, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** తమ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలంటూ తమ కాలనీ గురించి పట్టించుకునే నాధుడే లేదంటూ పాలకులు గాని అధికారులు సాయిబాబా నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆరోపించారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి సాయిబాబా నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు డి సి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు.తమ కాలనీలో రోడ్డు ఆక్రమణల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సాయి బాబా నగర్ కాలనీని గుర్తించే అధికారులు గానీ పాలకులు గాని లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రస్తుతం కాలనీలో అక్యుపెన్సి ప్రకారం సరిపోవడం లేదని, ఎక్కడో చోట డ్రైనేజీ పొంగిపొరులుతుందని, రేమొడ్లింగ్ చేసే అవసరం ఉన్నదని తెలిపారు, కాలనీలో నివాసితులు తమ ఇండ్ల ముందు ర్యాంపులు, చెట్ల కోసం ఇనుపకంచెలతో నిర్మాణాలు చేపట్టడంతో ఆక్రమణకు గురైన రోడ్లు ఇరుకుగా మారి కార్లు ప్రయాణించడానికి కానీ, నిలపడానికి కాని ఇబ్బందుల అవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. కాలనీలో అంతర్గత రోడ్లు సరిగా లేవని వెంటనే సిసి, బీటీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. కాలనీలోకి గత 10 రోజుల నుండి మంచి నీరు రాక నీటి సమస్య తీవ్రతరమైందని సంబంధిత జలమండలి అధికారులకు విన్నవిస్తే ఏవో సాకులు చెప్పి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి శుక్రవారం వారాంతపు సంత వలన రోడ్డు ఇరుకుగా తయారై ఇబ్బంది అవుతుందని, దీని వలన ప్రతి శుక్రవారం నరకం అనుభవిస్తున్నామని వాపోయారు. కాలనీలోని నిర్మాణాలలో వాణిజ్యపరమైన హాస్టళ్లు, వివిధ రకాల కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా తమ కాలని పై అధికారుల, పాలకుల దృష్టి సాధించడం లేదని, ఇకనైనా తమ కాలనీ పై దృష్టి పెట్టి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని పత్రికా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీధర్, కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే సంజీవరెడ్డి, జనరల్ సెక్రెటరీ సమ్మిరెడ్డి, శాలివాహన్, వరుణ్ కుమార్, సత్యనారాయణ, సుభాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ విజయ సంకల్ప్‌యాత్రకు భారీగా తరలిరండి

● బిజెపి రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్)** ఈ నెల 23న బిజెపి భారత్ వికసిత్ సంకల్ప్ యాత్ర కు పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ గా తరలి రావాలని బిజెపి రాష్ట్రా నాయకులు పులిమామిడి రాజు పిలుపునిచ్చారు. విజయ సంకల్ప యాత్ర 23న సాయంత్రం సంగారెడ్డి, పటా న్చెరు నియోజకవర్గాలకు సంబంధించి సన్నాక సమావేశం సంగారెడ్డి బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ మోదీ విజయ సంకల్ప రథ యాత్ర 23వ తేదీ సాయంత్రం ముత్తంగి చేరుకుంటుందని 24వ తేదీ ఉదయం 11 గంటలవరకు రుద్రారం గణేష్ గడ్డ నుండి కంది మీదిగా సంగారెడ్డి లో ప్రవేశిస్తుందన్నారు. అనంతరం ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ చౌక్ వద్ద సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాగతం తెలపాలన్నారు. కార్యక్రమానికి దాదాపు 7000 వరకు ప్రజలు హాజరు కానున్నట్లు తెలిపారు. విజయం సాధిద్దాం అనే నినాదంతో వికసిత్ భారత్ కోసం మూడో సారి మోదీని గెలిపించడం కోసం ఈ విజయ సంకల్ప యాత్రను విజయ వంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి రఘునందన్ రావు, సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్, యాత్ర ప్రముఖ్ పులిమామిడి రాజు, ప్రభారీ దారం గురువారెడ్డి, పటాన్చెరు అసెంబ్లీ ఇంచార్జ్ దిలీప్ నాయక్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్. జిల్లా ప్రధాన కార్యదర్శులు కొల్కూరి రాజశేఖరరెడ్డి. ఓదెల మాణిక్ రావు, యాత్ర కో-కన్వీనర్ మురళీధర్ రెడ్డి,నెమలి కొండ హరీష్ మరియు మండల అధ్యక్షులు, పదాది కారి రాజు గౌడ్, కోవూరి సంగమేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ పవన్, సెక్రెటరీ రాకేష్ ఠాకూర్, ఎస్సి మోర్చా అధ్యక్షులు యశ్వంత్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

### శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్టలో పాల్గొన్న మేయర్





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప లో శివాలయం వద్ద శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ట పూజా కార్యక్రమంలో మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 31,33వ డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, ముత్యాలు, బిఆర్ఎస్ అనుబంధ కమిటీల సభ్యులు,సీనియర్ నాయకులు దశరథ్,కుమార్ రెడ్డి,స్థానిక నాయకులు శ్రీనివాస్,నాయక్,మహిళా నాయకులు స్వర్ణకుమారి,సరస్వతి,స్వరూప,ఇతర ముఖ్య నాయకులు, కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టి వెంకన్నకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

- ఆదివాసి అధ్యక్షులు పాయం రమేష్



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 20 నినాదం న్యూస్**

2009 సంవత్సరం నుండి గత 15 సంవత్సరాలుగా మూడు దాపాలుగా కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంట్ ఎంపీ టికెట్ ఒకే సామాజిక వర్గానికి చెందిన లంబాడ వారికి ఇవ్వడం ఆదివాసి సమాజాన్ని అణచివేసే ఆదివాసి సమాజ మనోభావాలు దెబ్బతీయడమే దొరణిలో ఉన్నందున ఆదివాసి అధ్యక్షులు పాయం రమేష్ మీడియా మిత్రులతో ఓ ప్రకటనలో మాట్లాడుతూ ములుగు పినపాక భద్రాచలం ఇల్లందు మహబూబాద్ డోర్నకల్ నర్సంపేట అన్ని నియోజకవర్గాలలో ఆదివాసీల జనాభా 571215 లక్షల ఓటర్లను కలిగి ఉన్న అంతేకాకుండా ఆదివాసి నలుగురు ఎమ్మెల్యేలను భారీ మెజార్టీతో గెలుపొంది ఉన్న ఈసారైనా మహబూబాద్ ఎంపీ టికెట్ ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన ఎట్టి వెంకన్నకు టికెట్ ఇచ్చి తీరాలని కాంగ్రెస్ పార్టీని వేడుకుంటున్నాం ఒకవేళ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వలేకపోతే ఆదివాసి ఆదివాసి ఓట్లు చిలి బిఆర్ఎస్ లేదా బిజెపి గెలిచే అవకాశం ఉందని ఆదివాసి అభ్యర్థికి టికెట్ ఇవ్వకుండా లంబాడి అభ్యర్థికి టికెట్ ఇచ్చినట్లయితే కాంగ్రెస్ పార్టీ గెలిచే మహబూబాబాద్ ఎంపీ గెలిసే స్థానాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు సమాజం ఐక్యతతో ఉండి కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే ప్రమాదం ఉన్నది కనుకనే ఆదివాసీలకు టికెట్ ఇచ్చి తీరాలని. ఒక మంత్రి నలుగురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఒకరు మాజీ ఎమ్మెల్యే ఉండి కూడా టికెట్ ఇవ్వకపోతే ఆదివాసి సమాజం మొత్తం అణచివేతకు గురిచేసిన దానిలో మొదటి వరుసలో ఆదివాసి ప్రజాప్రతినిధులే ఉంటారని ఎట్టి వెంకన్నకు టికెట్ ఇవ్వకపోతే ఎంతటి ఉద్యమానికైనా మేము సిద్ధంగా ఉన్నామని అభ్యర్థులను ఆదివాసి గూడెంలోకి రానివ్వమని లంబాడాలు ఆదివాసి గూడెంలోకి 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోకి వస్తే లంబాడ అభ్యర్థులను తరిమికొట్టాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపునిస్తుంది ఆదివాసి సంఘాలు ఏకమై ఉద్యమిస్తానని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

## పోటాపోటీగా జరిగిన ముత్యాలరావు కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు

- ఏకగ్రీవంగా ఎన్నికైన జూలకంటి జయశ్రీ, కృష్ణాదేవి



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 20(నినాదం న్యూస్):** నేరేడ్‌మెట్ జెజె నగర్ ముత్యాలరావు కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు మంగళవారం మహా బోధి ఫంక్షన్‌హాల్‌లో రెండు ప్యానల్స్ నుండి పోటాపోటీగా ఎన్ని కలు జరిగాయి. ఈ ఎన్నికలను అధికారి నాగేశ్వరరావు సమక్షంలో జరిగా యి. ఎన్నికలలో రెండు ప్యానెల్స్ పోటీ పడగా ఎం హెచ్ ఎస్ మెంబర్స్ ప్యానల్ నుండి పదిమంది సభ్యులు గెలుపొందగా, మరో ప్యానెల్ నుండి ఒక సభ్యుడు గెలుపొందారు. గెలుపొందిన సభ్యులలో జులకంటి జయశ్రీ, కృష్ణ దేవి బండ, లు ఏకగ్రీవంగాఎన్నిక కాగా, సభ్యులు డి రామ్, వై కొండలరావు, లక్ష్మీనారాయణ రెడ్డి, కె వెంకటేష్, అలుగుల రాధ, పి వేలు, కె ఉమేష్, ఆల పూల, బాలకృష్ణ లు గెలుపొందారు. అనంతరం గెలుపొందిన సభ్యులకు ఎన్నికల అధికారి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ మెంబర్స్‌కు అందుబాటులో ఉంటూ, అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

# శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

**సత్తుపల్లి, ఫిబ్రవరి 20 నినాదం (న్యూస్):** జన్మించిన గ్రామంలో జగదభి రామునికి ఆలయం కట్టించడం పూర్వజన్మ సుకృతమని హైకోర్టు సీనియర్ న్యాయవాది, సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి వాసి దాసరి జైపాల్ రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు అన్నారు. సోమవారం రుద్రాక్షపల్లిలోని వారి గృహంలో జైపాల్ రెడ్డి , శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 65 యేండ్లనాటి రాముని ఆలయం శిథిలావస్థకు చేరి స్లాబు పడిపోతున్న నేపథ్యంలో గ్రామస్తుల కోరిక మేరకు సొంతంగా సుమారు 20 లక్షలు వెచ్చించి ఆలయ పునరుద్ధరణకు పూనుకున్నామన్నారు. గ్రామంలో కొందరు సహకరించకపోగా ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకించారన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని దీక్షతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టడమే గాక మరో నాలుగైదు రోజుల్లో ప్రతిష్టించేందుకు అలయ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయన్నారు. నిర్మాణానికి అయ్యే ఖర్చు కాకుండా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలకు మరో రూ.20లక్షలు ఖర్చు పెట్టనున్నట్లు వారు తెలిపారు. దాతలెవరైనా ముందుకొచ్చి ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని వారు కోరారు. ఇదిలా ఉంటే 20 యేండ్ల క్రితం తమ ఇంటిపక్క శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయించి కొంత



డబ్బు ఏర్పాటు చేసినప్పటికి నిర్మాణాన్ని ఎవరూ పట్టించుకోలేదన్నారు. సుమారు రూ. 50 లక్షల విలువ చేసే స్థలాన్ని శ్రీవేంకటేశ్వరుని గుడి నిర్మాణం కోసం భూమి విరాళం ఇవ్వడమేగాక మరో రూ.50లక్షలు గుడి నిర్మాణానికి వెచ్చించామన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు ప్రపంచానికి ఆదర్శమూర్తి అయిన రాముడ్ని భద్రాచల రాముని విగ్రహాల మాదిరిగా సొంతూరు అయిన రుద్రాక్షపల్లిలో ప్రతిష్టించుకొనే అదృష్టం కలగడం గతజన్మ పుణ్యఫలమని దంపతులు అన్నారు.

ఈనెల 24న శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రతిష్ట

ఈనెల 22 నుంచి 24 వరకు శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రతిష్ట మహోత్స కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రధానాచార్యులు శ్రీ దివి బాలాజీ రంగాచార్యస్వామి వారి రుత్వికుల బృందం వారిచే ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్మాణ కర్తలు దాసరి జైపాల్ రెడ్డి, శ్రీలక్ష్మీరెడ్డి దంపతులు తెలిపారు. 22వ తేదీ (గురువారం) ఉదయం 9గంటల ఆచార్య స్తుతి, గోపూజ, తులసి పూజతో పూజా కార్యక్రమాలు ప్రారంభమై 24వ తేదీ (శనివారం) ఉదయం 11:46 ని.లకు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు పలు పూజా కార్యక్రమాల నడుమ అత్యంత భక్తిప్రపత్తులతో జరిగే శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో రుద్రాక్షపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసీతారామచంద్రుల కృపకు పాత్రులు కాగలరని దంపతులు కోరారు. ప్రతిష్ట మహోత్సవాలకు సంబంధించి కరపత్రాలను అవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతిష్ట కార్యక్రమ వలంటీర్లు సక్రూ, దేశ్బాబు, హలాపత్ అర్జున్, అంగోతు మధు, అంగోతు భాగ్యరాజు, ఏడుకొండలు, నవీన్, ఆనంద్, భాస్కరరావు, సుధీర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## గ్రావెల్ పోశారు వాటర్ క్యూరింగ్ మరిచారు





- కల్వర్టుల తూములు మట్టిలో కప్పిపుచ్చాయి
- సదర్ కాంట్రాక్టర్ నామమాత్రంగా మరమత్తుల పనులు

**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 20 నినాదం న్యూస్:** మర్కోడు రేగళ్ల రోడ్డు మార్గానికి ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిధులు మంజూరు కాగ సదరు కాంట్రాక్టర్ దక్కించుకొని పనులు నిర్వహించినప్పటికీ సరైన క్యూరింగ్ లేకపోవడంతో రహదారికి తాత్కాలిక మరమ్మతులు గ్రావెల్ పోసి వాటర్ క్యూరింగ్ మరిచారు నిత్యం అటువైపు వెళు తున్న వాహనదారులు మేడారం వెళ్లే భక్తులు వాహనాల్లో వెళ్తుంటే దుమ్ము ధూళి పడుతూ మనిషిని కమ్ముకపోతుంది వాహనాలు గుట్ట మీద నుంచి ఎక్కాలంటే సరైన మొరం మట్టి పోయనప్పటికీ వాటర్ క్యూరింగ్ లేకపోవడంతో వెహికల్స్ దిగబడుతు బండి చక్రాలు జారిపోతున్నాయి ఆదమరిస్తే అంతే సంగతులు అన్న చందంగా వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు గత ఏడాది కల్వర్టుల కాడ తూములు వేసి గ్రావెల్ పోసినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో వరదకు రహదారి కొట్టుకపోయి గండి పడింది మళ్లీ తూములు వేసి గ్రావెల్ పోసినప్పటికీ మట్టిలో కప్పిపుచ్చాయి ఆ యొక్క కల్వర్టు గండి వద్ద తూములో నుంచి వరద నీరు పోవడానికి తూములు కనపడడం లేదు మట్టిలో తూములు కూరుకపోయాయి మళ్లీ వరద వస్తే నీరు రహదారిపై నుంచి వరద నీరు పోతూ గండి తెగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది సదర్ కాంట్రాక్టర్ నామమాత్రంగా పనులు నిర్వహించడంతో కండ్లకు కనబడుతుంది ఈ విషయమై సంబంధిత కాంట్రాక్టర్ ను వివరణ కోరగా వాటర్ క్యూరింగ్ నా పని కాదు నిధులు వచ్చిన కాడికి నేను పని చేశానని సంబంధిత ఏఈ ఎవరు అని అడిగిన ఎవరో నాకు తెలియదని పొంతన లేని సమాధానం ఇచ్చారు ఈ విషయమై ఆర్ అండ్ బి సంబంధిత రహదారి శాఖ అధికారులను వివరణ కోరగా ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ పొంతన లేని సమాధానం చెప్పారు.

## శ్రీ నంది మేడారం జాతరను విజయవంతం చేయండి



**ఇల్లందు,ఫిబ్రవరి20(నినాదం న్యూస్):** పట్టణంలోని జెకె కాలనీ సంజయ్ నగర్ శ్రీ నంది మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులు విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ దేరంగుల పోశం కోరారు.మంగళవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఇల్లందులో మేడారంగా ప్రసిద్ధి చెందిన సంజయ్ నగర్ శ్రీ నంది మేడారం సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద నేటి నుంచి 24 వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జాతర ప్రధాన పూజా కార్యక్రమంలోని మొదటి ఘట్టమైన సారక్క సాయంత్రం ఏడు గంటల సమయంలో గద్దలకు చేరుకోవడంతో మొదటి రోజు పూజ ప్రారంభమవుతుందన్నారు.22న సాయంత్రం 8 గంటలకు సమ్మక్క గద్దలకు చేరుకుంటుందని మరుసటి రోజు గద్దపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.జాతరను భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని వనదేవతల ఆశీర్వాదాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గండు వెంకటస్వామి,దుర్గా ప్రసాద్,శ్రీనివాస్, మల్లేష్,సాంబశివరావు, నాగేశ్వరరావు, రాములు, ఎల్లయ్య, శ్రీనివాస్,సంతోష్, సాయి,విజయ్, రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## జీవో రాష్ట్ర సంఘ అధ్యక్షులుగా ఎన్నిక హర్షం



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 20 నినాదం న్యూస్:**

ఉద్యమాల ఉప్పెన.. నిరంతర సాధన.. ఉద్యోగుల గొంతుక, ఖమ్మం జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్ర టీజీవో సంఘానికి అధ్యక్షునిగా ఎన్నికైన ప్రియతమ నాయకుడు ఏలూరి శ్రీనివాసరావు అన్నకీ ఆళ్లపల్లి ఎంపీవో బత్తిన శ్రీనివాసరావు హృదయ పూర్వక హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలోని అందరి ఉద్యోగుల ఆదాభిమానులతో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని. ఉద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకు కృషి చేస్తారని ఆకాంక్షిస్తూ రాష్ట్ర తెలంగాణ మండల పంచాయతీ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు అసెంబ్లీ వచ్చి హర్షం వెలుగుచ్చారు ఈ కార్యక్రమంలో తోట తులసి రామ్ దండాల రామారావు భూపాలపల్లి జిల్లా నాయకులు ఎం శ్రీను నాగరాజు ఉపేందర్ లక్ష్మయ్య భూక్య శ్రీను వలి గాంధీ గుంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ సుడిగాలి పర్యటన







- నూతనంగా ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు
- పలు గ్రామాలలో సిసి, ఫార్మేషన్ రోడ్లకు భూమిపూజ

**రాయికోడు ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మండల కేంద్రమైన రాయికోడ్ తోపాటు పలు గ్రామాలలో మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా సింగీతం, కుసునూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రాయికోడ్ చౌరస్తా, చిన్నాపూర్ గ్రామంలో రెండున్నర కోట్ల రూపాయలతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలకు శంకుస్థాపన గావించగా, 30 లక్షల రూపాయలతో ఖర్చల్ సబ్ స్టేషన్ నుండి బొగులంపల్లి ప్రాజెక్ట్ వరకు, ఫార్మేషన్ అండ్ బట్టల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన గావించగా, యూసుపూరు గ్రామం నుండి ధర్మపుఆర్ గ్రామం వరకు, ధర్మాపూర్ గ్రామం నుండి రాయికోడ్ గ్రామం వరకు, 70 లక్షల రూపాయలతో అల్లాపూర్ గ్రామం నుండి శంషుద్దీన్ పూర్ గ్రామం వరకు, రాయికోడ్ చౌరస్తా నుండి రాయికోడ్ వరకు, ఫార్మేషన్ మరియు బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనరసింహ మాట్లాడుతూ నిరుపేదలకు అన్ని విధాల వైద్య సేవలు అందించడం కొరకే సంగీతము మరియు రాయికోడు చౌరస్తాలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకే రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అందులో భాగంగానే పలు గ్రామాలకు ఫార్మేషన్ మరియు మెటల్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శంకు స్థాపనగా గావించా మన్నారు. రాయికోడ్ మండలంలోని అన్ని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని హామీని ఇచ్చారు. రాయికోడ్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులతో కొద్దిసేపు మంత్రి మాట్లాడారు ఉపాధ్యాయులు విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర రావు, జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, జహీరాబాద్ ఆర్డిఓ రాజు, ఎంపీపీ అధ్యక్షులు మమత అశోక్, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ప్రభాకర్, మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఎంపీటీసీ మొగులప్ప, తాజా మాజీ సర్పంచులు కేదార్నాథ్ పాటిల్, రాధిక సతీష్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుభాష్ పాటిల్, శాంత కుమార్, ప్రవీణ్ కుమార్, శశికాంత్ పాటిల్, ఆర్ రాజ్ కుమార్, రఫీక్ ,వినయ్, భీమేష్, జ్ఞానేశ్వర్ ,హనుమ గౌడ్, వెంకట్రెడ్డి, నవీన్ కుమార్, విట్టల్ రెడ్డి ఒగ్గుశ్రీనివాస్ రాజశేఖర్ గౌడ్, డీలర్,సంగయ్య, బక్కప్ప, శివారెడ్డి, రాజ్ మహమ్మద్, ఆలీ ముద్దిన్,తులసీదాస్ సంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలి

- బుదేర నుండి సిరూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 80 కోట్లు మంజూరు
- పార్టీల కతీతంగా రైతులు సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలి
- రెండు కోట్ల 16 లక్షలతో ఎత్తిపోతల పథకం గ్రావిటీ కెనాల్ పనులు ప్రారంభం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర్ రాజనర్సింహా

**రాయికోడు, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఎత్తిపోతల పథకానికి రైతులందరూ కలిసి సద్వినియోపరుచుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆయకట్టు రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం రెండు కోట్ల 16 లక్షల రూపాయలతో మండల పరిధిలోని బొగ్గులంపల్లి ఎత్తిపోతల పథకం అదనపు గ్రావిటీ కెనాల్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాల కోసమే ఈ ఎత్తిపోతల పథకం ప్రారంభించామన్నారు. 12 సంవత్సరాల క్రితం తాను ఉప ముఖ్యమంత్రి ఉన్న టైంలో 18 కోట్ల రూపాయలతో ఈ పనులు మంజూరు చేశామన్నారు. 12 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఈ యొక్క పథకమును పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు చేరింది అని విమర్శించారు. కొన్ని మోటార్లు కూడా దొంగలు ఎత్తుకెళ్లారని గుర్తు చేశారు. రైతుల శ్రేయస్సు కొరకే తిరిగి ఎత్తిపోతల పథకం నడపడానికి వీలుగా మండలంలోని ఆరు గ్రామాలకు చెందిన 1250 మంది రైతులు 26 ఎకరాల



పంట పొలాలకు సాగు నీరు అందించడానికి ఈ యొక్క పథకం ఉపయోగ పడుతుందన్నారు. ఆధారంగా అవసరమైన రెండు కిలోమీటర్ల పైప్ లైన్ నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్టీలకతీతంగా రైతులందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని



కమిటీని ఎన్నుకోవాలన్నారు. తనకు ఆహ్వానిస్తే ఎన్నికకు ముందు తాను కూడా సమావేశానికి హాజరవుతాను అన్నారు. 80 కోట్ల రూపాయలతో త్వరలోనే బుదేర నుండి శిరూర్ వరకు మంజీర పరివాహక గ్రామాల మీదుగా ఆర్ అండ్ ద్వారా డబుల్ రోడ్డు ను నిర్మించనున్నట్లు చెప్పారు. దీని ద్వారా సింగూర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ గ్రామాలు పర్యాటకంగా, రిసార్ట్స్ పరంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోపరుచుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర రావు, జిల్లా పరిషత్ సీఈవో జానక్ రెడ్డి ఇరిగేషన్ ఎస్సీ మురళీధర్, జహీరాబాద్ ఆర్ డి ఓ రాజు, ఎంపీపీ అధ్యక్షురాలు మమత అశోక్, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మాజీ జెడ్పిటిసి, ప్రముఖ న్యాయవాది జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ప్రభాకర్, కర్చల్ ఎంపిటిసి నవనీత విష్ణువర్ధన్ రెడ్డి, ఇందూరు ఎంపీటీసీ వీనారాణీ మహంకాళి, తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి బాబు కుమార్, సి డి సి మాజీ చైర్మన్ శశికాంత్ పాటిల్, పలువురు నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే



**యాదాద్రి భువనగిరి బ్యూరో, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
రాబోయే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన ఇంటర్మీడియట్, విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులతో రాబోయే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు తీసుకోవాల్సిన చర్యలను, బాధ్యతలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 28 నుండి వచ్చే మార్చి 16 వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబడుతున్నందున జిల్లాలో 30 పరీక్షా కేంద్రాల ద్వారా మెదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 12,559 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, ఉదయం 9.00 గంటల తరువాత విద్యార్థులను పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించబడరని తెలిపారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని తెలిపారు. వచ్చే మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించబడతున్నాయని, మొత్తం 51 పరీక్షా కేంద్రాల ద్వారా 9402 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులు సమన్వయంతో దిగ్విజయంగా పరీక్షల నిర్వహణను పూర్తి చేయాలని, పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండరాదని, త్రాగునీరు, టాయ్లెట్స్, ఫ్యాన్స్, వెలుతురు, తగిన వసతులు ఉండాలని, ప్రాథమిక చికిత్సతో పాటు వైద్య బృందాలు అందుబాటులో ఉండాలని, పరీక్షా కేంద్రాలలో తగినంత ఫర్నీచర్, సిసి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఆర్.టి.సి. బస్సులు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను పరీక్షా సమయం కంటే ముందుగానే తీసుకువచ్చేలా ప్లాన్ చేసుకోవాలని, బస్సుల ఫిట్నెస్ చెక్ చేసుకోవలని, రవాణా సదుపాయం లేని ప్రాంతాలలో విద్యార్థులను తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్మార్ట్‌ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలను పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని తెలిపారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను క్లోజ్డ్ వెహికిల్లో తరలించే విధంగా విద్యాశాఖ, తపాల శాఖ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.... అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తామని, పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలులో వుంటుందని, పరీక్షా సమయంలో జిరాక్సు కేంద్రాలు మూసివేసేలా చర్యలు తీసుకుంటామని, నిబంధలన అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, భువనగరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు..

- కోదాడ పట్టణ అభివృద్ధిపై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి సమీక్ష..
- కోదాడ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు..
- కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణ అభివృద్ధి పనులపై భారీ నీటి పారుదల,సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి మంగళవారం హైదరాబాదులో మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ పురపాలక సంఘంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీయుఎఫ్ఐడిసి) ద్వారా 20 కోట్ల రూపాయలు, అమృత్ పథకం ద్వారా మంచినీటి సరఫరాకు 25 కోట్ల రూపాయలు, శ్రీరంగాపురం, బాలాజీ నగర్ నందు రెండు అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్లు నిర్మించుటకు 2 కోట్ల 86 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈనెల 23న మంజూరైన నిధులకు చేపట్టవలసిన పనులకు సంబంధించి శంకుస్థాపనకు తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పట్టణభివృద్ధికి అవసరమైనన్ని నిధులు మంజూరు చేయిస్తానని మంచి ప్రణాళికతో అభివృద్ధి చేయాలని మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీల, కమిషనర్. రమాదేవి, పబ్లిక్ హెల్త్ డి.ఈ.ఈ రమాదేవి లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో అన్నపాసన వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
మండలంలోని పాలెంతండా అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అన్నప్రాసన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జ్ఞానేశ్వరి చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సుజాత , ఆయా చాంది, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తిని సేవ రూపంలో కొనసాగించడం అభినందనీయం

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
కామ్రేడ్ నంద్యాల శ్రీనివాస రెడ్డి పోరాట స్ఫూర్తిని వారి కుమారులు నంద్యాల వేణుధర్ రెడ్డి, నంద్యాల కృపాకర్ రెడ్డి సేవ రూపంలో కొనసాగించడం అభినందనీయమని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసనసభ్యులు, సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ నంద్యాల శ్రీనివాస్ రెడ్డి గారి ఐదో వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్ర నగర్ లో వారి కుమారులు డాక్టర్లుగా కొనసాగుతున్నటువంటి నంద్యాల శ్రీనివాస రెడ్డి మనుమరాళ్ళైనా డాక్టర్ నంద్యాల చరిత , డాక్టర్ నంద్యాల సృజన సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ ఎన్ ఎస్ ఆర్ సాయుధ పోరాటం లో రాజీలేని పోరాటం నిర్వహించి జైళ్ళ జీవితం గడిపి తిరిగి వచ్చి మళ్ళీ అదే ప్రజల కోసం జరిగిన ప్రజా పోరాటంలో పాల్గొని శాసనసభ్యులుగా ఎన్నికై నల్గొండ జిల్లా ప్రజానీకం ఎదురుకుంటున్న సమస్యలను అసెంబ్లీ లో లేవనేత్తి వాటి పరిష్కారం కోసం నాటి ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి వాటిని సాధించిన తీరు ప్రజా పోరాటాలు నిర్వహించే వారికీ ఆదర్శం అని పేర్కొన్నారు. వారి కుమారులు కూడా ఈ రోజు ప్రజా సేవకు ఉపయోగ పడే కార్యాలయ నిర్మాణం కు సహకరిస్తూ ఇటువంటి ఉచిత మెడికల్ క్యాంప్ లు పెట్టడం అభినందనియమన్నారు.

# మాక్ డ్రిల్ పరిశీలన



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
పెట్రోలియం గ్యాస్ పైప్ లైన్ నిర్వహణ ప్రమాదాల నివారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా ఇంధన సంస్థలు హిందుస్థాన్ పెట్రోలియం, గెయిల్ ఇండియా లిమిటెడ్, పిఐఎల్ పెట్రోలియం సంస్థ ఆధ్వర్యంలో సూర్యాపేట మండలం కేసారం గ్రామ శివారులో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు. వ్యవసాయ, రోడ్డు, బోర్వెల్ పనులకు సంబంధించి తవ్వకాల సమయంలో ఇంధన పైప్ లైన్లు లీక్ కావడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నదని తెలిపారు. దీనిపై సంస్థలు పూర్తి నిఘ ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పి ఐ ఎల్ సంస్థ ప్రతినిధులు కిషోర్, దుర్గాప్రసాద్ ,యోగేష్, వెంగళరావు ఇతరులు పాల్గొన్నారు.

# అన్ని పథకాల యూనిట్ల గ్రౌండింగ్‌ను మార్చి నాటికి పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**




**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న అన్ని పథకాల యూనిట్ల గ్రౌండింగ్ ను మార్చి నాటికి పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ లు ప్రతినెల ప్రభుత్వ శాఖల సహకారంతో కనీసం ఒక ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. సామాజిక భద్రత పథకాల అమలలో ఇంకా పురోగతి తీసుకురావాలన్నారు. బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసి అన్ని ప్రభుత్వ పథకాల యూనిట్లు మార్చినాటికి గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రాధాన్యత రంగం కింద విద్యా రుణాలను ఇంకా పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా 2024- 25 సంవత్సరాలకు సంబంధించి 12,835.58 కోట్ల రూపాయలతో రూపొందించిన వనరుల ఆధారిత రుణ ప్రణాళికను విడుదల చేశారు. 2023 సంవత్సరం డిసెంబర్ త్రైమాసికానికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. ఆర్బిఐ ఎజిఎం గౌమతి ,నాబార్డు డిడియం వినయ్ కుమార్, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎల్డిఎం స్వామి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఆయా శాఖల అధికారులు ,బ్యాంకు కోఆర్డినేటర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# చెరువులను ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
చెరువులు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు, గోపాలపురం, బంధం చెరువు, కంబాల చెరువులను అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్, నీటిపారుదల, మున్సిపాలిటీ, రెవిన్యూ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించి పర్యవేక్షించారు. గోపాలపురం వద్ద కలెక్టర్ గృహ నివాసితులతో మాట్లాడారు. కంబాలపల్లి, బంధం చెరువులకు ఎఫ్.టి.ఎల్ ఫిక్స్ చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెరువులు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, నిజాం చెరువుకు ఎఫ్.టి.ఎల్ ఫిక్స్ చేయాలని నీటిపారుదల, రెవిన్యూ, మున్సిపల్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్శనలో నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, ఏడి సర్వేయర్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ నర్సింహమూర్తి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, మున్సిపల్ డీఈ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సేవాదళ్ రాష్ట్రచైర్మన్ జితేందర్ జన్మదిన వేడుకలు...



**భువనగిరి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తెలంగాణ సేవాద ల్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రియతమ నాయకులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మన రాహుల్ గాంధీ ప్రధాని చేయాలని కాంగ్రెస్ తరపున కష్టపడి పార్లమెంట్ ఎన్నికల్లో ముందుండి బూతు స్థాయి మండల స్థాయి టౌన్ వివిధ కార్యక్రమాలు చేపట్టుకుంటూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కొరకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు భువనగిరి పార్లమెంట్ గెలుపు కొరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండీ వాజిత్ శనిగల ఉపేందర్ సామర్ రవీందర్ రెడ్డి నరసింహ తరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం..

**కోదాడ, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**



అనంతగిరి బిసీ కాలనీలో ప్రసన్న ఆంజనేయ స్వామి సన్నిధిలో 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణం మంగళవారం నిర్వహించారు. ఖమ్మం వనం సూర్యం ఆధ్వర్యంలో లో శ్రీ అవధూతేంద్ర భక్త మండలి వారి గాత్ర సహకారం తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో... ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు, మాజీ సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వర్ రావు, డేగ కొండయ్య, పందిరి వీరయ్య, ఈదుల యాదగిరి, సంగబోయిన ఉపేందర్, గాదం లింగయ్య అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**



ఇంటర్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాలకు పేరు తీసుకురావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల నూతన భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయిస్తానని అన్నారు. విద్యార్థులందరూ కన్నతల్లిని, జన్మభూమిని, ఉన్న వారిని అందరూ గుర్తించుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి దస్రు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో చదివి అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. డాక్టర్ ముప్పా రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు సరైన ఆరోగ్యం, ఆహారపు అలవాట్లను తెలియజేశారు. లయన్స్ క్లబ్ సిజేఎస్ఎస్ దివ్యాంగ చైతన్య చార్టర్ ప్రెసిడెంట్ కోల సైదులు ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ ధనరాజ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు హెమ్లు నాయక్,పి. వెంకటరమణ, పద్మ, మేరీ, షిబా, బాలాజీ ప్రణీత, సూరారెడ్డి ఇతర లెక్చరర్స్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు పాల్గొని ఆకట్టుకున్నాయి.

# వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**



తిరుమలగిరి పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ట సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠతో పాటు స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి నరసింహారెడ్డి, పద్మా రెడ్డి, ఉపేందర్, ఈశ్వరయ్య, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు రాజ్యంలో పేదలందరికీ న్యాయం

- మాజీ శాసనసభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
కమ్యూనిస్టు పార్టీ రాజ్యంలోనే పేదలకు అందరికి సమానమైన న్యాయం దక్కుతుందని అటువంటి రాజ్య స్థాపన కోసం అనేకమంది అమరవీరులు పోరాడి వారి హక్కుల సాధన కోసం ఉద్యమించి జనాల్లోనే కలిసిపోయారని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మిర్యాలగూడ పార్టీ కార్యాలయంలో అమరజీవి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఐదవ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి అరుణాంజలి ఘటించి వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా వెట్టి చాకిరికి వ్యతిరేకంగా బానిసత్వానికి గురవుతున్నటువంటి ప్రజలందరినీ ఏకతాటి పై తీసుకుని వచ్చి వారి ద్వారా గ్రామాల్లో దండోరా మోగించి నిజానికి వ్యతిరేకంగా జరిగిన మహోత్తర పోరాటంలో అగ్ర భాగానండి పోరాడినటువంటి వీరుడు కామ్రేడ్ నంద్యాల శ్రీనివాస రెడ్డి అని వారి పోరాటాన్ని కొనియాడారు. నిర్బంధాలు దౌర్జన్యాలు జరిగిన వాటికి తట్టుకొని నిలబడి గడ్డి పరక లాంటి ప్రజానీకానికి గుతపలు పట్టుకొని నిలబడే శక్తిని ఇచ్చినటువంటి ధీరులు అని వారు తెలిపారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వంతో నేటి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములై ప్రజల హక్కుల కోసం పోరాడి ఎర్రజెండా మరింత ఎరుపేక్కే విదంగా పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమరెడ్డి,తిరుపతి రామూర్తి,రాగిరెడ్డి మంగారెడ్డి, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, పగిడోజు రామూర్తి, సత్యనారాయణ రావు, విరాచారీ, శ్రీనివాస్ రెడ్డి కుమారులు సిపిఎం నాయకులు నంద్యాల వేణుధర్ రెడ్డి, నాయకులు కందుకూరు రమేష్, పిల్లుట్ల సైదులు, కన్నెకంటి రామకృష్ణ, రామారావు, ఆశీర్వాదం,తదితరులు పాల్గొన్నారు.

# 15 లీటర్ల గుడుంబా పట్టివేత

**పరకాల, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**



పరకాల మండలం అలియాబాద్ గ్రామ నివాసి ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారుచేసి అక్రమంగా తరలిస్తున్న కుంచాల వెంకటరామయ్య పై పరకాల ఎక్సైజ్ శాఖ అధికారులు పంజా విసిరారు. వివరాల్లోకి వెళితే అలియాబాద్ పోచారం గ్రామ శివారులో 15 లీటర్ల గుడుంబా తీసుకొని టీవీఎస్ స్కూటీ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ఎక్సైజ్ అధికారులు వెంబడించి వారిని పంచుల సమక్షంలో పట్టుకుని ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకుని నిందితుడిని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన వెంకట రమేష్

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**



విద్యుత్ శాఖ మహబూబ్ నగర్ జిల్లా ఎస్ఈ గా వెంకట రమేష్ మంగళవారం తన కార్యాలయంలో భాద్యతలు చేపట్టారు. ఈ మేరకు టీఎస్ఎస్పిడీసీఎల్ సిఎండి నుండి సోమవారం ఉత్తర్వులు జారీ కాగా ఆయన విధుల్లో చేరారు. హైదరాబాద్‌లో డీపిఈ ఎస్ఈగా పనిచేస్తున్న వెంకటరమేష్‌కు మహబూబ్ నగర్ ఎస్ఈ గా అదనపు భాద్యతలు అప్పగించారు. ఇంతకు ముందు ఎస్ఈ గా అదనపు భాద్యతలు నిర్వహించిన నారాయణ పేట ఎస్ ఈ ప్రభాకర్ తిరిగి ఆయన స్థానానికి వెళ్ళారు.

## జాతీయ మాలల ఐక్యవేదిక మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా గోపాల్



**మహబూబ్ నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
జాతీయ మాలల ఐక్యవేదిక మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా కంచిని గోపాల్ ని రాష్ట్ర అధ్యక్షులు కర్ణం కిషన్ నియమించారు. ఈ సందర్భంగా కర్ణం కిషన్ మాట్లడుతూ మాలలు ఆర్థికంగా రాజకీయంగా చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వర్గీకరణ విషయంలో మాలలందరూ ఏకతాటికి వచ్చి ముక్తకంఠంలో నినదించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన అధ్యక్షులు గా నియమితులైన కంచిమి గోపాల్ మాట్లాడుతూ మాలల అభ్యున్నతి అహర్నిశలు కృషి చేస్తానని ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు మహిళా నాయకురాళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు.

## పచ్చి అబద్దాల కోరు ఎంపీ అరవింద్

- రానున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీ నీ చిత్తుగా ఓడిస్తాం
- కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ధ్వజం



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాజకీయ కురువృద్ధుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై అసమర్థత నాయకుడు అహంకారపూరిత నేత ఎంపీ అరవింద్ అసత్యపు ప్రచారాలు చేస్తూ ప్రజలను గందరగోళం సృష్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి మచ్చలేని తమ సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై బిజెపి ఎంపీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారం మానుకోవాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. బిజెపి పార్టీ ఏం చేసినా రానున్న ఎంపీ ఎన్నికల్లో పార్టీ మూడవ స్థానంలోనే నిలుస్తుందని ఆయన జోష్యం చెప్పారు. బా రా సా, కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని అబద్ధపు ప్రచారం చేయడం మానుకోవాలని బిజెపి శ్రేణులకు ఆయన హితువు పలికారు. భారతీయ జనతా పార్టీకి బీ టీం భారత రాష్ట్ర సమితి అని ఇది గత అసెంబ్లీ ఎన్నికల్లోనే తేట తేలమైందన్నారు. ఇక వచ్చే ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఎంపీ అరవింద్ మూడోవ స్థానంలో నిలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు తాహర్బిన్ హంధాన్, నరాల రత్నాకర్, ఆకుల లలిత, కేశవేణు, గడుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నృసింహస్వామి దేవాలయన్ని విధాల అభివృద్ధి చేస్తాం

- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**



శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి కటాక్షం మనందరిపై ఉండాలి అని, ఈ దేవాలయాన్ని అన్నీ విధాల అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈరోజు పట్టువస్త్రాలను తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు, ఎమ్యెల్సీ శ్రీ కూచుకుల్ల దామోదర రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆనంద్ గౌడ్ గారితో కలిసి సమర్పించారు. అనంతరం శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన ఈ సింహగిరి క్రితం లో కొలువైన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి కి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టం గా భావిస్తున్నాను అని ఆయన చెప్పారు. గత 37 సంవత్సరాలుగా ఎంతో వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తూ, ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఘనంగా అన్నదానం కార్యక్రమాలను నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని ఆయన తెలిపారు. అనంతరం నిర్వాహకులు స్వామి వారి శేష వస్త్రం తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే గారికి అందజేసి, వేద ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కౌంకుట్ల చంద్రమౌళి గుప్త, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఇఓ రంగాచార్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఓం ప్రకాష్ బాంగర్, సూది రాము, పోల శ్రీనివాస్, ముడావత్ రమేష్, డి.బాలకిష్టయ్య, ఉమారాణి, కె.శేఖర్ నాయక్ , సత్యం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయాన్ని వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన మోడీ

- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా ప్రాంతంలో మినీ ట్యాంక్ బండ్ ను అనుకుని నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసపు ఏర్పాట్ల నడుమ మంగళవారం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జమ్మూలోని ఐ.ఐ.ఎం నుండి వర్చువల్ విధానం ద్వారా కేంద్రీయ విద్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేయగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి అరవింద్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ విద్యాలయాలను ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశమంతటా విస్తరిస్తోందన్నారు. 2014 వరకు రాష్ట్రంలో కేవలం హైదరాబాద్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలలోనే కేంద్రీయ విద్యాలయాలు ఉండేవని అన్నారు. ప్రస్తుతం ప్రతి జిల్లా కేంద్రంతో పాటు బోధన్, మిర్యాలగూడ, మహబూబాబాద్, సిరిసిల్ల వంటి అనేక పట్టణాల్లోనూ కేంద్రీయ విద్యాలయాలు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. నిజామాబాద్ లో 7.5 ఎకరాల విస్తీర్ణంలో రూ. 28 కోట్లు వెచ్చిస్తూ అన్ని వసతులతో కేంద్రీయ విద్యాలయ నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పదవ తరగతి వరకు కొనసాగుతున్న ఈ విద్యా సంస్థలో, త్వరలోనే 12వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే బోధన్ పట్టణంలోని కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణం పనులను కూడా మరింత వేగవంతం చేసి వచ్చే ఏడాది నుండి సొంత భవనం అందుబాటులోకి తెస్తామన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయానికి ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో అన్ని వసతులతో కూడిన నూతన భవనం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న కేంద్రీయ విద్యాలయాల ద్వారా నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు. కేంద్రీయ విద్యాలయం ఆవరణలో చదువుల తల్లి సరస్వతీ మాత విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అవసరమైన నిధులను



సొంతంగా తాను సమకూరుస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ సంస్థల హైదరాబాద్ ప్రాంతీయ డిప్యూటీ కమిషనర్ మంజునాథ్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కార్పోరేటర్ మమత, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కేంద్రీయ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరింపజేశాయి.

## నినాదం నూతన క్యాలెండర్-2024 ఆవిష్కరణ



**ఆర్మూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
ఆర్మూర్, నినాదం నీఖర్సైనా జర్నలిజం డైలీ దినపత్రిక క్యాలెండర్-2024 ను నూతనంగా బదిలీపై వచ్చిన ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, నినాదం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వాస్తవాలు నిజాన్ని నిర్భయంగా రాయడంలో విశ్లేషణ వార్తలు కథనాలు రాయడంలో నినాదం దినపత్రిక అద్భుతంగా ఉంటుందని కమిషనర్ అన్నారు. అనంతరం నూతన క్యాలెండర్ నినాదం న్యూస్ దినపత్రిక డివిజన్ రిపోర్టర్ గోలి పురుషోత్తం తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పాఠకులకు ప్రకటన కర్తలకు నినాదం న్యూస్ పత్రిక తరఫున కృతజ్ఞతలు తెలిపిన నినాదం యజమాన్యం.

## విద్యార్థులు మనోధార్యాన్ని కోల్పోకూడదు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
విద్యార్థులు మనోధైర్యంతో ఉండాలని ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం ఇమాంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలను కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ , కొంకటి లక్ష్మీ, రాంబాబు నాయక్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యతోపాటు షెడ్యూల్ కులాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బాలికలు సావిత్రిబాయి ఫాతిమా భేగం లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫు నుండి ఎక్స్గ్రేషియా, ఉద్యోగం వచ్చే విధంగా కమిషన్ సిఫార్సు చేస్తుందని తెలిపారు. అనంతరం వైష్ణవి అస్మిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ వెంకటరెడ్డి ,ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి రవి, ఆర్డీవో కృష్ణయ్య ,డిటిడి ఓ శంకర్ ,ఎస్సీ వెల్ఫేర్ అధికారి లత, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీలత, కమిటీ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

# రూ.2కోట్లతో గిరిజన భవన్ ఏర్పాటు

- జిల్లా కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లింగంనాయక్

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
పట్టణం నడిబొడ్డున కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రూ.2కోట్లతో గిరిజన భవన్ ను ఏర్పాటు చేసుకుంటామని జిల్లా కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లింగంనాయక్ నాకు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవలే జరిగిన సేవాలాల్ జయంతి వేడుకల్లో గిరిజన భవన కోసం రూ. కోటి, సేవాలాల్ దేవాలయానికి రూ.40 లక్షలు ఇచ్చామని మాజీ మంత్రి చెప్పుకోవడం. సరికాదన్నారు. అక్కడ గిరిజన భవన్ లేదని కేవలం షెడ్డులా ఉందన్నారు. కేవలం 15 లక్షల కేటాయించారని అన్నారు. రెండుసార్లు గిరిజనులు ఓట్లు వేసి ఆయనను గెలిపిస్తే గిరిజనులకు చేసిందేమిలేదన్నారు. పట్టణంలో కనీసం 70 మంది గిరిజనులకు కూడా డబుల్ బెడ్రూంలు ఇవ్వలేదన్నారు. ఏనుగొండ రైల్వే పట్టాల అవతల 1975లో గిరిజనుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 5 ఎకరాలు కేటాయిస్తే



ఇస్తే మీ ప్రభుత్వం లాక్కొందని ఆరోపించారు. అక్కడ 670 డబుల్ బెడ రూమ్ లు కట్టి కేవలం 12 మంది గిరిజనులకు కేటాయించడం సరికాదన్నారు. గిరిజనులను మభ్యపెట్టడం మాజీ మంత్రి మానుకోవాలని హితవుపలికారు. సమావేశంలో నాయకులు కిషన్ నాయక్, తులసిరాంనాయక్, రనికుమార్, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
పదవతరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి అని ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పదవతరగతి చదివే విద్యార్థులను కోరారు. మంగళవారం మాడ్రెన్ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ చల్లా వంశీచందర్ రెడ్డి సహకారంతో జిల్లా ఎన్ ఎస్ యూ ఐ నాయకులతో కలిసి పదవతరగతి పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు పరిక్ష ప్యాడ్ లను , నోట్ బుక్స్ ను విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, మాజీ జెడ్పీటీసీ కె.శేఖర్ నాయక్, నాయకులు రమేష్, అవేజ్, సత్యం నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## భరోసా కేంద్రం ర్యాలీని ప్రారంభించిన సీఐ నాగభూషణరావు

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ నుండి రాజీవ్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఆదేశానుసారము తో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి పట్టణ సీఐ నాగభూషణ్ రావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.నాగభూషణ రావు భరోసా సెంటర్ గురించి మాట్లాడుతూ అత్యాచారానికి, లైంగిక వేధింపులకు గురైన బాల బాలికలను ఒకే గొడుగు కిందికి తీసుకొని వచ్చి అన్ని రకాల సేవలు అందించడం జరుగుతుందని. బాధితురాలికి ప్రశాంతమైన వాతావరణము కల్పిస్తూ బాధితులకు మేమున్నామని భరోసా సెంటర్ ద్వారా కౌన్సిలింగ్, 161 రికార్డు స్టేట్మెంట్, మెడికల్



సపోర్ట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు డిగ్రీ కళాశాల విద్యార్థులకు సిఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చిన్నమ్మ థామస్ భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శిరీష, కృష్ణ సాగర్, నాగలక్ష్మి, కీర్తి రాణి సఖి సి ఏ కవిత మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డుకు కరెంటు స్తంభాల మంజూరు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
వనపర్తి పట్టణంలోని నాలుగో వార్డు బాల్ నగర్ నర్సింగయ్య పల్లి లో కరెంటు సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి స్థానిక కౌన్సిలర్ తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి మంజూరు చేసిన ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ పద్మ పరుశురాం కృతజ్ఞతలు తెలిపారు నాలుగవ వార్డ్ లోని బాలనగర్ నర్సింగయపల్లి లో కరెంటు లూజ్ కనెక్షన్ కొత్త స్తంభాల ఏర్పాటు చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగారెడ్డి దృష్టికి తీసుకోపోగ వెంటనే సంబంధిత ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కి కరెంటు పోల్స్ సాంక్షన్ చేయమని డి ఈ కి చెప్పడంతో స్పందించిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంటు డి ఈ ఏ ఈ లు గోపాల్పేట వనపర్తి ఏ ఈ లకు కరెంటు పోల్స్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పద్మ పరుశురాం ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి దశలవారీగా ఈ యొక్క వార్డ్ అభివృద్ధికి తగిన నిధులు ఇస్తానని చెప్పినట్లు కౌన్సిలర్ తెలిపారు వార్డు ప్రజల తరఫున ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్(రెవెన్యూ)మోహన్ రావు

**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
ఈనెల 28 నుంచి మార్చి 16 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యస్ . మోహన్ రావ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ పరీక్షల వివరాలు తెలియజేసారు. జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం10976 మంది, రెండవ సంవత్సరం 10,954 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 21,930 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్లను



అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, రెవెన్యూ, పోలీసు శాఖ, విద్యుత్, ఆర్టీసీ, వైద్యం, మున్సిపల్ శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వము వెంటనే ఆదుకొని వారికి పక్కా ఇళ్లతో పాటు తక్షణ ఆర్థిక సాయం కింద లక్ష రూపాయలు అందచేయాలని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేసారు నేడు మంగళవారం ఇందిరా నగర్ అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సందర్శించి బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ లో ని ఇందిరానగర్ ఆదర్శనగర్ మధ్య 20 - 25సంవత్సరాల నుండి నిరుపేద దినసరి కూలీలు జీవనం కొనసాగిస్తున్నరని రెక్కడితే గాని డొక్కాడని పరిస్థితి వారిదని.. ప్రవేట్ స్థలాల్లో సుమారు 40 కుటుంబాలు పూరి గుడిసెలు వేసుకుని జీవనం



కొనసాగిస్తున్నారని.. సమ్మక్క జాతర వెళ్లే ముందు పూజలు నిర్వహించి దీపం పెట్టుకొని వెళ్లారని ఆ దీపంతో ప్రమాదవశాత్తు గుడిసెలన్నీ అగ్నికి ఆహుతైపోయాయని గుడిసెలతోపాటు గుడిసెల్లో ఉన్న 8 సిలిండర్లు పేలిపోవడంతో భారీ శబ్దాలతో చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురయ్యారని .. గుడిసెల్లో ఎవరూ లేకపోవడంతో అదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం తప్పిందని భారీ ఎత్తున ఆస్తి నష్టంవాటిల్లిందని అన్నారు.. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారని.అన్నారు... ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే స్లమ్ ఏరియా (మురికివాడల )లపై దృష్టి పెట్టి పక్క ఇల్లు నిర్మించి ఇయ్యాలని తక్షణ ఆర్థిక సాయం కింద ఒక లక్ష రూపాయలు గుడిసెలు కాలిపోయిన బాధితులకు అందజేసి ప్రభుత్వం అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కార్పొరేటర్లు మేచినేని వనజ- అశోక్ రావు తోటరాములు,నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో భారీ అగ్నిప్రమాదం

- 50 పూరిళ్లు దగ్ధం



**కరీంనగర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
కరీంనగర్ లోని ఆదర్శనగర్ లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. నగరంలోని ఆదర్శనగర్ లో వంట గ్యాస్ సిలిండెర్లు పేలడంతో ఈ అగ్నిప్రమాదం సంభవించినట్టుగా తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 50 పూరిండ్లు దగ్ధం అయి ఉంటాయని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మంగళవారం ఉదయం జరిగిన మంటలకు పూరిండ్లన్ని కూడా కాలి బూడిదయ్యాయి. ఈ సమాచారం అందుకున్న ఫైర్ డిపార్ట్ మెంట్ అధికారులు మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. భారీ ఎత్తున శబ్దం రావడంతో ఎదో విస్పోటనం జరిగి ఉంటుందని స్థానికులు ఒక్కసారిగా భయకంపితులు అయ్యారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**వెల్గటూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన పలు సిసి రోడ్లకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తహసిల్దార్ శేఖర్ శంకుస్థాపన చేశారు.15 లక్షల నిధులతో సిసి రోడ్లు,పలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మురళి,ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,గత పాలకవర్గంతో కలిసి ప్రత్యేక అధికారి ప్రారంభించారు.నిధుల మంజూరు కి కృషిచేసిన ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో శ్రీకాంత్ రావు,ఉదయ్,గుమ్ముల సతీష్,మల్లేష్,మెరుగు నరేష్,వెంకటేష్, అజయ్,ప్రవీణ్,వేణు,తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు



**మల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
ఆదర్శ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అలీముద్దీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు వెళ్ళే విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలనరు. విద్యార్థులు కష్టపడి చదివి ఫలితాలు సాధిస్తూ అగ్ర స్థానంలో నిలవాలని, విద్యార్థులు తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అలీముద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ మహిళలు ఇన్నోవేటర్లుగా ఎదగాలి

**కరీంనగర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
గ్రామీణ మహిళలు ఎంచుకున్న రంగంలో రాణిస్తూ వినూత్నంగా పనిచేస్తూ ఇన్నోవేటర్లుగా ఎదగాలని కలెక్టర్ పమేల సత్పతి సూచించారు. మంగళవారం సాయంత్రం గన్నేరువరం మండలం జంగాపల్లి గ్రామంలో కర్ర నర్సవ్వ 5 ఎకరాల భూమిలో సాగు చేస్తున్న గులాబీ, లిల్లీ, చామంతి, డైసీ తోటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సాగు విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సాగు విధానము ఖర్చులు ఆదాయము తదితర అంశాలను కర్ర నర్సవ్వను అడిగి తెలుసుకున్నారు. గోదావరిఖని, కరీంనగర్ మంచిర్యాల ప్రాంతాల్లో ఉన్న ఫ్లవర్స్ దుకాణాలకు మార్కెటింగ్ చేస్తున్నామని ఆమె వివరించారు. ఈ పూల తోటల సాగుతో మంచి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం జంగపల్లి గ్రామపంచాయతీలో నాబార్డ్ వారి సహకారంతో మహిళలకు ఫ్లవర్ బొకే తయారుపై ఇస్తున్న శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని అందంగా బోకెలను తయారు చేస్తూఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. అనంతరం మాదాపూర్ గ్రామంలో కళ్లెం అంజిరెడ్డి సాగుచేసిన డ్రాగన్ ఫ్రూట్ బత్తాయి తోటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతును పంటల సాగు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు లాభదాయక పంటలను సాగు చేస్తూ లాభాలు గడించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీధర్, తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో శంకర్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.మానసా దేవి ఆలయంలో కలెక్టర్ పూజలు,గన్నేరువరం మండలం కాసింపేట గ్రామంలో మానస దేవి ఆలయాన్ని మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతను ఆమెకు వివరించారు. భారతదేశంలో ఈ ఆలయం రెండవది అని వారు వివరించారు. ఈ సందర్భంగా గర్భగుడిలో కలెక్టరు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ప్రసాదాలు అందజేశారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకులపై దాడి అమానుషం

- దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి
- హుజురాబాద్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మూడో వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకుడు మేడిపల్లి రవీందర్ పై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ సిపిని కోరారు. మంగళవారం రవీందర్ దాడిలో గాయపడిన బిఆర్ఎస్ కార్యకర్తలను జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో వారిని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికార పార్టీ అనే అహంతో సామాన్యులపై దాడికి పాల్పడ్డారని అన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేస్తున్నారని అక్కడికి వెళ్లి అడిగిన వారిని దుర్భాషలాడుతూ రాడ్ తో దాడికి పాల్పడ్డారని అన్నారు. ధర్మారం శివారులోని 42 సర్వేనెంబర్ అది ప్రభుత్వ భూమి అని గతంలో ఆపినదారిని తిరిగి కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే ఆపడానికి వెళ్ళిన వారిపై దాడికి పాల్పడడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మంత్రి అండదండలు ఉన్నాయని, రవీందర్ ఇస్తానుసారంగా



ప్రవర్తిస్తున్నాడని వెంటనే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజా సమస్యలను తీర్చమని తప్ప రౌడీయిజం కోసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండా శ్రీనివాస్, ఇల్లంతకుంట ఎంపీపీ సరిగొమ్ములపావని వెంకటేష్ టిఆర్ఎస్ నాయకులు జానీ పలువురు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి రైతు మృతి

**వెల్గటూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
అడవి పందుల నుండి పంట రక్షణ కోసం అమర్చిన కరెంట్ తీగలు తగిలి రైతు మృతి చెందిన విషాదకర సంఘటన ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూరారం గ్రామానికి చెందిన చెల్పూరి రాజేశం(53) అనే రైతు తన స్వంత మక్క చేను పంటను అడవి పందుల నుండి రక్షించడానికి పంట చుట్టూ కరెంట్ తీగలను అమర్చాడు.పక్కనే ఉన్న మిగతా 5 ఎకరాల వ్యవసాయ భూమిలో వరి సాగు చేస్తాడు.ప్రతి రోజు ఉదయం కరెంట్ తీగలను తొలగించి పొలానికి నీళ్ళు పెట్టి వస్తుంటాడు.రోజూ మాదిరిగానే మంగళ వారం ఉదయం నీళ్ళు పెట్టే సమయంలో ప్రమాదవశాత్తు తన మక్క చేనులోని కరెంట్ తీగలు తగిలి విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నీళ్లు పెట్టి వస్తానని చెప్పిన వ్యక్తి ఎంతకు రాకపోవడంతో మృతుడి కొడుకు శ్రీధర్ పొలం వద్దకు వెళ్లి చూడగా రాజేశం విగతజీవిగా పడి ఉన్నాడు.మృతుడి భార్య చెల్పూరి భాగ్య(48) ఫిర్యాదు మేరకు ఎస్సై



ఉమా సాగర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.సంఘటన స్థలంలో మృతుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# ప్రభుత్వ భూమిలో నిర్మాణం ఎందుకు అన్నందుకు దాడి

- కబ్జా చేయడం తప్పని ప్రశ్నిస్తే ప్రాణం తీస్తారా..
- ఇనుప రాడ్ తో దాడి ముగ్గురు వ్యక్తులకు గాయాలు
- కారు గుర్తుపై గెలిచి హస్తం గూటికి చేరిన కౌన్సిలర్
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు
- పోలీసుల అదుపులో కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్
- భయాందోళనలో రామన్నపల్లి గ్రామస్తులు

**జమ్మికుంట, ఫిబ్రవరి 21 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామ మూడో వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ ఇనుపరాడుతో ముగ్గురిపై దాడికి తీయగా ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కౌన్సిలర్ రవీందర్ గ్రామంలోని సర్వే నంబర్ 407 లో అక్రమ నిర్మాణం చేపడుతూ, బోర్ వేస్తున్నాడని అదే గ్రామానికి చెందిన మర్రి మల్లికార్జున్, కొలకాని రవిప్రసాద్, మేడిపల్లి రమేష్ అనే ముగ్గురు వ్యక్తులు మీడియాతో మాట్లాడుతుండగా, అక్కడే ఉన్న కౌన్సిలర్ రవీందర్ ఇనుపరాడుతో ఒక్కసారిగా ముగ్గురిపై దాడికి దిగాడు. దీంతో మర్రి మల్లికార్జున్ అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కౌన్సిలర్ ప్రస్తుతం పనులు చేపడుతున్న స్థలంలో ప్రభుత్వ భూమి ఉన్నదని, అయితే 2014లో ప్రస్తుత కౌన్సిలర్ భార్య సర్పంచ్ గా ఉన్న సమయంలో ఇదే స్థలంలో ఇంటి పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకున్నాదని, తిరిగి ఇప్పుడు ఆ భూమి తాను కొనుగోలు చేశానంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ అక్రమ నిర్మాణానికి పాల్పడ్డాడంటూ బాధితులు తెలిపారు. ప్రభుత్వ భూమిలో పనులు ఎందుకు చేపడుతున్నామని ప్రశ్నించేందుకు తమపై దాడి చేశాడని బాధితులు పేర్కొన్నారు. కాగా ఈ విషయంపై కౌన్సిలర్ రవీందర్ ను వివరణ కోరగా తాను కొనుగోలు చేసిన స్థలంలో గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తనపై అసత్యపు ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. కాగా దాడికి గురైన వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన పోలీసులు కౌన్సిలర్ రవిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే కౌన్సిలర్ రవీందర్ రాడుతో



దాడికి పాల్పడ్డా వీడియో వైరల్ కావడంతో రామన్నపల్లి గ్రామంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కారు గుర్తుపై గెలిచిన మేడిపల్లి రవీందర్ దాదాపు 15 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ గత 15 రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సమ్మక్క సారక్కల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- గట్టు భూత్కూర్ వద్ద ఎత్తు బంగారం సమర్పిస్తున్న భక్తులటి మాటాముచ్చట
- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
సమ్మక్క-సారక్క అమ్మవార్ల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గంగాధర మండలంలో వివిధ కార్యక్రమాలకు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు తో కలిసి వెళ్తున్న క్రమంలో గట్టు భూత్కూర్ వద్ద సమ్మక్క సారక్క ఎత్తుబంగారం మొక్కు సమర్పిస్తున్న భక్తులను కలిసి అమ్మవార్ల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని మేడారం .ఇతర ప్రాంతాల్లో సమ్మక్క సారక్క జాతర ఉత్సవాలకు వెళ్ళేటప్పు జాగ్రత్తగా వెళ్ళిరావాలని సూచించారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలించిన జువ్వాడ కృష్ణారావు



**మల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులు ఐదు లక్షల రూపాయల తో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడ కృష్ణారావు స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలతో కలిసి మంగళవారం పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర మంత్రులతో మాట్లాడి సంబంధిత శాఖల ద్వారా మరిన్ని నిధులు నియోజకవర్గానికి మంజూరీ చేయించుకున్నట్లు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మైస లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు మాజీ సిడిసి చైర్మన్ కంది బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు కొత్తపల్లి రాజారెడ్డి, కొత్తపల్లి రాజేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లాల రాకేష్, ఎంచురాల చిన్నారెడ్డి, నారాయణ, బాల్సని లక్ష్మీనారాయణ, ప్రణయ్ తదితరులు ఉన్నారు

## దాడికి పాల్పడ్డ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్‌పై క్రిమినల్ కేస్ నమోదు

- చట్టం దృష్టిలో అందరూ సమానమే
- నేరం చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు
- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
మంగళవారం ఉదయం 11.00 గంటల సమయంలో జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లిలో ప్రభుత్వ పాఠశాల, వాటర్ ట్యాంక్ పక్కన గల సంసర్వే నంబర్ 422 లో 3వ వార్డ్ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ ,ప్రభుత్వ భూమిని కబ్జా చేసి , అక్రమంగా బోర్ వేస్తున్నాడని మర్రి మల్లయ్య, కొలకని రాజు, మేడిపల్లి రమేష్ అక్కడికి వెళ్లి రవీందర్ ని బోర్ అక్రమంగా ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించగా వారిపై ఇనుప రాడ్ తో దాడి చేయగా మల్లయ్య కు తలపై , చేతులపై గాయాలు కాగా, రాజు కి తలపై , రమేష్ కు చేతులపై గాయాలు అయ్యాయి.గత 2 నెలల క్రితం ఇట్టి కబ్జా విషయం పై స్థానిక తహశీల్దార్ కి మర్రి మల్లయ్య ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ విషయాన్ని మనుసులో ఉంచుకొని కావాలనే చంపాలనే ఉద్దేశ్యంతో తన భర్తపై దాడి చేసాడని మల్లయ్య భార్య మర్రి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, నిందితుడు రవీందర్ పోలీస్ అదుపులో ఉన్నాడని, రిమాండ్ కు తరలించడం జరుగుతుందని సీఐ వరగంటి రవి తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం లో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆలయ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యండి ఆయాజ్ ,స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్ , పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పిఎసిఎస్ డైరెక్టర్ తిరుపతి రావు, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా జుట్టు రాలుతోందా.? ఏం చేయాలంటే



ప్రస్తుతం జీవనశైలిలో మార్పుల కారణంగా జుట్టు రాలడం సర్వసాధారణమైపోయింది. చాలా మందికి చిన్న వయసులోనే జుట్టు రాలిపోతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, వయస్సు పెరుగుతున్న కొద్దీ జుట్టు యొక్క మందం, పరిమాణం తగ్గడం ప్రారంభమవుతుంది. వృద్ధాప్యం, జన్యుపరమైన, హార్మోన్ల మార్పుల వల్ల జుట్టు రాలుతుంది. కానీ చిన్న వయస్సులోనే జుట్టు వేగంగా రాలడం మాత్రం లైట్ తీసుకోవద్దని సూచిస్తున్నారు. సాధారణంగా జుట్టు రాలడాన్ని స్కాల్ప్ సమస్యగా భావిస్తారు. అయితే దీనికి అనేక ఇతర కారణాలు ఉండవచ్చు. జుట్టురాలడానికి శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు కూడా కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. లూపస్, సిఫిలిస్, థైరాయిడ్, సెక్స్-హార్మోన్ అసమతుల్యత, పోషకాహార సమస్యల వల్ల కూడా జుట్టు వేగంగా రాలుతుంది. అంతేకాకుండా ప్రోటీన్, ఐరన్, జింక్ లోపం కూడా జుట్టుపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. ఇక ఒత్తిడి లేదా డిప్రెషన్‌లో ఉన్నవారికి కూడా జుట్టు సమస్యలు ఉంటాయని పలు పరిశోధనల్లో తేలింది. అలాంటి వారిలో జుట్టు రాలే సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. మనం ఒత్తిడికి గురైనప్పుడు, ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ విడుదల అవుతుంది. ఇది జుట్టు పెరుగుదలకు అవసరమైన మూలకణాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల వెంట్రుకలు బలహీనంగా మారడంతోపాటు విరిగిపోయే ప్రమాదం ఉంది. థైరాయిడ్‌తో బాధపడేవారిలో కూడా వెంట్రుకలు చిట్లడం, రాలడం వంటి సమస్యలు కనిపిస్తాయి. హైపర్ థైరాయిడిజం, హైపోథైరాయిడిజం రెండింటిలోనూ జుట్టు రాలడం సమస్య కావచ్చు . హైపర్ థైరాయిడిజంతో బాధపడుతున్న 50% మంది రోగులలో, హైపోథైరాయిడిజం రోగులలో 33% మందిలో జుట్టు రాలే సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే జుట్టు రాలిపోతుంటే థైరాయిడ్‌ని చెక్ చేసుకోవాలి. జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు అవసరం. రిబోఫ్లావిన్, బయోటిన్, ఫోలేట్, విటమిన్ బి12, విటమిన్-ఈలలో లోపాలు జుట్టు రాలడానికి కారణంగా మారుతాయి. ఆహారంలో జింక్, ప్రోటీన్ వంటి అవసరమైన పోషకాలు లేకపోవడం వల్ల జుట్టు కూడా ప్రభావితమవుతుంది. అటువంటి పరిస్థితిలో, జుట్టు ఆరోగ్యంగా, దృఢంగా ఉంచడానికి పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

### మీకూ భోజనం తర్వాత

# కడుపు ఉబ్బరంగా అనిపిస్తుందా?



భోజనం తర్వాత కొన్నిసార్లు కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. వైద్యులు అభిప్రాయం ప్రకారం.. ఇలా తరచుగా కడుపు నొప్పి లేదా జీర్ణ సమస్యలు తలెత్తితే అనారోగ్యకరమైన ఆహారం కారణం కావచ్చు. ఒక్కోసారి హార్మోన్ల అసమతుల్యత కూడా కడుపు నొప్పి, ఉబ్బరం కలిగిస్తుంది. ముఖ్యంగా ఋతుస్రావం లేదా గర్భధారణ సమయంలో హార్మోన్ స్థాయిలు హెచ్చుతగ్గులకు గురవుతాయి. ఇది కడుపు నొప్పిని కలిగిస్తుంది. అదనంగా ఎక్కువ సోడియం వివిధ ఆహారాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తే, శరీరంలోని ద్రవం స్థాయి మారుతుంది. ఫలితంగా కడుపు ఉబ్బుతుంది. జీర్ణ సమస్యల నుంచి కడుపు ఉబ్బరం వరకు గల కారణాలలో ఒత్తిడి కూడా ఒకటి. అధిక ఒత్తిడి హార్మోన్ల విడుదలకు కారణమవుతుంది. ఇది గట్, మెదడు పనితీరుకు అంతరాయం కలిగిస్తుంది. ఫలితంగా కడుపు ఉబ్బవచ్చు. ప్రారంభం దశలో కొన్ని ఇంటి చిట్కాల ద్వారా ఈ సమ్యల నుంచి బయటపడొచ్చు. ఉన్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం తినాలి. జంక్ ఫుడ్‌కు బదులుగా, విటమిన్ ఎ అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను తగినంతగా తినాలి. అప్పుడు జీర్ణ సమస్యలు తగ్గుతాయి. కడుపులో అసౌకర్యం తగ్గుతుంది. భోజనం చేసేటప్పుడు తొందగా తనికూడదు. బాగా నమిలి, నెమ్మదిగా తినాలి. అప్పుడు జీర్ణశక్తి మెరుగుపడి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ సమస్యలు తగ్గితే కడుపు భారం, కడుపు నొప్పి చాలా వరకు తగ్గుతాయి. అలాగే నీరు పుష్కలంగా తాగాలి. ఆహారాన్ని జీర్ణం చేయడంలో నీళ్లు ప్రధాన పాత్ర పోషిస్తుంది. తక్కువ చక్కెర పానీయాలు తాగాలి. చక్కెర పానీయాలు, కృత్రిమ చక్కెర ఆహారాలు ఉబ్బరానికి కారణం. ఇలాంటి ఆహారాలకు దూరంగా ఉంటే కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒత్తిడిని తగ్గించడం ద్వారా జీర్ణక్రియ నుండి ఉబ్బరం వరకు అన్ని సమస్యలను నివారించవచ్చు. ధ్యానం, యోగా, లోతైన శ్వాస, తగినంత నిద్ర ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. కాబట్టి వీటిని మీ దినచర్యలో భాగం చేసుకోవాలి. అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ బరువు తగ్గడం, రక్తంతో కూడిన మలం, బలహీనత, పొత్తికడుపు నొప్పితోపాటు పొత్తికడుపు ఉబ్బరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.



# గుండెపోటుకు గురైతే వెంటనే ఏం చేయాలి



గుండెపోటు ఎవరికైనా, ఎప్పుడైనా రావచ్చు. చిన్నపాటి అవగాహనతో మెదిలితే ఈ ప్రమాదం నుంచి సులువుగా బయటపడొచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. నేటి కాలంలో వయసుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎందరో గుండె పోటుతో ప్రాణాలు కోల్పోయారు. ఐదేళ్ల చిన్నారుల నుంచి పాతికేళ్ల యువకుల వరకు అత్యంత చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడం ఆందోళన కలిగిస్తోంది. గుండెపోటు వస్తే ఏం చేయాలో, ఏం చేయకూడదు అనే విషయాలపై అవగాహన ఉంటే సులువుగా ప్రమాదం నుంచి బయటపడొచ్చు. మీ పరిసరాల్లో ఎవరైనా గుండెపోటుకు గురైతే చూస్తూ ఊరు కోకూడదు. వెంటనే ఏం చేస్తే వారి ప్రాణం నిలబడుతుందో ఇక్కడ తెలుసుకుందాం. .అనారోగ్యకరమైన ఆహారం, ధూమపానం, ఒత్తిడి, సరైన శారీరక శ్రమ లేకపోవడం వల్ల యువతలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ రోజుల్లో ఫాస్ట్ ఫుడ్ తినే వారి రేటు పెరిగింది. కొలెస్ట్రాల్, మధుమేహం వంటి వ్యాధులు చాలా సాధారణం అయిపోయాయి. ఫాస్ట్ ఫుడ్‌లో చాలా కొవ్వు ఉంటుంది. ఇది రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఫలితంగా రక్తపోటు, చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఇవి ప్రత్యక్షంగా, పరోక్షంగా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. అయితే, గుండెపోటు లక్షణాలను ముందుగా గుర్తించడం వల్ల మరణాన్ని నివారించవచ్చు. గుండెపోటు ఛాతీ నొప్పి (నొప్పి), ఛాతీ బిగుతు (అసౌకర్యం), ఛాతీ కుడి లేదా ఎడమ వైపు నొప్పి లేదా రెండు వైపులా నొప్పి వచ్చే అవకాశం ఉంది. సాధారణంగా ఛాతీ నొప్పి ఎడమ చేయి నుంచి క్రింది నుంచి ప్రారంభమవుతుంది. క్రమంగా దవడ ద్వారా పైకి వ్యాపిస్తుంది. ఈ లక్షణాలతో పాటు గుండెపోటు వచ్చే సమయంలో అధిక చెమట వస్తుంది. రోగిలో ఈ లక్షణాలు ఏవైనా కనిపిస్తే, వెంటనే ఆస్పిరిన్ 300 %ఎస్త్ర% (ఆస్పిరిన్ 300 %ఎస్త్ర%) నీటిలో కలిపి ఇవ్వాలి. నాలుక కింద సార్బిటాల్ ట్యాబ్లెట్ ఉంచాలి. వెంటనే రోగిని సమీపంలోని ఏదైనా ఆసుపత్రి లేదా నర్సింగ్ హోమ్‌లో చేర్పించాలి.

**సీపీఆర్ ఎలా చేయాలి..**

గుండెపోటుకు గురైన వారికి తాత్కాలికంగా %జూ=% (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) ఇవ్వవచ్చు. సమీపంలో ఎవరైనా గుండెపోటుకు గురైతే తొలుత వారిని ఫ్లాట్‌గా పడుకోబెట్టాలి. రోగిని మూసి ఉన్న గదిలో ఉంచకూడదు. గాలి బాగా వ్యాపించేలా ఇంటి కిటికీలు, తలుపులు తెరచి ఉంచాలి. ఆ తర్వాత రెండు చేతులతో ఛాతీపై భాగంలో ప్రెస్ చేయాలి. ఇలా చేసేటప్పుడు మీ చేతులు బెండ్? కాకుండా స్ట్రెయిట్‌గా ఉండేలా చూసుకోవాలి. ఛాతీని కనీసం 5 సెంటీమీటర్లు లోతుకు వెళ్లేలా నొక్కాలి. నిమిషానికి కనీసం 80 నుంచి 100 సార్లు ఇలా ప్రెస్ చేయాలి. ఇలా ఒక నిమిషం చేశాక పల్స్ చెక్ చేయాలి. పల్స్ దొరక్కపోతే పేషెంట్ ముక్కు మూసి, అతని నోటిలోకి నోటితో ఆక్సిజన్ ఇచ్చే ప్రయత్నం చేయాలి. తరువాత మళ్లీ సీపీఆర్ చేయాలి. ఇలా 20 నిమిషాల పాటు చేస్తుండాలి. ఇలా చేస్తే పేషెంట్ గుండె కొట్టుకునే అవకాశం ఉంటుంది. ఇలా %జూ=% చేయాలి. సీపీఆర్ ఎలా ఇవ్వాలో తెలిస్తే, రోగి జీవితాన్ని సులభంగా రక్షించవచ్చు.

# ఎర్ర అరటిపండుతో ఎన్ని రోగాలకు చెక్ పెట్టవచ్చో తెలుసా ?



మనలో చాలా మందికి ఎర్రటి అరటిపండు గురించి ఎక్కువగా తెలియదు. మనం ఎక్కువగా పసుపు అరటి పండ్లను మాత్రమే చూస్తుంటాం. కానీ ఎర్ర అరటి పండు కొన్ని చోట్ల మాత్రమే అమ్ముతుంటారు. అయితే, ఎర్ర అరటిపండ్లు సాధారణ అరటిపండ్ల కంటే కొంచెం ఖరీదైనవి. కానీ, పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. రోజూ తినలేకపోయినప్పటికీ మీరు ఖచ్చితంగా వారానికి ఒకటి లేదా రెండుసార్లు రెడ్ బనానా జ్యూస్ తీసుకోవటం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎర్ర బనానా యథాతథంగా తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వేసవిలో దీని జ్యూస్ తాగటం వల్ల లాభాలు కలుగుతాయంటున్నారు. ఈ జ్యూస్ రుచి అద్భుతంగా ఉండడంతో పాటు శరీరానికి కూడా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. అయితే, రెడ్ బనానా జ్యూస్‌ని దుకాణాల్లో కొనటం కంటే..మీరు సొంతంగా తయారు చేయడం మంచిదని చెబుతున్నారు. చక్కెర కలపకుండా తాగడం వల్ల అదనపు ప్రయోజనం ఉంటుంది. ఎర్రటి బనానా జ్యూస్ తాగడం వల్ల కలిగే ఐదు ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. ఈ అరటి తొక్క ఎరుపు రంగులో ఉంటుంది.. కానీ లోపల గుజ్జు సాధారణ అరటిపండు లాగానే ఉంటుంది. ఇది ఎక్కువగా ఆగ్నేయాసియాలో పండుతుంది. ఇది మన అనారోగ్య సమస్యలన్నింటికి చెక్ పెడుతుంది. ముఖ్యంగా డయాబెటిస్ రోగులకు చక్కగా పని చేస్తుంది. ఈ పండు కంటి చూపును కూడా మెరుగుపరస్తుంది. అలాగే రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది.

**సహజ చక్కెరలు:** ఎర్ర బనానాలో ఫ్రక్టోజ్, సుక్రోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి మిమ్మల్నీ రోజంతా చురుగ్గా ఉంచేందుకు సహాక రిస్తాయి. అందువల్ల, మీరు జిమ్‌లో మంచి వ్యాయామం చేయ వలసి వస్తే, మీరు ముందుగానే ఇలాంటి ఎర్ర బనానా జ్యూస్ తాగవచ్చు.

**డిప్రెషన్‌ను నివారిస్తుంది:** అర టిపండులో విటమిన్ బి6 పుష్కలంగా ఉంటుంది. ఇది ట్రిప్టోఫాన్‌ను సెరోటోనిన్‌గా మారుస్తుంది. సెరోటోనిన్ మిమ్మల్ని సంతోషంగా ఉంచడంలో సహాయపడే అనుభూతిని కలిగించే హార్మోన్. కాబట్టి, ఈ జ్యూస్ తాగడం వల్ల మీరు ప్రారం భంలోనే డిప్రెషన్‌ను అధిగమించ వచ్చు.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది:** మీరు చాలా కాలంగా బరువు తగ్గడానికి కష్టపడు తున్నట్లయితే, మీ ఆహారంలో రెడ్ బనానా చేర్చుకోండి. ఒక పండులో 90 కేలరీలు ఉంటాయి. ఇందులో ఫైబర్ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తక్కువ మొత్తంలో జ్యూస్ తీసుకోవటంతోనే ఇది మీ కడుపు నింపుతుంది.. దీంతో మీరు ఎక్కువ జంక్ ఫుడ్ తినకుండా ఉంటారు.

**గుండెకు మంచిది:** నారింజలో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. రక్తపోటును తగ్గిస్తుంది. అందు వలన, ఇది ఛాతీ నొప్పి, స్ట్రోక్, ఇతర గుండె సంబంధిత వ్యాధులను నివారిస్తుంది.

## నినాదం మార్కెట్

### రూ.27 లక్షల 7 సీటర్ ఎస్‌యూవీ..

# కేవలం రూ.14 లక్షలకే..

కరోనా ఆటోమొబైల్ మార్కెట్‌ను సంక్షోభంలోకి నెట్టేసింది. ముఖ్యంగా ఉద్యోగ నష్టాలు, జీతాల్లో కోత, కంపెనీల మూత ఇలా ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో ఆటో మొబైల్ రంగం తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతుంది. చాలా మంది కార్ల కొనుగోలుదారులు ఈఎంఐలను చెల్లించకలేక కార్లను అమ్ముకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం పరిస్థితులు మెరుగయ్యాయి. అయితే ప్రజలు కూడా సేవింగ్స్ మొత్తం ఖర్చు అయ్యిపోవడంతో సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుకే మక్కువ చూపుతున్నారు. ముఖ్యంగా కార్లల్లో కచ్చితం సెకండ్ హ్యాండ్ కార్లను ఎంచుకుంటున్నారు. ఈ రోజుల్లో వాహనాలకు డిమాండ్ భారీగా ఉంది. కార్లకు క్రేజ్ మరింత పెరిగింది. కరోనా తర్వాత ప్రతి ఒక్కరు కారు కొనుగోలు చేయాలని ఆశపడుతున్నాడు. ఒకప్పుడు డబ్బున్నవాళ్లే కార్లు కొనుగోలు చేసేవారు. కానీ ఇప్పుడు సామాన్యుడు సైతం కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. అయితే కొత్త కారు కొనుగోలు చేసేందుకు స్థోమత లేని వారు సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. ఈ రోజుల్లో రెండు లక్షలలోపు కూడా సెకండ్ హ్యాండ్ కార్లు లభిస్తున్నాయి. ప్రస్తుతం సెకండ్ హ్యాండ్ కార్ల ప్లాట్‌ఫామ్ భారీగానే వెలుస్తున్నాయి. తక్కువ ధరల్లో మంచి కార్లు లభిస్తుండటంతో సామాన్యులు సైతం వీటిపై చూస్తున్నారు. అయితే కారు కొనుగోలు చేయాలని భావించే సామాన్యులకు ఓ బంపర్ ఆఫర్ అందుబాటులో ఉంది. కార్స్ 24 వెబ్‌సైట్‌లో తక్కువ ధరల్లోనే అద్భుతమైన కార్లు అందుబాటులో ఉన్నాయి. మీరు కూడా కారు కొనాలని భావిస్తే ఒకసారి ఈ సైట్‌ను సందర్శిస్తే తక్కువ ధరల్లోనే కారు సొంతం చేసుకోవచ్చు. ప్రస్తుతం %ఋుతీం% 24వెబ్‌సైట్‌లో %యీు ఋుటుతీఱ% 7 సీటర్స్ కారు తక్కువ ధరల్లో అందుబాటులో ఉంది. ప్రస్తుతం ఈ కారు ధర రూ. 16.19 లక్షల నుంచి రూ. 27.34 లక్షల వరకు ఉండగా, అదే కార్స్ 24వెబ్‌సైట్‌లో 2021 మోడల్ టాటా సఫారీ 7 సీటర్ ధర కేవలం రూ. 14.18 లక్షలకే అందుబాటులో ఉంది. అంతేకాదండోయ్ ఈ సెకండ్ హ్యాండ్ సైట్లో కారు కొనుగోలు చేయాలంటే ఈఎంఐ సదుపాయం కూడా ఉంది. డీజిల్ వెర్షన్ కారు ప్రస్తుతం ఈ కారు 61 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఉంది. అయితే ఈ కార్స్ 24 సైట్‌లో అన్ని రకాల వాహనాలు తక్కువలో ధరల్లో లభిస్తాయి. బయట మార్కెట్ కంటే తక్కువలో అన్ని రకాల వాహలు ఉన్నాయి. ఎవరైన సెకండ్ హ్యాండ్ వాహనాలు కావాలని భావిస్తే కార్స్24ను చూడవచ్చు.

**బడ్జెట్‌ను సెట్ చేసుకోండి..**

ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా బడ్జెట్‌ను సెట్ చేయాల్సి ఉంటుందని గుర్తించుకోండి. మనం ఏ ధరలో కారును కావాలని కోరుకుంటున్నామో? అదే ధరలో కారును కొనాలి? కొంచెం ఎక్కువ పెట్టుకుంటే మంచి కారు వస్తుందనే ఉద్దేశంతో చాలా మంది బడ్జెట్‌ను అంచనావ వేయకుండా కారును కొనుగోలు చేస్తారు. అలాంటి సమయంలో అప్పుల పాలు కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా బీమా, ఇంధన బిల్లులు, నిర్వహణ ఖర్చులన్నీ బేరీజు వేసుకుని కారును కొనుగోలు చేయడం ఉత్తమం.

# మీరు ఎలక్ట్రిక్ కారు కొంటున్నారా?



ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతోంది. పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా ఉన్న నేపథ్యంలో వాహనాల తయారీదారులు ఎలక్ట్రిక్ వాహనాల వైపు కన్నేశారు. దీంతో ప్రస్తుతం మార్కెట్లో ఎలక్ట్రిక్ స్కూటర్లు, కార్లు అందుబాటులోకి వచ్చాయి. మరికొన్ని కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక వాహనదారులు కూడా ఈవీ వాహనాల వైపు ఆసక్తి చూపుతున్నారు. అయితే దేశంలో ఎలక్ట్రిక్ కార్ల డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. అయితే ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేసేటప్పుడు చాలామందిలో అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ పరిస్థితిలో వాటికి సంబంధించి కొన్ని విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఏదైనా వాహనం తీసుకునే ముందు దానికి సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలి. గుడ్డిగా ఎలాంటి వివరాలు తెలుసుకోకుండా కార్లను తీసుకుంటే నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుంటుంది. అయితే ఇక్కడ ఎలక్ట్రిక్ కారు రేంజ్, బ్యాటరీ, భద్రతకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

**పెట్రోల్, డీజిల్ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ కారు ఎంత సురక్షితం..?:** ఎలక్ట్రిక్ కారు మార్కెట్లోకి ప్రవేశించే ముందు అనేక దశల పరీక్షలను ఎదుర్కొవాల్సి వస్తుంటుంది. అందువల్ల పెట్రోల్, డీజిల్‌తో నడిచే కారులాగానే ఎలక్ట్రిక్ కార్లకు కూడా పలు పరీక్షలు నిర్వహిస్తుంటంది కంపెనీ. భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాల్సి ఉంటుంది. అయితే ఎలక్ట్రిక్ కారులో ఇంధనానికి సంబంధింఇన ట్యాంక్ ఉండదు కాబట్టి ఇది ఇతర కార్ల కంటే సురక్షితమైనదిగా చెప్పవచ్చు.

**ఎలక్ట్రిక్ కారు ఒకే ఛార్జ్‌తో ఎంతదూరం నడుస్తుంది?:** ఎలక్ట్రిక్ కారు ఒకసారి ఛార్జీ చేస్తే సుమారు 180 కి.మీ నుంచి 450 కి.మీల పరిధిని ప్రయాణించగలదు. ఇక్కడ ఇంకో విషయం ఏంటంటే కారు మోడల్‌ను బట్టి ఉంటుంది. అన్ని కార్లు ఒకేలా మైలేజీ ఇవ్వవు. చాలా

**తక్కువ కార్బన్ ఉద్గారాలను ఉత్పత్తి చేస్తాయి?:**

**ఎలక్ట్రిక్ కారు ఎందుకు ఎక్కువ ఖరీదు ఉంటాయి?:** ఈవీ కారు ఖరీదైనదిగా ఉండటానికి ప్రధాన కారణం దాని బ్యాటరీ. ఈ కారుకు బ్యాటరీయే కీలకం. బ్యాటరీ మన్నికను బట్టి ఉంటుంది. ఇందులో ఉండే బ్యాటరీలు ధరలు చాలా ఎక్కువ ఉంటాయి. అందుకే కొంత ధర ఎక్కువగానే ఉంటుంది. పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌లో పెద్దగా పోటీ లేదు. అయితే పెరుగుతున్న పోటీ వల్ల ఎలక్ట్రిక్ కార్ల సాంకేతికత కూడా చౌకగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**ఎలక్ట్రిక్ కార్ బ్యాటరీ ఎంతవరకు సపోర్ట్ చేస్తుంది?:** ముఖ్యంగా ఎలక్ట్రిక్ కారులో బ్యాటరీ కీలక పాత్ర పోషిస్తుంది. అధిక శక్తి ఉండే బ్యాటరీలు ఉండటం ముఖ్యం. బ్యాటరీ శక్తిని బట్టి మైలేజీ ఉంటుంది. సాధారణంగా ఎలక్ట్రిక్ కార్లలో లిథియం-అయాన్ బ్యాటరీ ఉంటుంది. ఇది 10 సంవత్సరాల పాటు మంచి పనితీరును కలిగి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. వినియోగదారులు కారు, బ్యాటరీ వినియోగం బట్టి ఆధారపడి ఉంటుంది.

**ఈవీ కార్లు పర్యావరణ అనుకూలమైనవేనా?:** ఎలక్ట్రిక్ కారును పెట్రోల్, డీజిల్‌తో నడిచే కారుతో పోల్చినట్లయితే పర్యావరణ అనుకూలమైనదని చెప్పవచ్చు. పెట్రోల్, డీజిల్‌తో నడిచే కార్లు చాలా కార్బన్ ఉద్గారాలను ఉత్పత్తి చేస్తాయి. అదే సమయంలో ఎలక్ట్రిక్ కార్లు ఇంధనం లేకుండా నడుస్తాయి కాబట్టి.

# భారీ మొత్తంలో ఆదాయం పన్ను రీఫండ్ ఆర్డర్లను పొందిన ఎల్ఐసి

### -రీఫండ్ పొందిన మొత్తం మొత్తం రూ. 21,740. 77 కోట్లు

అసెస్‌మెంట్ ఇయర్స్ 2012- 13, 2013-14, 2014-15, 2016-17, 2017-18, 2018-19 మరియు 2019-20 గాను ఈ మొత్తాన్ని ఎల్ఐసి కి రీఫండ్ చేసిన ఆదాయపన్ను శాఖఎల్ఐసి ఆఫ్ ఇండియా తమ కార్పొరేషన్ కు ఆదాయపు పన్ను శాఖ నుండి రావాల్సిన ఆదాయపు పన్ను రీఫండ్ బకాయిల నుండి "ఇరవై ఒక్క వేయి ఏడు వందల నలభై కోట్ల డెభై ఏడు లక్షల రూపాయల" కు రీఫండ్ ఆర్డర్‌లను పొందినట్లు ముంబై లో నేడు ఒక ప్రకటనలో తెలిపింది. 15.02.2024 వ తేదీన ఆదాయపు పన్ను శాఖ ఈ మొత్తం రీఫండ్ ఆర్డర్లను చెల్లించినట్లు ఎల్ఐసి పేర్కొంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆదాయపు పన్ను చెల్లించిన సంవత్సరాలలో చెల్లించిన మొత్తం పన్ను నుండి, అధికంగా చెల్లించిన పన్ను కు గాను ఈ రీఫండ్ ఆర్డర్‌లను అందుకుంది. రీఫండ్ మొత్తం మొత్తం రూ. 21,740. 77 కోట్లు గా ఉంది. ఈ మేరకు ఆదాయపు పన్ను శాఖది. 15.02. 2024 న రూ. 21,740.77 కోట్లు విడుదల చేసినట్లు ఎల్ఐసి ఆ ప్రకటనలో తెలిపింది. ఇంకనూ రావాల్సిన రీఫండ్ బ్యాలన్స్ కొరకు ఆదాయపు పన్ను శాఖతో చర్చిస్తున్నట్లు ఎల్ఐసి వివరించింది. ఈ విషయంలో మరింత సమాచారం పొందాలని భావిస్తే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కార్పొరేట్ కమ్యూనికేషన్స్) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ ఆఫీస్, ముంబైని ప్రత్యక్షంగా కార్యాలయంలో లేదా ఇమెయిల్ ఐడి: ed_cc@ licindia.com ద్వారా గానీ సంప్రదించవచ్చని తెలిపింది. సమాచారం www.licindia.inలో లభ్యమవుతుందన్నారు.

# ఈపీఎఫ్ ఖాతాదారులకు అలర్ట్..

**ఇకపై ఆ ప్రక్రియ మరింత సులభతరం..**

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) ఓ కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. ఈపీఎఫ్ ఖాతా కలిగిన వారు ప్రభుత్వం విధించిన పరిమితికి మించి ఎక్కువ కంట్రిబ్యూషన్ చెల్లించాలనుకుంటే ప్రత్యేక వెసులుబాటును కల్పించింది. దీని కోసం ఓ క్రమబద్ధమైన డిజిటలైజ్డ్ ప్రక్రియను పరిచయం చేసింది. సభ్యులకు యాక్సెసిబిలిటీ, సౌలభ్యాన్ని పెంపొందించడానికి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు ప్రకటించింది. ఆ ప్రక్రియకు సంబంధించిన నియమాలు, నిబంధనలు, విధానం గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసు కుందాం..



**నిబంధనలు ఇలా..**

ఈపీఎఫ్ ఖాతాదారులు పరిమితికి మించి అదనపు కంట్రిబ్యూషన్ ఇవ్వాలనుకుంటే ఇప్పుడు ప్రక్రియ చాలా సరళతరం అయ్యింది. వాస్తవానికి ఈపీఎఫ్ స్కీమ్, 1952 చట్టంలోని పేరా 26(6) ప్రకారం, వ్యక్తులు తప్పనిసరిగా ఉమ్మడి అభ్యర్థనను సమర్పించాలి. చట్టబద్ధమైన పరిమితికి మించి కంట్రిబ్యూషన్ ఇవ్వడానికి అనుమతిని పొందాలి. అయితే 2023, అక్టోబర్ 31న జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) 234వ సమావేశంలో ఈ క్రమబద్ధీకరించబడిన ప్రక్రియను ప్రవేశపెట్టాలనే నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో చట్టంలోని పేరా 26(6) కింద ఉమ్మడి అభ్యర్థనలను సులభతరం చేయడానికి ప్రామాణిక ఫార్మేట్ ను తీసుకొచ్చింది. ప్రక్రియను క్రమబద్ధీకరించడం, అభ్యర్థనల సమర్పణ, ప్రాసెసింగ్‌లో ఏకరూపతను నిర్ధారించడం లక్ష్యంగా దీనిని ప్రవేశపెట్టింది. ఇది తక్షణమే అమలులోకి వస్తుందని సమావేశం తీర్మానించింది. ఈ ప్రామాణిక ఫార్మేట్ ని ఉప యోగించి అభ్యర్థనలు డిజిటల్‌గా ఫైల్ అవుతాయి. అలాగే ప్రాసెస్ కూడా ఆన్ లైన్లోనే అవుతుంది. ఈ డిజిటల్ ఫైలింగ్‌కి ఈ పరివర్తన ఈపీఎఫ్ఓ ??ఫ్రేమ్‌వర్క్‌లో సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదే సమయంలో పేపర్ వినియోగాన్ని తగ్గించే ప్రయత్నాలకు కూడా దోహద పడుతుంది.

**ఇకపై అది అవసరం లేదు..**

ఇప్పటికే చట్టబద్ధమైన పరిమితిని మించి కంట్రిబ్యూషన్ ఇస్తున్న సభ్యులు.. వారి యజమానులకు ఈ కంట్రిబ్యూషన్‌లపై అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అయితే ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన అధీకృత ఫార్మేట్ ను ఉపయోగించి జాయింట్ అభ్యర్థనలను వెంటనే ఫైల్ చేయాల్సిన అవసరం లేదు. అయితే, ఈ మినహాయింపు ఈపీఎఫ్ స్కీమ్, 1952లోని పారా 26(6) కింద వచ్చే కేసులకు మాత్రమే వర్తిస్తుందని గమనించాలి. ఈపీఎఫ్ స్కీమ్, 1952లోని పేరా 26(6) కింద జాయింట్ రిక్వెస్ట్‌ను అర్థం చేసుకోవడం ఖాతాదారులకు కీలకం. ఈ నిబంధన ప్రత్యేకంగా చట్టబద్ధమైన పరిమితిని మించిన వేతనాలపై కంట్రీబ్యూషన్ ను తెలియజేస్తుంది.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**-కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ద్వారా రెండు కుటుంబాలకు రూ 4 రూపాయలు చెక్కులు అందజేత**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుంద నిపెద్దపల్లిఎమ్మెల్యే విజయరమణారావు అన్నా రు. ఈమేరకుసుల్తానాబాద్,ఎలిగేడు మండలా లకుచెందినఐతరాజ్ పల్లి గ్రామానికి చెందిన తొం టి బీరయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించ గా కాంగ్రెస్ పార్టీ బీమా పథక ద్వారా మంజూరై న 2 లక్షల రూపాయల చెక్కును,అలాగే సుల్తా న్పూర్ గ్రామానికి చెందిన జాతరగొండ రజిత గ త కొన్ని రోజుల క్రితం విద్యుత్ షాక్కుగురై మర ణించడంతో వారికి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన రూ 2 లక్షలరూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీ మా సౌకర్యంతోని ఒక్కొక్క కుటుంబానికి రూ 2 లక్షల రూపాయల చొప్పున రెండు కుటుంబలకు రూ,4 లక్షల రూపాయల చెక్కులను ఆర్థిక స హాయాన్ని అందించామని అన్నా రు.అలాగే వా రి కుటుంబంలో చదువు కుంటున్న పిల్లలకు కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి కుటుం బానికి అండగా ఉంటుంది అని తెలిపారు.ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు, ధన నాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, ఐత రాజ్ పల్లి మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్లలో పచ్చదనంపై ప్రత్యేక శ్రద్ధ

**-మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** రాజీవ్ రహదారి మధ్యలో ఉన్న డివైడర్లలో ప చ్చదనం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు మున్సి పల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ తెలి పారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ ప రిధిలోని రాజీవ్ రహదారి పొడవునా చెట్ల మ ధ్యలో పేరుకుపోయిన చెత్తను డివైడర్ పక్కన ఉన్న మట్టిని మున్సిపల్ సి బ్బంది తొలగించే కా ర్యక్రమాన్ని కమిషనర్ పరిశీలించారు.అనంత రం వారు మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా డివైడర్ మధ్యలో ఎండిపోయిన మొక్క లను తొలగించి వాటి స్థానంలో ఆహ్లాదాన్ని అం దించే పూల మొక్కలను ఏర్పాటు చేస్తామని డి వైడర్ మధ్యలో ఎలాంటి చెత్త చేదారాన్ని ప్లాస్టిక్ బాటిల్స్ కవర్లు వ్యాపారస్తులు పడేయవద్దని అ లాగే చెట్లకు నిత్యం నీరు వసతిని కల్పిస్తూ ప చ్చదనం పరిశుభ్రత ఉట్టి పడేలా ప్రత్యేక చర్య లు తీసుకుంటామని తెలిపారు.మున్సిపల్ క మిషనర్ వెంబడి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ పా టు పలువురు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**-ప్రిన్సిపల్, డైరెక్టర్ కృష్ణప్రియ సంజీవ్ కుమార్**

**-ఆకట్టుకున్న ఫ్రీ పేస్ట్ గేమ్స్**



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది అని ఇండియన్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపల్ డైరె క్టర్ కృష్ణప్రియ సంజీవ్ కుమార్ లు స్పష్టం చేశా రు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో 2 రోజులుగా జరుగుతున్న ఫ్రీ పేస్ట్ కార్యక్ర మంలో నర్సరీ,ఎల్ కేజీ, యూ కేజీ విద్యార్థులకు,తల్లిదండ్రులకు రన్నింగ్,ఫ్రాగ్ జం ప్,బుక్ బ్యాలెన్స్,మ్యూజికల్ చైర్ మొదలైన ఆ టలను నిర్వహించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆస క్తి కనబరచాలని విద్యార్థులకు సూచించారు. క్రీ డల వలన కలిగే లాభాలను వివరించారు. క్రీడా పోటీలలో గెలుపొందినతల్లిదండ్రులకువిద్యార్థు లకుబహుమతులుఅందజేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయలు,తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిరుదు

**-శ్రద్ధాంజలి పత్రం అందజేత**

**-తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఇటీవల మాజీ ఎమ్మెల్యే బిరుదురాజమల్లు గుం డెపోటుతో మృతి పట్ల తెలంగాణ శాసనసభ తీ వ్రసంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ స భ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ని మిషంమౌనం పాటించారు.ఈ సంతాప తీర్మా నాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన శ్రద్ధాంజలి ప త్రాన్ని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సతీ మణి సుశీల,మున్సి పల్ వైస్ చైర్ పర్సన్ బి రుదు సమతా కృష్ణ తో పాటు కుటుంబ సభ్యు లకు తాహాసిల్దార్ మధుసూదన్ రెడ్డి అందజేశా రు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మినుపాల స్వ రూప ప్రకాష్ రావు మాజీ మార్కెట్ కమిటీ చై ర్మన్ సాయిరీ మ హేందర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

## సమ్మక్కకు విరాళం అందించిన సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ అధినేత

**ధర్మారం ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలో ఈనెల 21 నుండి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ధర్మారం పట్టణానికి చెందిన సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ కామనీ శ్రీనివాస్, తమ వంతు విరాళంగా 10000 రూపాయలను ఈరోజు జాతర కన్వీనర్ మేడవేని తిరుపతికి అందించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ కోశాధికారి ఓరం చిరంజీవి, తన్నీరు రాజేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్
# సెంటర్ కోసం మంథని జేఎన్టీయు పరిశీలన

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**రామగిరి, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు రూపొందించి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిలో ఉన్న జే.ఎన్.టి.యు ను ఎన్నికల కౌంటింగ్ కేంద్రం నిమిత్తం అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పరిశీలించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం మంథని జెఎన్టియూ ను కలెక్టర్ పరిశీలించి, మంథని జేఎన్టీయూలో అందుబాటులో ఉన్న గదులు, హాళ్ళ వివరాలను కలెక్టర్ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ కేంద్రాలను మంథని జేఎన్టీయూలో ఏర్పాటు కోసం అవసరమైన మేర కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటుకు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేకంగా ఒక గది, కళాశాలలో అందుబాటులో ఉన్న గదుల వివరాలతో కూడిన నివేదికను ఎన్నికల సంఘం సీఈఓ కు నివేదిక సమర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, ఎన్నికల డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతతోనే మహిళలకు చేయూత!

**జిల్లా మహిళా సాధికారిక కో-ఆర్డినేటర్ దయా అరుణ**



**గోదావరిఖని, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఆర్థిక అక్షరాస్యతతోనే మహిళలకు చేయూత లభిస్తుందని జిల్లా మహిళా సాధికారిక కో-ఆర్డినేటర్ దయా అరుణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా మహిళా సాధికారిక కో ఆర్డినేటర్ దయా అరుణ రామగుండం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించిన వి.ఓ.ఏ. సమావేశంలో ఫైనాన్షియల్ లిట్రసి నిపుణులు ఎస్.సంధ్య తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వి.వో.ఎ లను ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారిక కో ఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక ద్రవ్యోల్బ ణంపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఆర్థికపరమైన అంశాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల పైన అవగాహన కల్పిస్తూ, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే బాలికల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా సఖి సేవలు, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ తెలియజేసారు.ఈ కార్యక్ర మంలో డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ రవి, ఏపిఎం నవ్య,మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ధ్రువ పత్రాలతో పట్టా చేయించారని ఫిర్యాదు



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం దుగ్నపల్లి గ్రామపంచాయతీలోని సర్వే నెంబర్ 10/2,11/2/అ లో గల భూమిని,రేవెల్లి విజయ్ పేరున తప్పుడు పట్టా జారి విషయమై బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణకు మంగళవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తప్పుడు పత్రాలతో నఖిలి పట్టాపై పూర్తి విచారణ చేపట్టి రద్దు చేసి తమకు న్యాయం చేయాలని ఆర్డీవో హరికృష్ణ,తహసిల్దార్ లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భూమి బాధితులు బానయ్య,కాసిపాక విజయ్,రాజవ్వ మాట్లాడుతు తమ తాతల కాలంలో ఈ భూమిని రఘుపతి రావు వద్ద కొనుగోలు చేసి చాలా సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉందని,కాని ఎలాంటి సమాచారం లేకుండా మా భూమిని వేరే ప్రాంతం వ్యక్తి అయిన రేవల్లి విజయ్ కుమార్ పై పట్టా ఎలా జారీ చేసారో రెవెన్యూ అధికారులు రికార్డులు పరిశీలించి పూర్తి విచారణ చేపట్టి ఆ పట్టాను రద్దుచేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన తమ భూమిని తమకు అప్పగించి న్యాయం చేయాలని కోరారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు ప్రజలకు ఎంతో ముఖ్యం




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల సేవలు ప్రజలకు ఎంతో ముఖ్యం అని పెద్దపల్లి జిల్లా ఓదెల మండల జ డ్పిటిసి గంట రాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో లోని కనగర్తి గ్రామంలో మంగళవారం శ్రీవాణి డిగ్రీ, పీ జీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిభిరం కనగర్తి దాసరి పద్మ హన్మయ్య జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఆవరణలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓదెల మండల జెడ్పిటిసి,ఎం.పీ.పీ రేణుకా దేవి హాజరై మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు ప్రజలకు ఎంతో ముఖ్యమని,మహిళలు ఒక ల క్ష్యం ఏర్పరుచుకుని దానికి అనుగుణంగా ప్రణా ళిక ప్రకారం ముందుకెళ్లాలని,అలాగే ప్రతి పనిని కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలి అని,సమా జంలో సేవాభావం కొరవడిందని మీరు చేసే జా తీయ సేవ వలన ప్రతి ఒక్కరిలో సేవాభావం పెం పొందాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో క ళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ ప్రత్యేక శిబిరం ద్వా రా నేటి నుంచి వారం రోజుల పాటు కనగర్తి గ్రా మంలో ఇంటింటి సర్వే తోపాటు కొన్ని అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ర మేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్, కళా శాల ప్రిన్సిపాల్ బండారి.కమలాకర్,ఎ న్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రవణ్,అధ్యాపకులు అం బాల కుమార్,జంగ సంతోష్,సురేష్, భరత్, రజి త,బాపురావు,తుడి రాజు,సాధిక్, దాసరి కుమా ర్,కోడంస్వామి,ఇత్యాల శ్రీనివాస్ విద్యార్థి వి ద్యార్థినిలు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు స్వర్గీ య రేకుల పల్లి విజయకుమార్ జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లు, సామాగ్రి పంపిణీ చేశారు.

## విజయ్ సంకల్ప్ బస్ యాత్ర సభను విజయవంతం చేయండి



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** నిర్మల్ జిల్లా బాసర సరస్వతి ఆలయంలో పూజలు నిర్వహించి విజయ్ సంకల్ప్ బస్ యాత్ర అస్సాం ముఖ్య మంత్రి హిమాంత్ భీశ్వ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారని,దేశంలో ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తు బయలుదేరిన ఈ బస్సు యాత్రను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మాజి ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి పిలుపునిచ్చారు.మంగళవారం బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమే మాట్లాడారు.విజయ్ సంకల్ప్ యాత్ర బైంసా,ఆదిలాబాద్,కొమురం భీమ్,తాండూర్ ల మీదుగా 23న బెల్లంపల్లి పట్టణానికి చేరుతుందని,అనంతరం కాంట చౌరస్తాలో మధ్యాహ్నం బిజెపి జాతీయ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో బిజెపి పార్టీ శ్రేణులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు,అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రేవల్లి రాజలింగు,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి,మాజి కౌన్సిలర్ రాజులాల్ యాదవ్,సీనియర్ నాయకులు కేశవరెడ్డి,గోవర్ధన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## హత్య కేసులో ఇద్దరికీ జీవితకాలం జైలు శిక్ష

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ఫిబ్రవరి 20 ( నినాదం న్యూస్):** ఓ వ్యక్తిని హత్య చేసిన ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే 2021 సంవత్సరంలో సిర్పూర్ (యు) మండలం దనోరా గ్రామానికి చెందిన సెడ్మాకి తుకారం ను అదే గ్రామానికి చెందిన సెడ్మకి నాందేవ్ ,సెడ్మాకి భీమ్రావులు హత్య చేసిన నేరంపై కేసు నమోదు అయింది. అప్పటి ఐ.వో.లు సిహెచ్ .తిరుపతి,ఎస్.ఐ. హనుక్ లు విచారణ జరిపి న్యాయస్థానమ్ లో హాజరుపరచారు.పి.పి. జగన్మోహన్రావు సాక్షులను న్యాయ స్థానంలో ప్రవేశ పెట్టారు. నేరం రుజువు కావడంతో ఇద్దరికీ జీవిత కాలం జైలు శిక్ష ,8000 రూపాయల జరిమానా విధించారు. నేరస్తులకు శిక్ష పడేలా కృషిచేసిన ప్రస్తుత జైనూర్ సిఐ .అంజయ్య సిర్పూర్ (యు) ఎస్. ఐ. రాజులను కోర్టు సిబ్బందిని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అభినందించారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** తాండూరు మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. తాండూరు మండలం మాదారం గ్రామంలోఎన్ఆర్ఈజీసీ 5లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణం పనులను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తాండూరు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం మండలంలోని రేచిని గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. అదేవిధంగా మండలంలో ఒగ్గు కళాకారుల క్యాలెండర్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇసాక్,మురళీధర్ రావు,నర్సింగరావు,డిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** మందమర్రి పట్టణంలోని 1వ జోన్ శిశు మందిర్ పాఠశాల ప్రాంతానికి చెందిన రేగుల మని అలియాస్ శివమణి అదృశ్యమయ్యాడని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి బాలుడు వారి ఇంటి వద్ద కనబడటం లేదని తల్లి రేగుల సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# గిరిజన మహిళకు ఆర్థిక సహాయం



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** గత మూడు రోజుల క్రితం రొట్టెపల్లి గ్రామంలో ఒక గిరిజన మహిళను వివస్త్రను చేసి ఎడ్ల బండికి కట్టి కసాయిలా ఈడ్చుకు వెళ్ళి హింసించిన మహిళకు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మంగళవారం ఆసుపత్రిలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గిరిజన మహిళ భర్త సురేష్ భార్య పట్ల అనుమానంతో ఆమెను హింసించడం హింసాత్మకమైన చర్య అని ఆయన అన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో మాట్లాడి ఆమెకు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమేకు తక్షణ సహాయం కింద 5వేలు రూపాయలు అందజేశారు.ఆమెకు ఎలాంటి అత్యవసర సహాయం కావాలన్నా నిత్యం అందుబాటులో ఉంటామని ఆమెను ఓదార్చారు.ఆయన వెంట నాయకులు మైదం రమేష్,గోలేటి స్వామి,షారుక్ ఖాన్,వల్క రాజు,బొగ్గుల నర్సయ్య పరబతిరావ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పెండింగ్లో ఉన్న పనులపై అధికారులతో మేయర్ సమీక్ష

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్. ఈ సత్యనారాయణ తో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు పెండిగ్ లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు,కావాల్సిన నిధులు,అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,డ్రైనేజ్ లు,పార్క్ ల అభివృద్ధి,ట్రాఫిక్



ఇబ్బందులు నియంత్రణ,రోడ్ ప్యాచ్ వర్క్స్ ,విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు,వాటి తొలగింపు,లేక్ డెవలప్మెంట్,ఫుట్ పాత్ ల పై అక్రమ షాపులు,పండ్లు, ఇతర బండ్ల తొలగింపు,ఫాగింగ్,వీధి కుక్కల బెడద,ప్లాస్టిక్ కవర్ల నిషేదం తగు చర్యలు, ఇంటి పన్నుల బకాయిలు వాటి చెల్లింపు,వంటి విషయాలపై పరిపాలన, ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్, శానిటేషన్,ఎలక్ట్రికల్, హార్టికల్చర్,ఆయా విభాగాల అధికారులతో చర్చించి సమీక్ష నిర్వహించారు.అనంతరం 33 డివిజన్ల శానిటేషన్ సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఎల్లపుడూ ఆయా డివిజన్ల పరిధిలోని అపార్ట్మెంట్స్,విల్లాలు, కాలనీలు,బస్తీలు,ఇతర సముదాయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ప్రాంతాలలో శుభ్రతకు సంభందించి నెలకొన్న సమస్యలు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని,కార్మికులు తమ విధుల నిర్వహణ పట్ల అప్రమత్తత,వంటి పలు అంశాలపై సమీక్షలో పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణానికి పార్కులే నిలయం



**ఇల్లందు, ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):** ఆహ్లాదకరమైన వాతావరణానికి పార్కులే నిలయమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మున్సిపాలిటీ ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకొని నిర్మించిన లేక్ వ్యూ చిల్డ్రన్ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్న పిల్లలతో సమయం గడిపేందుకు లేక్ వ్యూ చిల్డ్రన్ పార్క్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.చిల్డ్రన్ పార్కును మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని నిధులు కేటాయిస్తామని పేర్కొన్నారు. పట్టణానికి తలమానికంగా లేక్ పార్క్ ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు,కమిషనర్ నవీన్, మేనేజర్ అంకు షావలి,కౌన్సిలర్లు తార,వార రవి, కటకం పద్మావతి,కొక్కు నాగేశ్వరరావు,సయ్యద్ ఆజామ్,తోట లలిత శారద,సామల మాధవి,రేళ్ళ నాగలక్ష్మి,చీమల సుజాత,పాబోలు స్వాతి,పత్తి స్వప్న, అంకె పాక నవీన్ కుమార్,కుమ్మరి రవీందర్, మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆత్మకూరు పట్టణాన్ని
# దశలవారీగా అభివృద్ధి చేస్తా




**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (నినాదం న్యూస్):**
ఆత్మకూరు మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను బడ్జెట్ ను మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. మంగళవారం ఆత్మకూరు మునిసిపల్ కార్యాలయం లో బడ్జెట్ సమావేశం జరిగింది. మునిసిపల్ ఛైర్ పర్సన్ గాయత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మునిసిపల్ కమీషనర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో ఆత్మకూరు మున్సిపాలిటీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గాను రూ.8.20 కోట్ల అంచనా బడ్జెట్ ను మునిసిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమో దించింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేయా లన్నారు. అధికారులు సకాలంలో ప్రాపర్టీ, నల్లా పన్నులను వసూలు చేసి ఆదాయం పెంచడంపై దృష్టి పెట్టాలని సూచించారు. అంతేకాకుండా, మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు ఉండకూడదని, అలాంటి వాటి పట్ల ప్రజలు మోసపోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ప్లాట్ల విషయం లో డబల్ రిజిస్ట్రేషన్ వంటి అవకతవకలు లేకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ విషయంలో ప్రతి వార్డులో అధికారులు తిరిగి ప్రజల సమస్యలు ( దోమల బెడద కానీ, తాగునీటి సమస్య కానీ ) తెలుసుకుని వాటిని పరిష్కారం చేసే దిశగా కృషి చేయాఐ అని తెలి పారు. అదేవిధంగా, అధికారులు ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా పని చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ లో ఉన్న సమస్యలు అన్ని వేగంగా దశల వారీగా పరిష్కరిచాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. మునిసిపల్ లో ఉన్న సమస్యలు ఎక్కువగా ఉన్నాయని.. ఆత్మ కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. నిధుల విషయంలో తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి జిల్లా కలెక్టర్ పదోవ తరగతి విద్యార్థులు త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో అత్యున్నత మార్కులు సంపాదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. మంగళవారం ఆత్మకూరులోని కేజీబీవీ పాఠశాలను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగదిని తనిఖీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన మంచి భోజనం అందుతుందో లేదో కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

# 'నాగండ్ల' నా స్టూడెంటైనందుకు గర్వంగా ఉంది





- విద్యార్థులు శ్రద్ధగాచదివి మెరుగైన ఫలితాలు సాధించాలి
- కృష్ణవేణి వికాస్ జూనియర్ విద్యార్థుల విందు వేడుకలో 'ఖని' ఎసిపి ఎం రమేష్

**గోదావరిఖని టౌన్ ఫిబ్రవరి 19 (నినాదం న్యూస్) :**
నా ఇంటర్ విద్యార్థి నాగండ్ల రవి ఓ కళాశాల స్థాపించి, రాష్ట్ర స్థాయిలో ఉన్నత ఫలితాలు సాధించటం ఎంతో గర్వంగా ఉందని గోదావరిఖని ఎసిపి ఎం రమేష్ తెలిపారు.స్థానిక శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో మంగళవారం కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల బాధ్యులు ఏర్పాటు చేసిన జూనియర్ విద్యార్థుల విందువేడుకకు ఎసిపి ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. అదేవిధంగా జెఇఇ,నీట్ లలోనూ మంచిర్యాంకులను తీసుకురావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఛైర్మన్ రవికుమార్ ను ఆదర్శంగా తీసుకుని ఎవరిరంగాల్లో వారు మంచి ప్రావీణ్యం సాధించాలని ఎసిపి కాంక్షించారు. అనంతరం కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్ ఏసీపీకి పూలతో పాదాభివందనం చేశారు. అదేవిధంగా కళాశాల రాష్ట్రస్థాయి టాపర్స్ తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు, అంతకుముందు వేదికపై విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితుల్ని అలరించాయి. కార్యక్రమంలో ఆర్జీ3 ఎస్ అండ్ పిసి సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ, గాంధీ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ కరస్పాండెంట్ ఎం వెంకటేశ్వరరావు, కళాశాల డైరెక్టర్ జమున రవికుమార్, ప్రిన్సిపల్ ఎం వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపల్ ఎస్ తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## నినాదం సినిమా

గోవా
బ్యూటీ ఇలియానాకు బీచ్ అన్నా, బాత్ టబ్ అన్నా ప్రాణం. కుదిరితే బీచ్ దగ్గర విహరిస్తుంటుంది. లేదా ఇంట్లో ఉన్న బాత్ టబ్నే బీచ్ గా భావిస్తూ నీటితో ఆడుతుంటుంది. కెరీర్ బిగినింగ్ నుంచి జీరో సైజ్ బాడీని మెయినటెన్ చేస్తున్న కథానాయిక ఈమె. గతేడాది ఆగస్ట్ ఒకటో తేదీని ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం అమ్మతనాన్ని ఆస్వాదిస్తోంది.

### పాత జ్ఞాపకాలు అమోఘం

తాజాగా ఇలియానా పోస్ట్ చేసిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె గర్భవతిగా ఉన్న సమయంలో బికినీ ధరించి బాత్రూమ్లో దిగిన ఫొటో ఒకటి ఇన్స్టాలో షేర్ చేసింది. ఈ మిర్రర్ సెల్ఫీ బ్లాక్ అండ్ వైట్లో ఉండటం విశేషం. బ్లాక్ బికినీలో ఓ చేత్తో తన బేబీ బంప్ను చూపిస్తూ సెల్ఫీ దిగింది. 'ఏడాది కిందట. నాలుగు నెలల ప్రెగ్నెంట్గా ఉన్న సమయంలో ఇలా' అనే క్యాప్షన్తో ఇలియానా ఈ ఫొటో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం తన పార్ట్నర్తో అమెరికాలో ఉన్న ఆమె గర్భవతిగా ఉన్నప్పటి ఫొటోలు చూసుకుంటూ ఆ జ్ఞాపకాలను నెమరువేసుకుంటోంది. ఆమె ఈ మధ్య తన పార్ట్నర్ మైఖేల్ డోలాన్తో కలిసి వాలెంటైన్స్ డే సెలబ్రేట్ చేసుకుంది. ప్రస్తుతం ఇలియానా హిందీలో రెండు చిత్రాల్లో నటిస్తోంది.



# కొత్త పూజాను చూస్తారంటున్న హెగ్డే



గత ఏడాది ఏప్రిల్లో విడుదలైన సల్మాన్ 'కిసీ కా భాయ్ కిసీకి జాన్' తర్వాత పూజా హెగ్డే సినిమా ఒక్కటి కూడా విడుదల కాలేదు. దాదాపు ఏడాది నుంచి తమ అభిమాన తార వెండితెరపై కనిపించకపోవడం పూజా అభిమానులను ఆవేదనకు గురి చేస్తున్న అంశం. అయితే.. ఈ బాధ ఈ ఏడాది అక్టోబర్ 11 వరకేనని, ఆరోజు షాహిద్కపూర్తో తాను నటిస్తున్న 'దేవ' విడుదల కానున్నదని, అందులో కొత్త పూజాని చూస్తారని మంగళూరు భామ పూజా హెగ్డే అంటున్నారు. తన కెరీర్లో ఇప్పటివరకూ చేయని భిన్నమైన పాత్రను 'దేవ'లో చేస్తున్నట్టు పూజ చెప్పారు. ఓ హై ప్రొ÷ల్ కేస్ ఇన్విస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుందని, కథనం షాక్కు గురిచేస్తుందని, తన పాత్ర తీరుతెన్నులు ఆడియన్స్ని షాక్కి లోనుచేస్తాయని పూజా తెలిపారు.



# నేడు గోవాలో నటి రకుల్ పెళ్లి



## ఫర్హాన్ అక్తర్ డాన్ 3లో కియారా

రామ్ చరణ్ తో 'గేమ్ చెంజర్' సినిమా చేస్తున్న బాలీవుడ్ నటి కియారా అద్వానీ ఇప్పుడు మరో పెద్ద ఛాన్స్ కొట్టేసింది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ తీయబోయే 'డాన్ 3' సినిమాలో కియారా అద్వానీ చేస్తున్నట్టుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. ఇందులో రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటిస్తుండగా, అతనికి జోడీగా కియారా అద్వానీ చేస్తున్నట్టుగా చిత్ర నిర్వాహకులు ప్రకటించారు. ఇది ఇంతకు ముందు తీసిన 'డాన్' సినిమాకి రెండో సీక్వెల్ గా రావటం విశేషం. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ సామాజిక మాధ్యమం ద్వారా ఈ విషయాన్ని చెపుతూ, మా డాన్ యూనివర్స్కి స్వాగతం అంటూ కియారా అద్వానీ కి చెప్పారు. కియారా మొదటిసారిగా రణవీర్సింగ్తో ఈ సినిమాలో నటిస్తున్నారు, ఇంతకు ముందు ఆమె రణవీర్ సింగ్ తో చెయ్యలేదు. ఇంతకు ముందు వచ్చిన రెండు సినిమాలలో షా రుఖ్ ఖాన్, ప్రియాంక చోప్రా నటించారు, ఇప్పుడు రణవీర్ సింగ్ ఈ మూడో సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నారు.ఇది ఒక యాక్షన్ సినిమాగా తెరకెక్కనుందని అంటున్నారు, ఇందులో కియారా అద్వానీ ఒక యాక్షన్ పాత్రలో కనిపించ నున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కియారా ఇంకో యాక్షన్ సినిమాలో కూడా నటిస్తున్నారు. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ కలిపి నటిస్తున్న 'వార్ 2'లో కూడా కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. ఇంతవరకు యాక్షన్ పాత్రలు చెయ్యని కియారా ఇప్పుడు ఈ 'డాన్ 3', 'వార్ 2' లతో, యాక్షన్ జానర్లో కూడా తన ప్రతిభ చూపించుకోవడానికే అవకాశం దక్కింది. అలాగే తెలుగులో 'గేమ్ చెంజర్' లో రామ్ చరణ్ పక్కన నటిస్తోంది. దీనికి శంకర్ దర్శకుడు. ఈ సినిమా తెలుగుతో పాటు అన్ని భాషల్లో విడుదలవుతోంది.



### హాజరు కానున్న పలువురు ప్రముఖులు

గత రెండేళ్లలో బాలీవుడ్లో ఎన్నో సెలబ్రిటీల పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఇప్పుడు రకుల్ ప్రీత్ సింగ్ కూడా ఆ జాబితాలో చేరనుంది. హీరో, ప్రొడ్యూసర్ అయిన జాకీ భగ్నానీని రకుల్ ప్రేమించి పెళ్లి చేసుకోనుంది. ఫిబ్రవరి 21న గోవాలో రకుల్, జాకీ డెస్టినేషన్ వెడ్డింగ్ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక దానికోసం రెండు రోజుల ముందే అక్కడికి చేరుకున్నారు. రకుల్, జాకీ.. ఇద్దరికీ బాలీవుడ్లో మంచి గుర్తింపు ఉంది. అందుకే హిందీ సినీ పరిశ్రమలో వీరిద్దరికీ క్లోజ్ అయిన నటీనటులు ఈ వివాహానికి హాజరు కానున్నారు. అంతే కాకుండా ఒక సీనియర్ నటి ఈ పెళ్లిలో డ్యాన్స్ చేయడంతో పాటు తనకు కాబోయే భార్య రకుల్కు ఒక స్పెషల్ సర్ప్రైజ్ను కూడా ప్లాన్ చేశాడట జాకీ. రకుల్ ప్రీత్ సింగ్, జాకీ భగ్నానీ మూడేళ్ల క్రితం తమ ప్రేమ గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. అప్పటినుండి వీరి పెళ్లి ఎప్పుడా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. చివరగా గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుంది అని రూమర్ మొదలయ్యింది. అది రూమర్ కాదు.. నిజమే అని కన్ఫర్మ్ అయ్యింది. ఇక ఈ పెళ్లిలో తనకు కాబోయే భార్య రకుల్కు స్పెషల్ సర్ప్రైజ్ను ఎ÷-లాన్ చేశాడట జాకీ భగ్నానీ. అక్కడ తన కోసం పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నాడని సమాచారం. వారి లవ్ స్టోరీపై ఒక ప్రత్యేకంగా పాటను రాయించాడట జాకీ. మయూర్ పూరీ అనే రైటర్తో రకుల్, తన ప్రేమకథను 'బిన్ తేరే' అనే పాటను తయారు చేయించాడట. ఈ పాటపై పెళ్లిలో జాకీ స్పెషల్ పెర్ఫార్మెన్స్ ఉంటుందని సమాచారం. బిన్ తేరే' పాటకు తనిష్క్ బాగ్చీ సంగీతాన్ని అందించగా.. జాహ్రోహ్ ఎస్ ఖాన్, రోమిలాతో పాటు జాకీ స్వయంగా దీనిని పాడాడు. 'రకుల్ కోసం రాయించిన ఈ పాట కోసం జాకీ తన ప్రాణం పెట్టాడు. ఇది పెళ్లిలో ముఖ్యమైన ఘట్టం కానుంది. తనకు గుర్తుండిపోయే గిఫ్ట్ ఇవ్వాలనే ఆలోచనతో ఈ ఐడియాతో ముందుకొచ్చాడు. ఈ పాట వారి ప్రేమకథను సెలబ్రేట్ చేసే విధంగా ఉంటుంది' అని జాకీ సన్నిహితులు రివీల్ చేశారు. దీంతో పాటు పెళ్లికి వచ్చిన గెస్టులకు కూడా స్పెషల్ పర్ఫార్మెన్స్లు ఉండనున్నాయి. సీనియర్ నటి శిల్పా శెట్టి.. తన భర్త రాజ్ కుంద్రాతో కలిసి రకుల్, జాకీల పెళ్లిలో పెర్ఫార్మ్ చేయనున్నట్టు సమాచారం. లక్ష్మి మంచు, ప్రగ్యా జైస్వాల్, అజయ్ దేవగన్.. ఇలా ఎందరో సెలబ్రిటీలు రకుల్, జాకీల పెళ్లిలో సందడి చేయనున్నారు. పెళ్లి పనుల కోసం గోవాకు బయల్దేరే ముందు ముంబాయ్లోని సిద్ధి వినాయకుడి ఆలయాన్ని సందర్శించుకుంది ఈ జంట. దానికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి కూడా. 2021లో ముందుగా వీరి ప్రేమ గురించి బయటపెట్టారు రకుల్, జాకీ. అప్పటినుండి ఇప్పటివరకు వీరు పెద్దగా బయట కలిసి కనిపించకపోయినా.. సందర్భం వచ్చినప్పుడల్లా సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరికి ఉన్న ప్రేమను బయటపెడుతూనే ఉన్నారు. గోవాలో జరగనున్న డెస్టినేషన్ వెడ్డింగ్లో కొందరు సినీ సెలబ్రిటీలతో పాటు ఇరువురి కుటుంబ సభ్యులు పాల్గొనున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741